ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి




# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY




అక్రిడేషన్ లు కలవు
విజన్ ఆంధ్ర తెలుగు దినపత్రిక
తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్త వారికి కూడా అవకాశం
సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ :
9440897445, 8074636674



శనివారం 01 ఆగస్టు 2026 | Saturday 01 August 2026 | హైదరాబాద్ | Hyderabad
సంపుటి: 28 సంచిక: 116 | Vol.No 28 Issue No .116
పేజీలు: 12+12 | వెల: రూ.1.00
PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
www.visionandhra.in


## తెలంగాణలో పెట్టుబడులకు రెడ్ కార్పెట్

- పెట్టుబడిదారులకు పూర్తి రక్షణ..
- 2037 నాటికి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం
- CORE, PURE, RAREతో సమగ్ర అభివృద్ధి..
- ఫ్యూచర్ సిటీకి ప్రపంచంలోని టాప్-500 కంపెనీలే టార్గెట్



హైదరాబాద్: తెలంగాణను పెట్టుబడులకు సురక్షితమైన, అత్యంత ఆకర్షణీయమైన గమ్యస్థానంగా తీర్చిదిద్దుతున్నామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం పూర్తి రక్షణ, అనుమతులు, ప్రోత్సాహకాలు అందిస్తుందని హామీ ఇచ్చారు. సీఐఐ ప్రతినిధుల సమావేశంలో సీఎం మాట్లాడుతూ.. తెలంగాణలో సేవారంగం, తయారీ,

మిగతా 2లో..

## పాస్‌పోర్టు నుంచి ఉద్యోగం వరకు టామ్‌కాందే బాధ్యత

- స్కిల్ యూనివర్సిటీల్లో రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేయాలి
- ఏటీసీల్లో అత్యాధునిక కోర్సులకు ప్రాధాన్యం
- డిమాండ్‌కు తగినట్లు నర్సింగ్ కళాశాలల ఏర్పాటు
- శక్తి శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి





హైదరాబాద్: విదేశాల్లో ఉద్యోగాలకు అవసరమైన శిక్షణ, ఉద్యోగ మేళాలతో పాటు ఉద్యోగార్థులకు అవసరమైన పాస్‌పోర్టు, ఆయా దేశాల్లో వారికి ఉపాధి అవకాశాలు కల్పించే బాధ్యతను టామ్‌కాం తీసుకోవాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. శక్తి శాఖపై ఆ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామితో కలిసి సీఎం రేవంత్ రెడ్డి శు

మిగతా 2లో..

## తెలంగాణలో వైన్ టూరిజం అభివృద్ధికి రంగం సిద్ధం

అమెరికాలోని వైనరీలను పరిశీలించిన మంత్రి జూపల్లి కృష్ణారావు..



మిగతా 2లో..



## కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ ను కలిసిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

నిజామాబాద్ జులై31: (విజన్ ఆంధ్ర ) నిజామాబాద్ నగరంలోని వంతెనల అభివృద్ధి పనులకు సంబంధించి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ కోరారు. కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ని గురువారం రాత్రి ఢిల్లీలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ తో కలిసి

మిగతా 2లో..

## హెల్త్ కేర్ ట్రస్ట్ నిధుల సద్వినియోగం

- అధికారులతో సమీక్షించిన సిఎస్ సంజయ్ జాజు



హైదరాబాద్,జూలై31 : తెలంగాణ ఉద్యోగుల హెల్త్ కేర్ ట్రస్ట్‌పై రాష్ట్ర సీఎస్ సంజయ్ జాజు శుక్రవారం సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. హెల్త్ కేర్ ట్రస్ట్ నిధుల సద్వినియోగంపై సంబంధిత అధికారులకు సీఎస్ దిశానిర్దేశం

మిగతా 2లో..

## ఆయిల్ పామ్ విస్తరణలో అలసత్వం సహించం

- లక్ష్య సాధనలో విఫలమైన కంపెనీలపై కఠిన చర్యలు
- ఇప్పటికే కంపెనీలకు పలుమార్లు నోటీసులు
- పురోగతి లేని కంపెనీలను తొలగించడానికైనా ప్రభుత్వం సిద్ధం.
- ప్రతి రైతుకు సకాలంలో మొక్కల పంపిణీ
- క్షేత్రస్థాయిలో సాంకేతిక సహాయం అందాలి
- కంపెనీల పనితీరుపై మంత్రి తీవ్ర అసంతృప్తి



హైదరాబాద్,జూలై31 : తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఆయిల్ పామ్ సాగు విస్తరణ కార్యక్రమంలో నిర్లక్ష్యం, అలసత్వానికి ఎట్టి పరిస్థితుల్లోనూ తావులేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల సాధనలో విఫలమవుతున్న ఆయిల్ పామ్ కంపెనీలపై కఠిన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ సెక్రటరీ కె. సురేంద్ర మోహన్‌ను ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో ఆయిల్ పామ్ కంపెనీల ప్రతినిధులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ సెక్రటరీ కె. సురేంద్ర మోహన్, ఆయిల్ ఫెడ్ ఎండి యాస్మిన్ బాషా, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ ఏడాది రాష్ట్రంలో 85 వేల ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు విస్తరణ లక్ష్యంగా నిర్ణయించగా, ఇప్పటివరకు కేవలం 17,090 ఎకరాలలో

మిగతా 2లో..

## ఆగస్టు నెలలో మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా సెక్షన్ -30 అమలు

ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, సభలు నిషేధం - జిల్లా ఎస్పీ డి.జానకి..



మిగతా 2లో..

## రాష్ట్రంలోని ప్రాజెక్టులకు జలకళ

- శ్రీరాంసాగర్‌కు పెరిగిన వరద ఉధృతి,
- జూరాలకు భారీగా చేరుకుంటున్న వరద
- ఎల్లంపల్లి వద్ద శ్రీపాదకు భారీగా నీరు రాక,
- భద్రాచలం వద్ద గోదావరికి ఒకటో నంబర్ హెచ్చరిక జారీ

హైదరాబాద్,జూలై31 : రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలతో ప్రాజెక్టులు జలకళ సంతరించుకున్నాయి. ఆయా ప్రాజెక్టుల్లోకి వరదనీరు చేరడంతో కళకళలాడుతున్నాయి. నిజామాబాద్ జిల్లా శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతోంది. ఎగువ నుంచి జలాశయంలోకి 74,950 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతోంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 1091 అడుగులకు గాను ప్రస్తుతం 1069.20

మిగతా 2లో..



## ఇందిరమ్మ టవర్స్‌కు టెండర్ ప్రారంభం

- ఆగస్ట్ చివరలో నిర్మాణాలకు శ్రీకారం,
- రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



హైదరాబాద్,జూలై31 : ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాలకు ఆగస్టు చివరి వారంలో శ్రీకారం చుడతామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. క్యూర్ లో ఇందిరమ్మ టవర్స్ టెండర్ ప్రక్రియ ప్రారంభం చేస్తామన్నారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. తొలి విడతలో 16 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇళ్ల నిర్మాణం చేపడతామని తెలిపారు. మరో 4 నియోజకవర్గాల్లో స్థలాల గుర్తింపు పూర్తయిందని చెప్పారు. లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణమే

మిగతా 2లో..

## కొత్తగా రూ.4.5 లక్షల కోట్ల విలువైన పథకాలు, ప్రాజెక్టులు

- ప్రధానమంత్రి సూర్య సరోవర్ యోజనకు 5,070 కోట్లు
- పిఎం కిసాన్ సమ్మాన్ నిధికి 3,15,614 కోట్ల రూపాయలు
- కేబినేట్ నిర్ణయాలను వెల్లడించిన అశ్వినీ వైష్ణవ్



న్యూఢిల్లీ,జూలై31 :కేంద్ర కేబినెట్ నేడు రూ.4.5 లక్షల కోట్ల విలువైన పథకాలు, ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. ఈ వివరాలను మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. మొత్తం 4,50,988 కోట్ల రూపాయల కేటాయింపునకు కేబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు. ప్రధానమంత్రి సూర్య సరోవర్ యోజనకు 5,070 కోట్ల రూపాయలు కేటాయించామని చెప్పారు. ఇప్పటికే తలసరి సౌర విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంలో భారత్ మొదటి స్థానంలో ఉందని మంత్రి అన్నారు. ఈ పథకం కింద డ్యామ్‌లు, సరస్సులపై ఫ్లోటింగ్ సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి 5000 మెగా వాట్స్ విద్యుత్ ఉత్పత్తి చేసేలా లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామని అన్నారు. రాబోయే ఐదేళ్లల్లో

మిగతా 2లో..

## పెద్ది చివరి ప్రయాణంతో కన్నీటిలో మునిగిన ఓరుగల్లు

- మల్లెప్పుడొస్తావ్ పెద్దన్న.. మాకు పెద్ద దిక్కెవ్వరే..!
- కార్యకర్తల భావోద్వేగ వీడ్కోలు..
- కన్నీటి సముద్రంగా మారిన గిర్నిబావి నర్సంపేట నల్లబెల్లి
- 'పెద్ది' అంతిమయాత్రకు పోటెత్తిన జనం..!

వరంగల్ జిల్లా ప్రతినిధి జూలై31(విజన్ ఆంధ్ర); మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ ఉద్యమ నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి అంత్యక్రియలకు అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. గురువారం అర్ధరాత్రి తుదిశ్వాస విడిచిన పెద్ది సుదర్శన్ రెడ్డికి చివరి వీడ్కోలు పలికేందుకు నర్సంపేట పట్టణం జనసంద్రంగా మారింది. తెలంగాణ ఉద్యమంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు



తెచ్చుకున్న నాయకుడిని కడసారి చూసేందుకు ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి వేలాది మంది అభిమానులు, బీఆర్ఎస్ నాయకులు,

మిగతా 2లో..

## ప్రధాని మోడీ వీడియో మార్ఫింగ్

- మెటాపై సైబర్ క్రైమ్ పోలీసుల కేసు
- పులువురు సోషల్ మీడియా యూజర్లపైనా కేసు

హైదరాబాద్,జులై31 :భారత ప్రభుత్వం, ప్రముఖ సోషల్ మీడియా దిగ్గజం 'మెటా' మధ్య కొనసాగుతున్న వివాదం మరింత ముదిరింది. కేంద్ర మంత్రిత్వ శాఖ గురువారం మెటాకు మరోసారి నోటీసులు జారీ చేయగా, తాజాగా హైదరాబాద్ పోలీసులు కూడా రంగంలోకి దిగారు. మెటా ఇండియా హెడ్ అరుణ్ శ్రీనివాస్‌తో పాటు పలువురు సోషల్ మీడియా యూజర్లపై హైదరాబాద్ సైబర్ క్రైమ్

మిగతా 2లో..

## మీ రాక కోసం ఎదురుచూస్తున్నాం మోదీజీ

ప్రధాని ట్వీట్‌ను రీ ట్వీట్ చేసిన చంద్రబాబు



మిగతా 2లో..

# రాష్ట్రంలోని ప్రాజెక్టులకు జలకళ

అడుగులకు చేరింది. పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 80.5 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 21.7 టీఎంసీల నీరు నిల్వ ఉంది. మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు ఎగువ నుంచి భారీగా వరద నీరు తరలివస్తుంది . ఎగువ నుంచి 1,46,000 క్యూసెక్కుల నీరు వస్తుండగా అప్రమత్తమైన ఇంజినీరింగ్ అధికారులు 28 గేట్లను ఎత్తి దిగువకు 1,33,000 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో శ్రీశైలం జలాశయానికి వరద నీటి ప్రవాహం నిరంతరాయంగా కొనసాగుతోంది. పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు జలకళ సంతరించుకుంది. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో పాటు కడెం జలాశయం గేట్లు ఎత్తడంతో పెద్ద ఎత్తున వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో ప్రాజెక్టు 15 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు ఇన్‌ఫ్లో 1,21,354 క్యూసెక్కులు కాగా అవుట్ఎ÷-లో 1,08,493 క్యూసెక్కులుగా ఉంది. పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 20.175 టీఎంసీలకు గాను ప్రస్తుతం 18.45 టీఎంసీల నీరు నిల్వ ఉంది. గోదావరి పరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ఎగువ నుంచి వస్తున్న వరదతో భద్రాచలం వద్ద గోదావరిలో నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. శుక్రవారం ఉదయం 10.30 గంటల వరకు గోదావరి ప్రవాహం 43 అడుగులకు చేరింది. కల్యాణ కట్ట, స్నానఘట్టాలు వరద నీటిలో ఉన్నాయి. ఎగువ నుంచి వరద ప్రవాహం కొనసాగుతుండటంతో నీటిమట్టం ఇంకా పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. నీటి మట్టం 43 అడుగులకు చేరడంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ములుగు జిల్లాలో గోదావరి నది ఉగ్రరూపం దాల్చింది. మేడిగడ్డ నుంచి 8.35లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం వస్తోంది. దీంతో తుపాకులగూడెంలోని సమ్మక్క బ్యారేజీ 59 గేట్లు ఎత్తి నీరు విడుదల చేస్తున్నారు. వాజేడు మండలం టేకులగూడెం వద్ద రహదారిపైకి వరద నీరు చేరింది. వరద నీటితో తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. వెంకటాపురం మండలం బోదాపురం వంతెనపైకి వరదనీరు చేరడంతో వెంకటాపురం-భద్రాచలం మధ్య రాకపోకలకు అంతరాయమేర్పడింది.

# ప్రధాని మోడీ వీడియో మార్ఫింగ్

పోలీసులు కేసు నమోదు చేశారు. భారత ప్రధాని నరేంద్ర మోడీకి సంబంధించిన ఓ వీడియోను ఎఐ సాంకేతికతతో మార్ఫింగ్ చేసి, సోషల్ మీడియాలో వ్యాప్తి చేసినట్లు ఆరోపణలు రావడంతో ఈ చర్యలు తీసుకున్నారు.సీజేపీ నిరసన సమయంలో ప్రధాని మోడీ షేర్ చేసిన వీడియోను కొందరు ఎఐ సహాయంతో ఎడిట్ చేసి, తప్పుదోవ పట్టించే సమాచారాన్ని ప్రచారం చేశారని పోలీసులు తెలిపారు. మెటా యాజమాన్యంలోని ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లలో ఈ మార్ఫింగ్ వీడియోలు వైరల్ అయినట్లు విచారణలో తేలింది. ఈ విజువల్స్ ప్రజలను తీవ్రంగా తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని, నూతన భారతీయ న్యాయ సంహిత , ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం నిబంధనలను ఉల్లంఘిస్తున్నాయని దర్యాప్తు సంస్థలు వెల్లడించాయి. ఈ డీప్‌ఫేక్ వీడియోలను ఎవరు సృష్టించారు? సోషల్ మీడియాలో ఇవి అంత విస్తృతంగా ఎలా వ్యాపించాయి? ఎ÷-లాట్‌ఫామ్స్ వద్ద ఉన్న భద్రతా చర్యలు వీటిని అడ్డుకోవడంలో సరిపోలేదా? అనే కోణంలో సైబర్ క్రైమ్ పోలీసులు సమగ్ర విచారణ జరుపుతున్నారు. వీటిని రూపొందించి, షేర్ చేసిన ప్రతి ఒక్కరి పాత్రపై ఆరా తీస్తున్నారు. ఇటీవలే హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు మెటా ప్రతినిధులను పిలిపించి, ఎ÷-లాట్‌ఫామ్‌లలో ఎఐ స్కామ్‌లు, నకిలీ ప్రకటనలు, మార్ఫింగ్ కంటెంట్‌ను గుర్తించి తొలగించే ప్రక్రియపై వివరణ కోరారు. దీనిపై స్పందించిన మెటా ప్రతినిధులు అధికారుల ముందు హాజరై, తమ వద్ద ఉన్న కంటెంట్ మోడరేషన్ విధానాలు, నిబంధనల వివరాలను సమర్పించారు. ప్రస్తుతం ఈ విచారణ ప్రాథమిక దశలోనే ఉందని పోలీసులు స్పష్టం చేశారు. డిజిటల్ ఆధారాల ప్రకారమే అన్ని ఆరోపణలను పరిశీలిస్తామని, ప్రస్తుతం ఎవరిపై నేరం రుజువు కాలేదని, దర్యాప్తు ఫలితాల ఆధారంగానే తదుపరి చర్యలు ఉంటాయని తెలిపారు.

# ఇందిరమ్మ టవర్స్‌కు టెండర్ ప్రారంభం

ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు. ఆగస్టు 10వ తేదీ తర్వాత ఈ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం లేదన్నారు. ఆధార్‌తో పాటు ఓటర్ ఐడీ, డ్రైవింగ్ లైసెన్స్, బ్యాంక్ పాస్‌బుక్ కూడా చెల్లుబాటు అవుతుందని వివరించారు. ఇల్లు రాకపోతే రూ.10 వేల ఈఎండీ 100 శాతం రీఫండ్ చేస్తామని స్పష్టం చేశారు. యూపిఐ లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా చెల్లిస్తే అదే ఖాతాకు నగదు రీఫండ్ చేస్తామని చెప్పారు. ఒక్కో ప్లాట్ మార్కెట్ విలువ రూ.40 లక్షల నుంచి రూ.60 లక్షల వరకు ఉందని వివరించారు. లబ్దిదారుల పేరుపై 20 నుంచి 22 గజాల అన్‌డివైడెడ్ షేర్ ఉచితంగా రిజిస్ట్రేషన్ చేస్తామని తెలిపారు. ఫలక్‌నుమా ప్యాలెస్ సమీపంలోనూ ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం చేపడతామని పేర్కొన్నారు. పేదలకు అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో గౌరవప్రదమైన నివాసం కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి తెలిపారు.

# హెల్త్ కేర్ ట్రస్ట్ నిధుల సద్వినియోగం

చేశారు. ఈ సమావేశంలో పలు అశాలపై అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఉద్యోగుల ఆరోగ్య పథకాన్ని మరింత బలోపేతం చేయాలని దిశానిర్దేశర చేశారు. చికిత్స ప్యాకేజీ రేట్లపై సమగ్ర సమీక్షకు నిర్ణయించినట్లు తెలిపారు. ఎగ్జిక్యూటివ్ కమిటీ, సబ్ కమిటీల ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆయా ఆస్పత్రుల సేవల నాణ్యతపై నిరంతర పర్యవేక్షిస్తున్నట్లు స్పష్టం చేశారు. అత్యవసర వైద్య సేవలకు ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలని సీఎస్ సంజయ్ జాజు మార్గనిర్దేశర చేశారు. 24 గంటల హెల్ప్ సిస్టమ్, వేగవంతమైన అనుమతి ప్రక్రియ చేపట్టాలని సూచించారు.

ఉద్యోగులు, పెన్షనర్లకు ఆలస్యం లేకుండా వైద్య సహాయం అందజేయాలని ఆదేశించారు. పారదర్శకంగా, సమర్థవంతంగా ట్రస్ట్ నిర్వహించాలని సీఎస్ సంజయ్ జాజు సూచించారు.

# తెలంగాణలో పెట్టుబడులకు రెడ్ కార్పెట్

వ్యవసాయం, ఐటీ, డేటా సెంటర్లు, గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లు వంటి రంగాల్లో భారీ పెట్టుబడులకు అవకాశాలు ఉన్నాయని తెలిపారు. తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 2037 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యమని రేవంత్ రెడ్డి చెప్పారు. ప్రస్తుతం దేశ జీడీపీలో తెలంగాణ వాటా 5 శాతంగా ఉందని, 2047 నాటికి దాన్ని 10 శాతానికి పెంచడమే 'తెలంగాణ రైజింగ్-2047' లక్ష్యమన్నారు. గత ప్రభుత్వాలు తీసుకొచ్చిన మంచి విధానాలను కొనసాగిస్తూనే కొత్త విధానాలను అమలు చేస్తున్నామని, రాష్ట్రంలో పాలసీ పారలసిస్ లేదని స్పష్టం చేశారు. హైదరాబాద్ చుట్టూ ఉన్న మౌలిక వసతులను ఆర్థిక అభివృద్ధికి అనుసంధానిస్తున్నామని సీఎం తెలిపారు. 160 కిలోమీటర్ల ఔటర్ రింగ్ రోడ్ లోపలి ప్రాంతాన్ని జూ=జుగా పిలుస్తూ సేవారంగాన్ని అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ఔటర్ రింగ్ రోడ్ వెలుపలి ప్రాంతాన్నిౣఖ=జుగా పిలుస్తూ తయారీ పరిశ్రమలకు ప్రాధాన్యం ఇస్తామని వెల్లడించారు. హైదరాబాద్ పరిధిలోని పరిశ్రమలను ౣఖ=జు ప్రాంతానికి తరలిస్తూ, అవసరమైన భూమి, రహదారులు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. 360 కిలోమీటర్ల రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణంతో పాటు రేడియల్ రోడ్లు, పోర్టు కనెక్టివిటీని అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ఫ్యూచర్ సిటీ నుంచి మచిలీపట్నం పోర్టు వరకు 12 లేన్ల రహదారి నిర్మిస్తున్నామని తెలిపారు. రీజినల్ రింగ్ రోడ్ నుంచి తెలంగాణ సరిహద్దుల వరకు ఉన్న ప్రాంతాన్ని =ూ=జుగా పిలుస్తూ వ్యవసాయం, అనుబంధ రంగాలకు ప్రాధాన్యం ఇవ్వనున్నామని చెప్పారు. తయారీ రంగంలో తెలంగాణను చైనా, జపాన్, జర్మనీ వంటి దేశాలతో పోటీ పడే స్థాయికి తీసుకెళ్లాలన్నదే లక్ష్యమని సీఎం అన్నారు. 'జప్త్రఐఖ్యిూశ్రీబం ూఅవ' వ్యూహంలో తెలంగాణ కీలకంగా మారుతుందని పేర్కొన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీని 30 వేల ఎకరాల్లో నిర్మిస్తున్నామని, ప్రపంచంలోని ప్రముఖ 500 కంపెనీలను అక్కడికి తీసుకురావడమే లక్ష్యమన్నారు. సింగపూర్ సంస్థ మాస్టర్ ప్లాన్ రూపొందిస్తోందని తెలిపారు. రాష్ట్రంలో జీసీసీల ఏర్పాటుకు 200 కంపెనీలు ముందుకొచ్చాయని, అమెజాన్ డేటా సెంటర్ల కోసం రూ.1 లక్ష కోట్ల పెట్టుబడి పెడుతోందని, అదానీ గ్రూప్ రూ.35 వేల కోట్లతో డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోందని సీఎం వెల్లడించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కారణంగా ఉద్యోగాల స్వరూపం మారుతోందని, రానున్న రోజుల్లో 'ఏఐ సునామీ' ఎదురవుతుందని రేవంత్ రెడ్డి అన్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్య శిక్షణ అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా మారుస్తున్నామని చెప్పారు. ప్రపంచ స్థాయి విద్యాసంస్థలు, పరిశ్రమలు తెలంగాణకు రావాలని ఆకాంక్షించిన సీఎం.. తెలంగాణను పక్క రాష్ట్రాలతో కాకుండా టోక్యో, న్యూయార్క్ వంటి ప్రపంచ నగరాలతో పోటీ పడే స్థాయికి తీసుకెళ్తామని అన్నారు. ''ఏప్త్రఐఅఎ +శ్రీశీఎఖశ్రీ... ×అజవర్ +శ్రీశీఎఖశ్రీ'' అంటూ పెట్టుబడిదారులకు పిలుపునిచ్చారు. "తెలంగాణ అంటే వ్యాపారం.. తెలంగాణ ఇప్పుడు రైజింగ్ తెలంగాణ. రండి.. పెట్టుబడులు పెట్టండి" అని రేవంత్ రెడ్డి అన్నారు.

# తెలంగాణలో వైన్ టూరిజం అభివృద్ధికి రంగం సిద్ధం

ఉమ్మడి పాలమూరు జిల్లా బ్యూరో,జూలై 31,: తెలంగాణలో వైన్ టూరిజం అభివృద్ధికి ఉన్న అవకాశాలను పరిశీలిస్తున్నట్లు అబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. అమెరికా పర్యటనలో భాగంగా మంత్రి వర్జీనియాలోని లీస్‌బర్గ్‌లో ఉన్న స్టోన్ టవర్ వైనరీని సందర్శించారు. అక్కడ సెల్లార్ పర్యటనలో పాల్గొని వైనరీ నిర్వహణ, వైన్ తయారీ ప్రక్రియను అధ్యయనం చేశారు. అదేవిధంగా అష్‌బర్న్‌లోని మరో వైనరీలిని కూడా సందర్శించి, అక్కడి నిర్వహణ, వైన్ తయారీ విధానాలను పరిశీలించారు. వైనరీ ప్రతినిధులతో మాట్లాడి ద్రాక్ష సాగు, వైన్ తయారీకి అనువైన రకాలు, ప్రాసెసింగ్, పులియబెట్టడం, నిల్వ, బాట్లింగ్, నాణ్యతా ప్రమాణాలు, మార్కెటింగ్ తదితర అంశాలపై ఆరా తీశారు. ద్రాక్ష తోటలు, వైనరీలను పర్యాటకంతో అనుసంధానిస్తూ గైడెడ్ టూర్లు, ఆతిథ్య సేవలు, సందర్శకులకు ప్రత్యేక అనుభూతులులి కల్పిస్తున్న విధానాన్ని కూడా మంత్రి పరిశీలించారు.రంగారెడ్డి, వికారాబాద్‌లో అవకాశాలుహైదరాబాద్‌కు సమీపంలోని రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో ద్రాక్ష తోటలు, వైనరీల ఆధారిత పర్యాటక అభివృద్ధికి మంచి అవకాశాలు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల్లో వాతావరణ పరిస్థితులు, ద్రాక్ష సాగుకు అనుకూలత, స్థలాల ఎంపిక, పెట్టుబడి నమూనాలను అధ్యయనం చేసి ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు.ఉపాధి, పెట్టుబడులకు దోహదంవైన్ టూరిజం ద్వారా పర్యాటకులకు వినూత్న అనుభూతిని అందించడంతో పాటు ద్రాక్షరైతులకు ప్రోత్సాహం, ప్రైవేటు పెట్టుబడుల ఆకర్షణ, స్థానికంగా ఉపాధి అవకాశాల కల్పనకు అవకాశం ఉంటుందని మంత్రి అన్నారు. తెలంగాణ పర్యాటక విధానం 2025-30లిలో భాగంగా రాష్ట్రంలో వినూత్న పర్యాటక ఉత్పత్తులను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందన్నారు. ఇటీవల జరిగిన తెలంగాణ టూరిజం కాన్క్లేవ్‌లో రూ.15 వేల కోట్లకు పైగా పెట్టుబడులతో పలు పర్యాటక ప్రాజెక్టులకు ఒప్పంద ప్రతిపాదనలు వచ్చాయని తెలిపారు. వాటిలో రాష్ట్రంలోనే తొలిసారిగా వైనరీ వాక్‌త్రూ అనుభూతితో కూడిన వైన్‌యార్డ్ రిసార్ట్ కూడా ఉందన్నారు. ఇందులో ద్రాక్ష సాగు నుండి వైన్ తయారీ, బాట్లింగ్ వరకు మొత్తం ప్రక్రియను సందర్శకులు ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం కల్పిస్తారు. అంతేకాకుండా సంప్రదాయ పద్ధతిలో ద్రాక్షను తొక్కే 'ద్రాక్ష తొక్కడం' అనుభూతిని కూడా పొందవచ్చని మంత్రి వివరించారు.

# మీ రాక కోసం ఎదురుచూస్తున్నాం మోదీజీ

అమరావతి,జులై 31 : ఉత్తరాంధ్ర అభివృద్ధిలో కీలక మైలురాయిగా నిలవనున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. విజయనగరం జిల్లా భోగాపురం మండలంలో నిర్మితమైన ఈ విమానాశ్రయాన్ని ఆగస్టు 1న శనివారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించనున్నారు. 'రేపు భోగాపురం ఎయిర్‌పోర్టును ప్రారంభిస్తున్నాం' అంటూ ఏపీ పర్యటనపై ఎక్స్‌లో ప్రధాని పోస్ట్ చేశారు. ఉత్తరాంధ్రకు మౌలిక సదుపాయాల కల్పనలో కీలక అడుగు పడుతోందని చెప్పారు. ప్రధాని పోస్ట్‌ను ట్రాక్ చేస్తూ సీఎం చంద్రబాబు రీ పోస్ట్ చేశారు.

# పెద్ది చివరి ప్రయాణంతో కన్నీటిలో మునిగిన ఓరుగల్లు

కార్యకర్తలు నర్సంపేటకు చేరుకున్నారు. అంతిమయాత్రలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని ఆయనకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి సతీమణి పెద్ది స్వప్న రోదనలు అక్కడున్న వారిని కంటతడి పెట్టించాయి. కుటుంబ సభ్యులు, బంధువులు, పార్టీ శ్రేణులు తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. అభిమాన ఉద్యమ నాయకుడి మృతితో నర్సంపేట నియోజకవర్గం విషాదంలో మునిగిపోయింది. అంతిమయాత్ర సాగిన మార్గమంతా ప్రజలు బారులు తీరి నిలబడి పూలమాలలు సమర్పిస్తూ తమ అభిమాన నేతకు కన్నీటి వీడ్కోలు పలికారు. పెద్ది అమర్ హై, జై తెలంగాణ నినాదాలతో నర్సంపేట మార్మోగింది. జనసంద్రమైన నర్సంపేటపెద్ది సుదర్శన్ రెడ్డి అంతిమయాత్ర సందర్భంగా నర్సంపేట జనసంద్రంగా మారింది. నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామాల నుంచి భారీగా తరలిరావడంతో వీధులన్నీ కిక్కిరిసిపోయాయి. గిర్నిబావి నుంచి ప్రధాన రహదారి వెంట ఎటు చూసినా జనమే ఉన్నారు. అంతిమయాత్రలో పాటు ఉద్యమంలో పనిచేసిన పెద్ది సుదర్శన్ రెడ్డితో ఉన్న అనుబంధాలను గుర్తు చేసుకున్నారు.వరంగల్ ఉమ్మడి జిల్లాలో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న కాళోజీ నారాయణరావు, ప్రొఫెసర్ బియ్యాల జనార్ధన్ రావు చనిపోయినప్పుడు జనం ఎలాగా అంతిమ యాత్రలో పాల్గొన్నారో అదే రీతిలో వేలాది మంది స్వచ్ఛందంగా తరలివచ్చి పెద్ది సుదర్శన్ రెడ్డి అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఉద్యమంలో పనిచేసిన వారితో పాటు వివిధ పార్టీలకు చెందిన నేతలు స్వచ్ఛందంగా తరలివచ్చి ఈ అంతిమయాత్రలో పాల్గొన్నారు.కదిలి వచ్చిన పార్టీ నేతలు... పెద్ది సుదర్శన్ రెడ్డి అంతిమయాత్రలో పార్టీ నేతలంతా కదిలి వచ్చారు. ఆయన అంతిమయాత్రలో పాల్గొన్నారు. హైదరాబాద్ కోర్టులో ఫార్ములా కేసులో అటెండ్ అయిన కేటీఆర్ వెంటనే నల్లబెల్లికి సాయంత్రం చేరుకొని అంతిమయాత్రలో పాల్గొన్నారు. పార్టీ కీలకనేత శాసనసభ ఉపనేత హరీష్ రావు, ఎమ్మెల్యేలు పల్ల రాజేశ్వర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, గంగుల కమలాకర్, కౌశిక్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, టి.రాజయ్య, రెడ్యానాయక్, కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యేలు వినయ్ భాస్కర్, ఆరూరి రమేష్, మాజీ ఎంపీ కవిత, మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్, ఎమ్మెల్సీ రవీంధర్ రావు, శ్రవణ్, పోచంపెల్లి శ్రీనివాస్ రెడ్డితో పాటు పార్టీ నేతలు పాల్గొన్నారు.

# కొత్తగా రూ.4.5 లక్షల కోట్ల విలువైన పథకాలు, ప్రాజెక్టులు

ఎ÷-లోటింగ్ సోలార్ ప్యానెల్ విద్యుత్ ఉత్పత్తిని 7 రెట్లు పెంచుతామని చెప్పారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధికి 3,15,614 కోట్ల రూపాయలు కేటాయించి నట్టు మంత్రి తెలిపారు. 2026-2030 మధ్య కాలానికి ఈ మొత్తాన్ని కేటాయించినట్టు తెలిపారు. ఇక సముద్ర మంథన్ పథకానికి 84,084 కోట్ల రూపాయలను కేంద్రం కేటాయించింది. 2030-31 వరకూ ఈ మొత్తాన్ని వినియోగించనున్నారు. సముద్రం అడుగున దాగున్న ముడిచమురు, సహజవాయువు వనరుల గుర్తింపు కోసం కేంద్రం ఈ పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. ఖేలో ఇండియా పథకానికి సంబంధించి కేంద్రం రాబోయే ఐదేళ్లకాలానికి రూ.29,054 కోట్లుకేటాయించిందని కూడా మంత్రి తెలిపారు. యూనీ డైరెక్షనల్ ట్విన్ ట్యూబ్ టన్నుల్స్ నిర్మాణానికి 9,779 కోట్ల రూపాయలు కేటాయించామని చెప్పారు.

# ఆయిల్ పామ్ విస్తరణలో అలసత్వం సహించం

మాత్రమే సాగు నమోదైందని, అంటే లక్ష్యంలో సుమారు 20 శాతం మాత్రమే పురోగతి సాధించడంపై అత్యంత నిరాశ కలిగించే విషయమని అన్నారు. ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తున్నప్పటికీ కంపెనీలలో ఆశించిన స్థాయిలో చిత్తశుద్ధి కనిపించడం లేదని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం తరపున ఇప్పటికే పలుమార్లు కంపెనీలతో సమావేశాలు నిర్వహించి, ఆయిల్ పామ్ విస్తరణను అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ, కంపెనీల పనితీరులో ఎలాంటి మార్పు కనిపించడంలేదని మంత్రి అన్నారు. రైతులు పెద్ద ఎత్తున ఆసక్తి చూపుతున్న సమయంలో కంపెనీలు నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేశారు.పనితీరు సరిగా లేని కంపెనీలకు ఇప్పటికే పలుమార్లు నోటీసులు జారీ చేసినట్లు మంత్రి తెలిపారు. జగిత్యాల జిల్లాలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న లోహియా కంపెనీకి, గద్వాల, నారాయణపేట, జనగామ జిల్లాలలో పనిచేస్తున్న ఆయిల్ ఫెడ్‌కు నాలుగు సార్లు నోటీసులు జారీ చేసినట్లు వెల్లడించారు. అదేవిధంగా పెద్దపల్లి జిల్లాలో పనిచేస్తున్న తిరుమల కంపెనీకి, భూపాలపల్లి, ములుగు, వనపర్తి, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాలలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ప్రియూనిక్ కంపెనీకి, హనుమకొండ, వరంగల్ జిల్లాలలో పనిచేస్తున్న రామ్ చరణ్ కంపెనీకి మూడు సార్లు నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. సంగారెడ్డి జిల్లాలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న గోద్రెజ్ కంపెనీకి రెండు సార్లు నోటీసులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. అలాగే విశ్వతేజ్ కంపెనీకి ఐదు సార్లు, కేన్ బయో కంపెనీకి ఆరు సార్లు, పతంజలి కంపెనీకి ఆరు సార్లు, మాట్రిక్స్ కంపెనీకి ఐదు సార్లు, సువేన్ ఆగ్రో కంపెనీకి మూడు సార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ కంపెనీలలో ఆశించిన మార్పు కనిపించలేదని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. పతంజలి, లోహియా, కేన్ బయో, మాట్రిక్స్ కంపెనీల పరిధిలోని కొన్ని జిల్లాలను గతంలోనే తొలగించి ఇతర కంపెనీలకు అప్పగించినప్పటికీ, కంపెనీలు ఇంకా బాధ్యతాయుతమైన వైఖరి కనిపించడంలేదని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్ష్య సాధనలో వెనుకబడిన ఏ కంపెనీ అయినా వారి పరిధిలోని జిల్లాలను తగ్గించడానికైనా లేక పూర్తిగా తొలగించడానికైనా రాష్ట్ర ప్రభుత్వం వెనుకాడదని, అలాగే మెరుగైన పనితీరు కనబరిచే కంపెనీలకు మరికొన్ని జిల్లాలను అప్పగించే ఆలోచనకు ప్రభుత్వం సిద్ధం ఉందని అన్నారు. ప్రభుత్వ సంస్థ అయిన ఆయిల్ ఫెడ్‌కు కూడా ఎలాంటి మినహాయింపు ఉండదని, పనుల్లో పురోగతి లేకుంటే ఆ సంస్థ పరిధిలోని జిల్లాలను కూడా ఇతర సంస్థలకు లేక కొత్త సంస్థలకు అప్పగించే చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సమావేశంలో మొక్కల లభ్యతపై కూడా మంత్రి ప్రత్యేకంగా సమీక్షించారు. ఆగస్టు నెలలో మొక్కల కొరత ఎదురయ్యే అవకాశం ఉన్న కంపెనీలు ముందస్తుగా ఇతర కంపెనీల నుంచి మొక్కలను కొనుగోలు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.ల్గ÷తు మొక్కలు కోరిన వెంటనే అందించే స్థాయిలో ప్రతి కంపెనీ సిద్ధంగా ఉండాలని సూచించారు. మొక్కల లభ్యత పేరుతో ఒక్క రైతు కూడా వేచి చూడాల్సిన పరిస్థితి రాకూడదని స్పష్టం చేశారు. కంపెనీల ఫీల్డ్ సిబ్బంది గ్రామ స్థాయిలో రైతులకు అందుబాటులో ఉండాలని మంత్రి సూచించారు. ఆయిల్ పామ్ సాగు యాజమాన్య పద్ధతులు, ఎరువుల వినియోగం, నీటి యాజమాన్యం, పంట సంరక్షణ తదితర అంశాలపై రైతులకు నిరంతరం అవగాహన కల్పిస్తూ, వారి సందేహాలను వెంటనే నివృత్తి చేయాలని కంపెనీల ప్రతినిధులకు సూచించారు. యూనిట్ల ఏర్పాటులో జాప్యం కూడా ప్రభుత్వం సహించదని, ఇప్పటికే కావాల్సింత సమయం కంపెనీలకు ఇచ్చిందన్నారు. రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ యూనిట్ల పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. యూనిట్లు త్వరగా అందుబాటులోకి వస్తే రైతులకు రవాణా భారం తగ్గడంతో పాటు పంటకు సకాలంలో ప్రాసెసింగ్ సౌకర్యం లభిస్తుందని పేర్కొన్నారు. అందువల్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి, రైతులకు త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత కంపెనీలకు సూచించారు.

# పాస్‌పోర్టు నుంచి ఉద్యోగం వరకు టామ్‌కాందే బాధ్యత

క్రవారం సమీక్ష నిర్వహించారు. ఉత్తర తెలంగాణ నుంచి పెద్ద సంఖ్యలో కార్మికులు మధ్య ప్రాచ్య దేశాలకు వెళుతుంటారని, ఈ క్రమంలో వారు ఏజెంట్ల చేతిలో మోసపోయి ఇబ్బందిపడుతున్నారని సీఎం తెలిపారు. ఉపాధి నిమిత్తం విదేశాలకు వెళ్లే వారికి పాస్‌పోర్టులు ఇప్పించడంతో పాటు వారు వెళ్లే దేశాల్లోని మ్యాన్ పవర్ కంపెనీలతో ఒప్పందాలను టామ్‌కాం చేసుకోవాలని సీఎం సూచించారు. విదేశీ కంపెనీలతో టామ్‌కాం ఒప్పందం చేసుకోవడం ద్వారా అక్కడకు వెళ్లిన వారికి ఏవైనా ఇబ్బందులు ఎదురైతే చర్చలు జరపడానికి, వారికి న్యాయం చేయడానికి వీలుంటుందని సీఎం అభిప్రాయపడ్డారు. కార్మికులను విదేశాలకు తరలించే ఏజెంట్ల వివరాలు సేకరించి.. వారు పంపించే ప్రతి వ్యక్తి వివరాలు నమోదు చేయాలని సీఎం సూచించారు. ఈ వ్యవహారాల పర్యవేక్షణకు టామ్‌కాంకు మాజీ ఐఎఫ్ఎస్ అధికారిని సీఈవోగా నియమిస్తామని సీఎం తెలిపారు. ఉద్యోగార్థులకు లైట్ మోటార్ వెహికల్, హెవీ మోటార్ వెహికల్ డ్రైవింగ్‌లోనూ శిక్షణ ఇప్పించాలని సీఎం సూచించారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో నూతన ఆవిష్కరణలకు అవసరమైన రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. జర్మనీ, జపనీస్, కొరియన్, చైనీస్, రష్యన్ తదితరు భాషలు నేర్చుకునేందుకు వీలుగా స్కిల్ యూనివర్సిటీలో ప్రత్యేక విభాగాన్ని నెలకొల్పాలన్నారు. విదేశీ భాషలు నేర్పేందుకు స్థానికంగా ఆ భాషలో పట్టున్న వారితో పాటు ఆయా దేశాలకు చెందిన శిక్షకులను రప్పించాలని సీఎం అన్నారు. యూనివర్సిటీ ప్రాంగణంలో రీలొకేటెడ్ చెట్లను నాటాలని సీఎం సూచించారు. ఉన్నత విద్యకు వెళ్లే విద్యార్థులకు ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లు ఇచ్చినట్లే, బ్లూ కాలర్ జాబ్‌లకు శిక్షణ పొందేవారందరికీ స్కాలర్‌షిప్‌లు ఇచ్చే అంశంపై అధ్యయనం చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాలలు, ఐటీఐలు, ఏటీసీలు, పాలిటెక్నిక్ కళాశాలల్లో చదివే విద్యార్థులకు పెద్ద కంపెనీల్లో ఇంటర్న్‌షిప్ చేసే అవకాశం కల్పించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఓ వైపు చదువుకుంటూనే, మరో వైపు ఇంటర్న్‌షిప్ చేయడం ద్వారా వారికి స్టైఫండ్ లభిస్తుందని, భవిష్యత్‌లో చేయబోయే ఉద్యోగానికి సంబంధించిన నైపుణ్యాలు నేర్చుకుంటారన్నారు. ఏటీసీల్లో జుఎ సర్వీసులకు సంబంధించిన కోర్సులు, డ్రోన్ టెక్నాలజీ కోర్సులు ప్రవేశపెట్టాలని సీఎం సూచించారు. ఈవీల వాడకం విపరీతంగా పెరిగిన నేపథ్యంలో వాటి సర్వీసింగ్ చేయగలిగిన వారు అవసరమన్నారు. వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం భారీగా పెరుగుతున్నందున డ్రోన్ టెక్నాలజీ కోర్సు ఉండాలని సీఎం సూచించారు. దేశీయంగానూ, విదేశాల్లోనూ నర్సుల సేవలకు భారీ డిమాండ్ ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పలు అభివృద్ధి చెందిన దేశాల్లో వృద్ధుల సంఖ్య పెరుగుతుండడంతో ఇంటికో నర్సు డిమాండ్ ఉందన్నారు. పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా నర్సింగ్ కళాశాలలకు అనుమతులు ఇస్తున్నట్లు సీఎం తెలిపారు. సమీక్షలో సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ ఎన్.శ్రీధర్, శక్తి కార్యదర్శి హరిచందన, ఉపాధి, శిక్షణ డైరెక్టర్ నిర్మలా కాంతి వెస్లీ, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు నెలలో మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా సెక్షన్ -30 అమలు

ఉమ్మడి పాలమూరు జిల్లా బ్యూరో, జూలై 31, (విజన్ ఆంధ్ర) : జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజా ప్రశాంతతను దృష్టిలో ఉంచుకుని ఆగస్టు 1 నుండి ఆగస్టు 31, 2026 వరకు మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్ సెక్షన్--30 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ శ్రీమతి డి.జానకి, ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. సెక్షన్--30 అమలులో ఉన్న సమయంలో సంబంధిత పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, ఊరేగింపులు, ధర్నాలు, నిరసన కార్యక్రమాలు, బహిరంగ సభలు, సమావేశాలు లేదా పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొనే ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించరాదని ఎస్పీ స్పష్టం చేశారు.నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు నిబంధనలను ఉల్లంఘించి ప్రజా శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా వ్యవహరించిన వారిపై సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా సోషల్ మీడియా వేదికల ద్వారా తప్పుడు ప్రచారం, వదంతులు, మత విద్వేషాలు లేదా సామాజిక ఉద్రిక్తతలకు దారితీసే పోస్టులు, వీడియోలు, సందేశాలు ప్రసారం చేసిన వారిపైనా చట్టపరమైన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.ప్రజలకు ఎస్పీ విజ్ఞప్తి ప్రజలు చట్టాన్ని గౌరవించి పోలీసు శాఖకు సహకరించాలని, సభలు, సమావేశాలు లేదా ఇతర బహిరంగ కార్యక్రమాలు నిర్వహించాలనుకుంటే సంబంధిత పోలీసు అధికారుల నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరిగా పొందాలని జిల్లా ఎస్పీ సూచించారు. జిల్లా శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.

# కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ ను కలిసిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

ప్రతిపాదనలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నగరంలోని దేవీ రోడ్డు - నాందేవాడ (ఆర్ వోబీ) అదనపు వంతెన మంజూరు చేయాలని కోరడం జరిగిందన్నారు. ప్రధానంగా ఈ రైల్వే లైను దాటడానికి విజయ థియేటర్, అలాగే నాందేవాడ వద్ద రెండు మార్గాలు మాత్రమే ఉన్నాయన్నారు. రద్దీ ఎక్కువగా కావడంతో ట్రాఫిక్ సమస్యలు తప్పడం లేదని, కావున నూతన ఆర్ వోబీ మంజూరు చేయాలన్నారు. అలాగే ఎల్లమ్మగుట్ట వద్ద సోనీ ఫంక్షన్ హాల్ సమీపంలో మరొక ఆర్ యూబీ అత్యంత ఆవశ్యకమన్నారు. ఇందుకోసం రూ.170 కోట్లు మంజూరుకావాలన్నారు.

## తెలంగాణలో వైన్ టూరిజం అభివృద్ధికి రంగం సిద్ధం

ఉమ్మడి పాలమూరు జిల్లా బ్యూరో,జూలై 31 : తెలంగాణలో వైన్ టూరిజం అభివృద్ధికి ఉన్న అవకాశాలను పరిశీలిస్తున్నట్లు అబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. అమెరికా పర్యటనలో భాగంగా మంత్రి వర్జీనియాలోని లీస్‌బర్గ్‌లో ఉన్న స్టోన్ టవర్ వైనరీని సందర్శించారు. అక్కడ సెల్లార్ పర్యటనలో పాల్గొని వైనరీ నిర్వహణ, వైన్ తయారీ ప్రక్రియను అధ్యయనం చేశారు. అదేవిధంగా అష్‌బర్న్‌లోని మరో వైనరీలిని కూడా సందర్శించి, అక్కడి నిర్వహణ, వైన్ తయారీ విధానాలను పరిశీలించారు. వైనరీ ప్రతినిధులతో మాట్లాడి ద్రాక్ష సాగు, వైన్ తయారీకి అనువైన రకాలు, ప్రాసెసింగ్, పులియబెట్టడం, నిల్వ, బాట్లింగ్, నాణ్యతా ప్రమాణాలు, మార్కెటింగ్ తదితర అంశాలపై ఆరా తీశారు. ద్రాక్ష తోటలు, వైనరీలను పర్యాటకంతో అనుసంధానిస్తూ గైడెడ్ టూర్లు, ఆతిథ్య సేవలు, సందర్శకులకు ప్రత్యేక అనుభూతులులి కల్పిస్తున్న విధానాన్ని కూడా మంత్రి పరిశీలించారు.

# సంపాదకీయం

## పార్లమెంట్‌ను సాగనివ్వని ...లాఠీఛార్జ్, పెల్లెట్ గన్స్ !

పార్లమెంట్ సజావుగా సాగడం లేదు. వారం దాటినా కార్యక్రమాలు చేపట్టలేక పోయారు. కేవలం పేపర్ లీక్ బిల్లు మాత్రం ఆమోదం పొందింది. ఇక అనేకానేక సమస్యలు ఉన్నా వాటిపై చర్చ సాగుతుందన్న నమ్మకం లేదు. ఎందుకంటే గతంలోనూ ఇలాగే సాగింది. గత పార్లమెంట్ రికార్డును పరిశీలిస్తే ఇదే కనిపిస్తుంది. విపక్షాలు కేవలం ఆందోళనలతో పార్లమెంట్‌ను స్తంభింప చేస్తున్నారు. పార్లమెంట్‌లో లాఠీఛార్జ్÷-పై చర్చకు పట్టుబట్టడం ద్వారా తమ మొండి వైఖరిని కనబరుస్తున్నారు. పార్లమెంట్ బయటా ప్లకార్డులతో ప్రదర్శనలు చేస్తున్నారు. విద్యార్థులపై లాఠీఛార్జ్, పెల్లెట్ గన్స్ వాడడంపై నిలదీస్తున్నారు. అమిత్ షా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తుండడంతో సభ సాగడం లేదు. ఇలా ఉభయసభలు రోజూ వాయిదా పడుతూనే ఉన్నాయి. జంతర్ మంతర్ వద్ద విద్యార్థుల ఆందోళనలపై పోలీసులు జరిపిన లాఠీఛార్జ్, టియర్ గ్యాస్ ప్రయోగం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. చట్టాన్ని కాపాడాల్సిన పోలీసులే బలప్రయోగానికి దిగడంపై ప్రతిపక్ష పార్టీలు హక్కుల సంఘాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. అయితే జంతర్ మంతర్ ఘటనలో పలుఉవరు పోలీసులు కూడా తీవ్రంగా గాయపడ్డారు. కొందరి తలలు పగిలాయి. ఎందరో రక్తమోడారు. దీనిపై ఎవ్వరూ మాట్లాడడం లేదని ఆయా కుటుంబాలు వాపోతున్నాయి. ఇదంతా ఒక ఎత్తయితే పోలీసులు రెండురకాల ఒత్తిళ్లను ఎదుర్కొంటుంటారు. ఆందోళనలను అణచివేయడంతో పాటు, తమతను తాము కాపాడుకుంటూ, పై అధికారులను కాపాడాలి. ఈ సందర్భంగా వారు విధిలేని సమయంలో లాఠీఛార్జ్‌కు పాల్పడాల్సి వస్తుంది. ఇకపోతే అనేక సందర్భాల్లో అతిగా కూడా వ్యవహరించిన సంఘటనలు ఉన్నాయి. భారతీయ నాగరిక్ సురక్ష సంహిత ప్రకారం ఎలాంటి గుంపునైనా చెదరగొట్టడానికి నోటీసులు ఇచ్చిన తర్వాతే బలప్రయోగం చేయాలి. మానవ హక్కుల కమిషన్ నిబంధనల ప్రకారం కౌన్సెలింగ్, హెచ్చరికల తర్వాతే అత్యల్ప బలాన్ని ఉపయోగించాలి. రాజ్యాంగం పౌరులకు కల్పించిన ప్రాథమిక హక్కులను క్షేత్రస్థాయిలో పోలీసులు పూర్తిగా కాలరాస్తున్నారు. అరెస్టు సమయంలో పాటించాల్సిన చట్టబద్ధమైన పక్రియలు కేవలం కాగితాలకే పరిమితమవుతున్నాయి. అరెస్టు నిబంధనలు ఎల్లప్పుడూ పాటిస్తున్నామని కేవలం 41 శాతం మంది పోలీసులు మాత్రమే అంగీకరిస్తున్నారు. అరెస్టు చేసిన వ్యక్తులకు కారణాలు చెప్పడం, వైద్య పరీక్షలు నిర్వహించడం వంటివి సరిగ్గా జరగడం లేదు. నిందితులు తమ న్యాయవాదిని సంప్రదించే హక్కును శాశ్వతంగా రద్దు చేయాలని 20 శాతం మంది పోలీసులు వాదిస్తున్నారు. లాఠీఛార్జీలు, హింసాత్మక సంఘటనల్లో గాయపడిన పౌరుల లెక్కల విషయంలో అధికారిక గణాంకాలు వాస్తవాలకు దూరంగా ఉన్నాయి. మానవ హక్కుల ఉల్లంఘనలు, కస్టడీ మరణాల వివరాల సేకరణలో మన డేటా వ్యవస్థ విఫల మవుతోంది. పోలీస్ వ్యవస్థలో సమూల సంస్కరణలు తేకపోతే ప్రజాస్వామ్య వ్యవస్థకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. పౌరుల హక్కుల రక్షణతో పాటు చట్ట పాలన సక్రమంగా సాగేలా చూడటమే ప్రజాస్వా మ్యానికి శ్రీరామరక్ష. ఒత్తిళ్లకు తలొగ్గి అక్రమ మార్గాలను ఎంచుకోవడం పోలీసు వ్యవస్థకే తీవ్ర నష్టం కలిగిస్తుంది. పోలీసులు చట్టానికి లోబడి పనిచేసేలా ఉన్నతాధికారులు, ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. శిక్షణ సమయంలో మానవ హక్కుల పట్ల అవగాహన పెంచడం ద్వారానే పౌర హక్కుల పరిరక్షణ సాధ్యమవుతుంది. కానీ స్టేటస్ ఆఫ్ పోలీసింగ్ ఇన్ ఇండియా 2025 సర్వేలో వెల్లడైన నిజాలు అందరినీ దిగ్భ్రాంతికి గురిచేస్తున్నాయి. 17 రాష్ట్రాల్లోని 8,276 మంది పోలీసుల అభిప్రాయాలను సేకరించగా విస్తుపోయే విషయాలు బయటపడ్డాయి. పోలీసు శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల్లో ఎక్కువ మంది తమ చర్యలపై ఎలాంటి విచారణ ఉండకూడదని భావిస్తున్నారు. ఈ సర్వేలో వెల్లడైన గణాంకాలు దేశంలో పోలీసుల అధికార దుర్వినియోగానికి అద్దం పడుతున్నాయి. సర్వేలో పాల్గొన్న వారిలో 70 శాతానికి పైగా పోలీసులు బాధ్యతల నిర్వహణలో బలప్రయోగం చేసినా తమపై ఎలాంటి శిక్ష పడకూడదని స్పష్టం చేస్తున్నారు. కోర్టు విచారణ లేకుండానే అనుమానితులను అరెస్టు చేసి డిటైన్ చేసే అధికారం పోలీసులకు ఉండాలని 69 శాతం మంది కోరుకుంటున్నారు. ప్రజల్లో భయం పుట్టించడానికి కఠిన పద్ధతులు ఉపయోగించడం అత్యంత అవసరమని 55 శాతం మంది పోలీసులు అభిప్రాయపడ్డారు. నిరసనకారులపై లాఠీఛార్జీలు, టియర్ గ్యాస్ ప్రయోగాలు చూస్తున్నప్పుడు ప్రతీ ఒక్కరి మనసులో మెదిలే ప్రశ్న ఇది. నేరస్థుల పట్ల కఠినంగా వ్యవహరించడానికి సమాజం నుంచి వస్తున్న ఒత్తిడే కారణమని పోలీసులు చెబుతున్నారు. శాంతిభద్రతల పరిరక్షణ పేరుతో అమాయకులు సైతం పోలీసుల ఆగడాలకు బలవుతున్నారు. నిందితులపై తీవ్రంగా విరుచుకుపడటానికి ప్రజల ఒత్తిడే ప్రధాన కారణమని మూడింట రెండు వంతుల మంది పోలీసులు చెబుతున్నారు. . నేరాల నియంత్రణకు అసాంఘిక శక్తుల ముందస్తు అరెస్టులు చాలా ఉపయోగపడతాయని 48 శాతం మంది స్పష్టం చేశారు. నిర్బంధాల కోసం ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేయాలని 43 శాతం మంది కోరుతున్నారు. 2024 రైతు ఆందోళనలు, మణిపూర్ నిరసనల్లో పదుల సంఖ్యలో విద్యార్థులు గాయపడినా ఎన్‌సిఆర్‌బి రికార్డుల్లో కేవలం ఇద్దరేనని చూపించారు. ఈ క్రమంలో ఆందోళనల సమయంలో పోలీసుల తీరును విమర్శించే వారు, వాటిని ఎలా కంట్రోల్ చేయాలో చెప్పాల్సి ఉంది. పోలీసులకు సరైన దిశానిర్దేశం చేయాలి

## మహిళలు కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవాలి

### తహసిల్దార్ వెంకటస్వామి

వరంగల్ జిల్లా ప్రతినిధి జూలై30(విజన్ ఆంధ్ర);-మహిళలు మహిళా శక్తి పథకాలను సద్వినియోగం అన్ని రంగాలలో రాణిస్తూ... కుటీర పరిశ్రమల ఏర్పాటు చేసుకోవాలని పర్వతగిరి తహసిల్దార్ జి వెంకటస్వామి సూచించారు. గురువారం వరంగల్ జిల్లా కేంద్రంలోని పర్వతగిరి మండలంలోని రైతు వేదికలో మదర్ తెరిసా మండల సమైక్య మహాసభ నిర్వహించారు. ఈ సమావేశానికి తాసిల్దార్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సెర్ఫ్ డిఆర్డిఏ జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు దాసు శంకర్ వరలక్ష్మి మాట్లాడుతూ... మహిళలు వ్యాపార వాణిజ్య రంగాలలో అభివృద్ధి చెందుటకు ఇంక్యుబేటర్ ఎంతో దోహదపడుతుందని తెలిపారు. గ్రామీణ పేదలను ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి పరచుటకు వివోఏలు వివో ప్రతినిధుల సమన్వయ సహకారంతో నిరంతరం కృషి చేయాలన్నారు. వివో అధ్యక్ష కార్యదర్శులు స్వప్న ఫరీదా బేగం లు వార్షిక ఆడిట్ నివేదికలను చదివి వినిపించారు. 2025-26 ఆర్థిక సంవత్సరం ఆదాయం సుమారు ₹10 లక్షలు వచ్చినట్లు చెప్పారు. ముందుగా ఫామ్ డిపిఎం వరలక్ష్మి గారు మండల కేంద్రంలో గుడ్బన్ ప్రాజెక్టు కింద నిర్మించబడిన దాల్మిల్ కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం తహసిల్దార్ వెంకటస్వామి తో పాటు జిల్లా




ప్రాజెక్టు మేనేజర్ లు దాసు శంకర్ వరలక్ష్మి లను, ఐఓబి సిండికేట్ బ్యాంక్ అధికారులతో పాటు పని ప్రగతిలో ప్రతిభ కనబరిచిన వివోఏలు, వివో ప్రతినిధులు స్వప్న, సుకన్య రాజేశ్వరి రాజయ్య, ఉమా శిరీషలను మండల సమైక్య ప్రతినిధులు శాలువాలతో సన్మానించారు. ఈ సమావేశంలో స్త్రీ నిధి ఆర్ఎం సైదిరెడ్డి, ఏపిఎం రాజీరు ఎమ్మెస్ ప్రతినిధులు స్వప్న ఫరీదా రజిత సీసీలు కొమురయ్య సుధాకర్ శ్యాంసన్, దేవేంద్ర అసిస్టెంట్ మేనేజర్ లావణ్య సీఈఓ శ్రీనివాస్ మండల సమైక్య సిబ్బంది రాధిక అరుణ వివిధ గ్రామాల వివోల ప్రతినిధులు వివోఏలు పిఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## మల్కాపూర్ అక్రమ వెంచర్‌కు ఎవరి అండ..?

### నిబంధనలకు తూట్లు

### పొడుస్తూ ప్లాట్ల విక్రయాలు..!

సంగారెడ్డి బ్యూరో , జూలై: 31(విజన్ ఆంధ్ర)సంగారెడ్డి జిల్లా కేంద్రానికి సమీపంలోని మల్కాపూర్ గ్రామ పరిధిలో వెలసిన ఓ అక్రమ వెంచర్ చుట్టూ తీవ్ర వివాదాలు నెలకొన్నాయి. డీటీసీపీ , వంటి తప్పనిసరి అనుమతులు లేకుండానే ప్లాట్లను విక్రయిస్తూ అమాయక ప్రజలను మభ్యపెడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదంతా అధికారుల కనుసన్నల్లోనే జరుగుతోందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.వెంచర్‌కు సంబంధించిన ప్రచారంలో అన్ని సౌకర్యాలు, భవిష్యత్‌లో భారీ అభివృద్ధి, పెట్టుబడులకు బంగారు అవకాశం అంటూ ఆకర్షణీయమైన ప్రకటనలు ఇస్తున్నప్పటికీ, వాస్తవానికి చట్టబద్ధమైన అనుమతులు లేకపోవడం కొనుగోలుదారులను ఆందోళనకు గురిచేస్తోంది. లక్షల రూపాయలు వెచ్చించి ప్లాట్లు కొనుగోలు చేసిన తర్వాత సమస్యలు ఎదురైతే బాధ్యత ఎవరిది? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.స్థానికుల సమాచారం ప్రకారం, గత కొంతకాలంగా ఈ వెంచర్‌లో యథేచ్ఛగా ప్లాట్ల విక్రయాలు కొనసాగుతున్నా సంబంధిత శాఖల అధికారులు ఇప్పటివరకు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. అధికారులు మౌనం పాటించడం వెనుక ఏదైనా ఒత్తిడి ఉందా? లేక అక్రమాలకు అండదండలు లభిస్తున్నాయా? అనే చర్చ సాగుతోంది.రెవెన్యూ, పంచాయతీరాజ్, రిజిస్ట్రేషన్ శాఖలు సంయుక్తంగా విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అక్రమ




లేఅవుట్ల పేరుతో ప్రజల కష్టార్జిత సొమ్ము దోచుకునే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.ఈ వ్యవహారంపై సంబంధిత అధికారుల దృష్టికి విషయం వెళ్లడంతో జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో) మల్లారెడ్డి స్పందించారు. మల్కాపూర్ వెంచర్‌పై వచ్చిన ఫిర్యాదులు, ఆరోపణలపై సమగ్ర విచారణ నిర్వహించి, నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు తేలితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.వెంచర్‌కు అవసరమైన అనుమతులు, లేఅవుట్ నిబంధనలు, గ్రామ పంచాయతీ అనుమతులు తదితర అంశాలను పరిశీలించి నివేదిక సిద్ధం చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రజలు చట్టబద్ధమైన అనుమతులు ఉన్నాయో లేదో నిర్ధారించుకున్న తర్వాతే ప్లాట్లు కొనుగోలు చేయాలని సూచించారు.అధికారుల విచారణలో వాస్తవాలు వెలుగులోకి వస్తే అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని డీపీవో మల్లారెడ్డి స్పష్టం చేశారు. స్థానికులు కూడా ఈ వ్యవహారంలో పూర్తి స్థాయి దర్యాప్తు నిర్వహించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## హైదరాబాద్ భవిష్యత్తుకు హైడ్రానే రక్షణ కవచం

### రంగనాథ్‌ను కొనసాగించాల్సిందే

### చెరువులు కుంటలు ప్రభుత్వ భూముల పరిరక్షణలో రాజీ వద్దు ఆక్రమణలపై ఉక్కుపాదం మోపాలి

### ప్రజల్లో రంగనాథ్ కు మద్దతు

విజన్ ఆంధ్ర(31) హైదరాబాద్హైదరాబాద్ నగర భవిష్యత్తును కాపాడేందుకు హైడ్రా చేపడుతున్న చర్యలకు మరింత బలం చేకూర్చాల్సిన సమయం ఆసన్నమైందని పలువురు ప్రజాప్రతినిధులు, నగర ప్రజలు పేర్కొన్నారు, చెరువులు, కుంటలు, నాలాలు, ప్రభుత్వ భూముల పరిరక్షణలో రాజీ పడకుండా ముందుకు సాగుతున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను కొనసాగించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, హైదరాబాద్ అభివృద్ధి పేరుతో సహజ వనరులు, ప్రజా ఆస్తులు కనుమరుగయ్యే పరిస్థితి రాకుండా కఠిన చర్యలు అవసరమన్నారు, అక్రమ ఆక్రమణలకు అడ్డుకట్ట వేయడం, చెరువులు కుంటలను పరిరక్షించడం, ప్రభుత్వ భూములను కాపాడటం. నగర భవిష్యత్తుకు అత్యంత కీలకమని స్పష్టం చేశారు, ప్రజా ఆస్తుల పరిరక్షణలో రాజీ లేదు ఆక్రమణలకు తావు లేదు అనే స్పష్టమైన



వైఖరితో హైడ్రా మరింత దూకుడుగా పనిచేయాలని కోరారు, నగర ప్రయోజనాల కోసం పనిచేసే అధికారులకు ప్రభుత్వం రాజకీయ, పరిపాలనా పరమైన పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు, హైదరాబాద్‌ను భవిష్యత్ తరాలకు సురక్షితమైన, సుందరమైన, పర్యావరణహిత నగరంగా అందించాలంటే హైడ్రాను మరింత బలోపేతం చేయాల్సిందేనని పేర్కొన్నారు, ఈ నేపథ్యంలో రంగనాథ్‌ను హైడ్రా కమిషనర్‌గా కొనసాగించి, నగర పరిరక్షణ చర్యలను మరింత వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు

## 10 మంది టీబి పేషంట్లను దత్తత తీసుకొన్న

### జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ సంఘాల అయ్యప్ప రెడ్డి

గద్వాల జూలై 31 (విజన్ ఆంధ్ర బ్యూరో)జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సంధ్యకిరణ్మై, డాక్టర్ జి.రాజు జిల్లా టీబీ నివారణ అధికారి ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ సంఘాల అయ్యప్ప రెడ్డి 10 మంది టీబి పేషంట్లను దత్తత తీసుకొని వారికి న్యూట్రిషనల్ కిట్ అందజేయడం జరిగినదిఈ కార్యక్రమంలో డిఎంఎచ్ఓ. మాట్లాడుతూ టీబీ పేషెంట్లకు ఆహారం ఎంత అవసరమో తెలియజేశారు. సరైన మోతాదులో ప్రోటీన్ రిచ్ డైట్ తీసుకోవడంతో టీబీ వ్యాధి నుంచి త్వరగా కోలుకోవచ్చని అన్నారు. ఈ సందర్భంగా డిఎంహెచ్వో సంఘాల అయ్యప్ప రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. జిల్లా టీబి ఆఫీసర్ మాట్లాడుతూ మన జిల్లాలో ఇంక యువత,ప్రభుత్వ ఉద్యోగులు, వ్యాపారవేత్తలు ముందుకు వచ్చి టీబీ పేషెంట్లను దత్తత



తీసుకోవాల్సిందిగ కోరారు.దత్తత తీసుకోవాల్సిన వాళ్ళు ఐడిఓసి.నందు డిఎంఎచ్ఓ.కార్యాలయానికి సంప్రదించవచ్చునని తెలియచేశారు.

## జనసంద్రంగా నర్సంపేట తెలంగాణ ఉద్యమ యోధుడు, మాజీ ఎమ్మెల్యే కడసారి వీడ్కోలు పలికేందుకు పోటెత్తిన జనం



వరంగల్ జిల్లా)నర్సంపేట"తెలంగాణ ఉద్యమ క్షేత్రంలో.. నర్సంపేట రాజకీయాల్లో చెరగని ముద్ర వేసిన కీలక నేత, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అకాల మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగిస్తోంది. ఆయన మరణవార్తతో గులాబీ శ్రేణులు, తెలంగాణ ఉద్యమకారులు తీవ్ర శోకసముద్రంలో మునిగిపోయారు.పెద్ది సుదర్శన్ రెడ్డి భౌతిక కాయం నర్సంపేట మీదుగా ఆయన స్వగ్రామమైన నల్లబెల్లికి తరలిస్తుండటంతో.. అశేష జనవాహిని నర్సంపేట వైపు కదలివస్తోంది. తమ ప్రియతమ నాయకుడిని ఆఖరిసారి చూసుకునేందుకు కార్యకర్తలు, ప్రజలు భారీగా తరలివస్తున్నారు.నర్సంపేట పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద పెద్ది సుదర్శన్ రెడ్డికి నివాళులర్పించేందుకు అభిమానులు, పార్టీ నాయకులు భారీ సంఖ్యలో వేచి చూస్తున్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో పెద్ది సుదర్శన్ రెడ్డి పోషించిన పాత్రను, నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా తోటి ఉద్యమకారులు గుర్తు చేసుకుంటున్నారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని తలచుకుంటూ కార్యకర్తలు కన్నీరు మున్నీరవుతున్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి అమర్ రహే అంటూ నర్సంపేట నినాదాలతో మారుమోగుతోంది."

## ఎన్యుమరేషన్ పత్రాలను పూరించి ఇస్తేనే ఎలక్ట్రోరోల్లో ఓటరుగా నమోదు

### ఎస్ఐఆర్ లో బాగంగా ఇంటింటి సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించిన

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్కు

గద్వాల జూలై 31 (విజన్ ఆంధ్ర బ్యూరో)అర్హులైన ప్రతి ఒక్కరూ ఎన్యుమరేషన్ పత్రాలను పూరించి ఇస్తేనే ఎలక్ట్రోరోల్లో ఓటరుగా నమోదు కాబడతారని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.శుక్రవారం గద్వాల పట్టణంలోని 17వ వార్డు భీమ్ నగర్, రెవెన్యూ కాలనీలకు సంబంధించి, పోలింగ్ స్టేషన్ 256 పరిధిలో బూత్ లెవెల్ అధికారులు ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) లో భాగంగా మొదట నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సంబంధిత పిఎస్ పరిధిలో ఉన్న మొత్తం ఓటర్లు, ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ, ఓటర్ల నుంచి తిరిగి తీసుకున్న పూరించిన ఫారాల సంఖ్య, డిజిటలైజేషన్ శాతం వివరాలను అడిగారు. ఆగస్టు మూడవ తేదీలోగా డిజిటలైజేషన్ పూర్తి కావాల్సి ఉన్నందున బిఎల్ఓలు ఇంకా ఫారాలు పూరించి ఇవ్వని ఓటర్లతో తిరిగి తీసుకోవాలన్నారు. మరణించిన, డబుల్ ఓట్లు కలిగిన, చిరునామా మారిన, వలస వెళ్లిన ఓటర్ల విషయంలో నిబంధనల ప్రకారం ముందుకెళ్లాలన్నారు. ఓటర్ల



జాబితాలను ఎలాంటి తప్పులు లేకుండా పారదర్శకంగా రూపొందించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ఈ పర్యటనలో గద్వాల తహసిల్దార్ హరికృష్ణ, ఉప తహసిల్దార్ అజిత్, సూపర్వైజర్ తిమ్మప్ప, బిఎల్ఓ సునీతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## పీఎం శ్రీ ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు ఆధునిక పరికరాలతో అభివృద్ధి విద్యాహక్కును కాపాడాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ పై ఉంది

### స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలి

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామచంద్ర రెడ్డి

అయిజ జులై 31 (విజన్ ఆంధ్ర)జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం అయిజ మండలం లో జిల్లా బిజెవైఎం అధ్యక్షుడు బాబుల్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు సాయి తేజ ఒకేషనల్ జూనియర్ కాలేజ్, అరోరా జూనియర్ కాలేజ్ లో నిర్వహించిన ఫీజుల బకాయి,-బిజెపి లడాయి కార్యక్రమం భాగంగా విద్యార్థుల సంతకాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ రామచంద్ర రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్ రామచంద్ర రెడ్డి మాట్లాడుతూఫీజు రీయింబర్స్మెంట్ ఆలస్యం వల్ల వేలమంది విద్యార్థుల చదువులు, ఉద్యోగ అవకాశాల్లో నష్టపోతున్నారని అన్నారు..మూడేళ్లుగా రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయకుండా రాష్ట్రవ్యాప్తంగా 40 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తో కాంగ్రెస్ ప్రభుత్వం ఆటలాడుతోందని మండిపడ్డారు.బకాయిలు చెల్లించకపోవడంతో యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, దీంతో ఎంతో మంది ఉన్నత చదువులకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే స్పందించి రూ.15 వేల కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేసింది. కేంద్ర ప్రభుత్వం విద్యను దేశ అభివృద్ధికి మూలస్తంభంగా భావిస్తూ విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు.పిఎం శ్రీ పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేస్తోంది.ఉన్నత విద్యలో నాణ్యత పెంపు కోసం విశ్వవిద్యాలయాలు, కళాశాలలకు వివిధ పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోందని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి తీసుకురావడమే కేంద్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో అయిజ పట్టణ అధ్యక్షుడు నరసింహ, మండల అధ్యక్షుడు గోపాల కృష్ణగద్వాల పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ ,జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సమత మధు గౌడ్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దాస్,రాష్ట్ర ఓబీసి మోర్చా అధ్యక్షుడు బిజెపి సీనియర్ నాయకులు సద్దాల కృష్ణ,అంజి, వర్మ,బిజెవైఎం నాయకులు సాయి,పాండు, సతీష్,తదితరులు పాల్గొన్నారు.

## పోతరాజు విజయ్ కుమార్‌ను సన్మానించిన రాజా సింగ్

హైదరాబాద్, జూలై 31 (విజన్ ఆంధ్ర) : గత 33 ఏళ్లుగా బోనాల సందర్భంగా పోతరాజుగా సేవలందిస్తున్న సోమ విజయ్ కుమార్ ముదిరాజ్‌ను ఎమ్మెల్యే టి.రాజా సింగ్ తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో శాలువా, జ్ఞాపిక, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాజా సింగ్ తెలంగాణ సంస్కృతికి బోనాల పండుగ ప్రతీక అని పేర్కొన్నారు. సోమ విజయ్ కుమార్ ముదిరాజ్ తనను సన్మానించిన రాజా సింగ్, తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షుడు డా.రాజ్ నారాయణ ముదిరాజ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టిసిసి రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షుడు కె.రవీందర్, కోఆర్డినేటర్లు జి.వేణుగోపాల్, బిచ్చుకారి సూర్య, మహేష్, సాయిరాం,



జగదీష్ చారి, హర్ష యాదవ్ పాల్గొన్నారు

# ఉద్యోగుల ఉత్తమ సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయి

### జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి నుషిత ఉద్యోగ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల జిల్లా 31 (విజన్ ఆంధ్ర బ్యూరో)జిల్లా అభివృద్ధిలో ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి నుషిత తన వంతుగా కృషి చేశారని, ఉద్యోగ విరమణ చేసినప్పటికీ ఉద్యోగుల ఉత్తమ సేవలే ఎప్పటికీ గుర్తుండిపోతాయని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, జిల్లా సంక్షేమ శాఖ అధికారి నుషిత ఉద్యోగ విరమణ ఆత్మీయ అభినందన సన్మాన కార్యక్రమాన్ని శుక్రవారం ఐడిఓసి సమావేశపు మందిరంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మైనారిటీ సంక్షేమ శాఖ ఇన్చార్జి అధికారిగా కూడా తన సేవలందించారని కొనియాడారు. శేష జీవితం ఆరోగ్యంగా, ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అధికార యంత్రాంగం తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నుషిత దంపతులను కలెక్టర్ శాలువా, జ్ఞాపిక, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కుటుంబ సభ్యులు, సహోద్యోగులు, బంధుమిత్రులు పెద్ద ఎత్తున హాజరై జ్ఞాపికలను అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, పరిశ్రమల శాఖ మేనేజర్ రామలింగేశ్వర గౌడ్, సర్వే ఏడి నూకరాజు, బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ బాషా, డిపిఓ శ్రీకాంత్, డిఐఈఓ హృదయ రాజ్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నాసా కు ప్రతిభ సాధించిన శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులను సన్మానించిన

### ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

గద్వాల జూలై 31 (విజన్ ఆంధ్ర బ్యూరో)జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి శుక్రవారం శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు నాసా గద్వాల్ శాఖ కు జాతీయ స్థాయిలో ద్వితీయ బహుమతి సాధించిన విద్యార్థులను నేహా,సుమన శ్రీ,సుహాస్,గౌతమ్,సహస్ర, మోహన్, నిహాల్,ఫర్హాన్,కౌశిక్,వినయ్,నితిన్,నితేష్ లను శాలువా కప్పి ఘనంగా సత్కరించి అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూవిద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించాలి,పుస్తకాలతో పాటు ఇలాంటి నాసా వంటి వాటిలో కూడా నైపుణ్యత పొంది ఉండాలని, భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉండి సమాజానికి సేవ చేయాలని తెలిపారు. మీ తల్లిదండ్రులకు మీ పాఠశాలకు గద్వాల ప్రాంతానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడ్, మాజీ ఎంపీపీ విజయ్, జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి,



బండ్ల రాజశేఖర్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కౌన్సిలర్ బాబర్, మాజీ కౌన్సిలర్ మురళి, నాయకులు ప్రభాకర్ గౌడ్, కిరణ్ నారాయణరెడ్డి, గద్వాల్ శాఖ ప్రిన్సిపాల్ విజయరత్నం, మధు, నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి వద్ద గోదావరి ఉగ్రరూపం భారీగా వచ్చి చేరుతున్న వరదనీరు

భద్రాద్రి కొత్తగూడెం,జూలై31: భద్రాచలం వద్ద గోదావరి ఉగ్రరూపం దాల్చింది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో గోదావరిలోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. శుక్రవారం ఉదయం భద్రాచలం వద్ద గోదావరి నీటి మట్టం 44 అడుగులకు చేరింది. 9,74,666 క్యూసెక్కుల నీటి ప్రవాహం కొనసాగుతోంది. దీంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. గోదావరి నీటిమట్టం పెరగడంతో కల్యాణకట్ట, స్నాన ఘట్టాలు పూర్తిగా వరద నీటిలో మునిగిపోయాయి. వరద ప్రవాహం కొనసాగుతుండటంతో రాబోయే గంటల్లో నీటిమట్టం మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికార వర్గాలు సూచించాయి. గోదావరి నీటి మట్టం అంతకంతకూ పెరుగుతుండటంతో జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. అవసరమైతే లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు రెవెన్యూ, విపత్తు నిర్వహణ అధికారులు సిద్ధంగా ఉన్నారు. ప్రజలు ఎవరూ కూడా గోదావరి వైపుకు వెళ్లొద్దని అధికారులు హెచ్చరించారు

# జూరాలకు భారీగా వరద నీరు.. 24 గేట్ల ద్వారా నీటి విడుదల

### ప్రజల భద్రతే పోలీసుల ప్రథమ కర్తవ్యం
### జూరాల ప్రాజెక్ట్‌ను పరిశీలించిన జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు

గద్వాల జూలై 31 (విజన్ ఆంధ్ర బ్యూరో)వర్షాలు, వరదల నేపథ్యంలో ఎలాంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ శాఖ అన్ని ముందస్తు చర్యలు చేపడుతోందని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు, ఐపీఎస్ తెలిపారు. శుక్రవారం జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు, అదనపు ఎస్పీ కె. శంకర్, గద్వాల డీఎస్పీ వై. మొగిలయ్యతో కలిసి జూరాల ప్రాజెక్ట్‌ను సందర్శించారు. కృష్ణా నదికి కర్ణాటక రాష్ట్రం నుంచి వస్తున్న వరద ప్రవాహాన్ని, ప్రాజెక్ట్‌లోని నీటి పరిస్థితిని పరిశీలించారు.



ఈ సందర్భంగా ప్రాజెక్ట్ డిపార్ట్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేశ్వరరావు ప్రస్తుత వరద ప్రవాహం, ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లో, ఎత్తిన గేట్లు, భవిష్యత్‌లో ఏర్పడే పరిస్థితులపై ఎస్పీకి వివరించారు. ప్రస్తుతం జూరాల ప్రాజెక్ట్‌కు సుమారు 1,30,000 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా, 1,15,515 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రాజెక్ట్‌లో 64 గేట్ల ఉండగా, ప్రస్తుతం 24 గేట్లను ఎత్తి నీటిని విడుదల చేస్తునట్లు వివరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, కృష్ణా నదికి వచ్చే వరదలు, భారీ వర్షాల కారణంగా ఎలాంటి విపత్తు ఎదురైనా పోలీస్ శాఖ తక్షణమే స్పందించి ప్రజలను రక్షించేందుకు సిద్ధంగా ఉందన్నారు. కర్ణాటక నుంచి వరద ప్రవాహం మరింత పెరిగిన పక్షంలో జిల్లాలోని ఆరు గ్రామాలు ప్రభావితమయ్యే అవకాశం ఉన్నందున, ఆయా గ్రామాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులకు సూచించారు. వరదలు, భారీ వర్షాల సమయంలో ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. అవసరమైన సందర్భాల్లో ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు, ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపార్ట్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేశ్వరరావు, అదనపు ఎస్పీ కె. శంకర్, గద్వాల డీఎస్పీ వై. మొగిలయ్య, ఏఈలు సుదర్శన్, సిద్దయ్య, కిషోర్ కుమార్, గద్వాల రూరల్ ఎస్ఐ సీహెచ్. శ్రీకాంత్, ధరూర్ ఎస్ఐ నందికర్ తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### -ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతిబింబించేలా శకటాలు, స్టాల్స్ ఉండాలి
### - జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

హనుమకొండ బ్యూరోచీఫ్ జూలై 31(విజన్ ఆంధ్ర)రానున్న ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో ఆగస్టు 15న నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు సమన్వయ సమావేశంలో కలెక్టర్ ఏర్పాట్లపై శాఖలవారీగా సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహణ ఏర్పాట్లపై ప్రతి శాఖకు అప్పగించిన బాధ్యతలను నిర్దేశిత గడువులో పూర్తి చేసి ఎలాంటి లోపాలకు తావులేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. వేడుకల ప్రాంగణంలో ప్రజాప్రతినిధులు, స్వాతంత్ర్య సమరయోధులు, విశిష్ట అతిథులు, అధికారులు, ప్యార్థులు, ప్రజలు




సౌకర్యవంతంగా పాల్గొనేలా కూర్చోవడానికి తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. వేదిక, జాతీయ పతాకావిష్కరణ, పరేడ్, సాంస్కృతిక కార్యక్రమాలు, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, అత్యవసర వైద్య సేవలు, అగ్నిమాపక భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాల్లో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేసేలా వివిధ శాఖల ఆధ్వర్యంలో ఆకర్షణీయమైన ప్రదర్శన శకటాలు (టేబ్లోలు), అవగాహన స్టాల్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి శాఖ తమ విభాగం అమలు చేస్తున్న వినూత్న కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల ఫలితాలు ప్రతిబింబించేలా శకటాలు, ప్రదర్శనలు రూపొందించాలని తెలిపారు. అలాగే ఉత్తమ ప్రదర్శనలు, వినూత్న శకటాలు, ఆకర్షణీయమైన స్టాల్స్ ద్వారా ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు సమర్థవంతంగా తెలియజేసేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. వేడుకల నిర్వహణలో పాల్గొనే ప్రతి శాఖ అధికారి తమ బాధ్యతలను పూర్తి నిబద్ధతతో నిర్వర్తించి స్వాతంత్ర్య దినోత్సవాన్ని జిల్లాకు ఆదర్శంగా నిలిచేలా విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వెంకన్న, జిల్లా అదనపు కలెక్టర్ రవి, ఇన్చార్జి అదనపు కలెక్టర్ శేషాద్రి, ట్రైనీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రోహిత్ నేత, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్, హనుమకొండ ఆర్డిఓ వెంకటేష్, డిఆర్డిఓ మేన శ్రీను, సిపిఓ సత్యనారాయణ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జీపీడీపీ పటిష్ట ప్రణాళికలను రూపొందించాలి

### -శాఖల కార్యాచరణ ప్రణాళికలను సమర్పించి సమన్వయంతో పనిచేయాలి
### -కలెక్టర్ చాహత్ బాజ్ పాయి




హనుమకొండ బ్యూరో ఛీఫ్ జూలై 31(విజన్ ఆంధ్ర)2026-27 ఆర్థిక సంవత్సరానికి గ్రామ, మండల, జిల్లా పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు సమగ్రంగా పటిష్ట ప్రణాళికలను రూపొందించి నిర్ణీత గడువులోగా సమర్పించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ ప్రణాళికల రూపకల్పనపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. సర్వ శిక్షా అభియాన్, వ్యవసాయ, సంక్షేమ, వైద్యారోగ్య, విద్యుత్, గ్రామీణాభివృద్ధి (డీఆర్డీఓ), మత్స్య, అటవీ, పౌర సరఫరాలు, పశుసంవర్ధక, మిషన్ భగీరథ, పంచాయతీరాజ్, విద్య, రెవెన్యూ తదితర శాఖలు తమ 2026-27 కార్యాచరణ ప్రణాళికలు, అమలులో ఉన్న పథకాలు, ప్రతిపాదిత పనులు, అందుబాటులో ఉన్న వనరులు, లబ్ధిదారుల వివరాలు, నిధుల వినియోగం తదితర సమాచారాన్ని సమగ్రంగా సిద్ధం చేసి జీపీడీపీ ప్రణాళికల్లో పొందుపరచాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. అన్ని శాఖల జిల్లా, మండల, గ్రామ స్థాయి అధికారులు గ్రామసభలు, మండల స్థాయి సమావేశాల్లో తప్పనిసరిగా పాల్గొని ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాలని, శాఖల మధ్య సమన్వయంతో గ్రామాభివృద్ధికి ఉపయోగపడే కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ శేషాద్రి, డీఆర్వో శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి డాక్టర్.జి. వెంకటనారాయణ



గద్వాల జూలై 31 (విజన్ ఆంధ్ర బ్యూరో)జోగులాంబ గద్వాల జిల్లాలో గత మూడు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జిల్లా లోని పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలని, చెట్ల కింద విద్యుత్ స్తంభాలకి ఆవులు, ఎద్దులు,పాడి పశువులను కట్టేయవద్దని , విద్యుత్తు షాక్, పిడుగులు పడే ప్రమాదాలు ఉన్నందున పాడిరైతులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి. డాక్టర్.జి. వెంకటనారాయణ అన్నారు. పశుసంపదపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అలాగే వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున పశువైద్య సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. రైతులు తమ పశు సంపద గాని జీవాలకు గాని ఎలాంటి అనారోగ్య స్థితిని చూసిన వెంటనే పశు వైద్య సిబ్బందిని సంప్రదించాలని ఈ ప్రకటనలో తెలియపరుస్తూ ప్రతి ఒక్క రైతు తగిన జాగ్రత్తలు పాటించడం అత్యంత అవసరం అని తెలియజేశారు.

# ఊరపండుగ ఏర్పాట్లపై పోలీస్ కమీషనర్ క్షేత్రస్థాయి పర్యటన

నిజామాబాద్ జులై31:(విజన్ ఆంధ్ర)నిజామాబాద్ నగరంలో ఆదివారం నిర్వహించనున్న ఇందూరు నగర ఊరపండుగ నేపథ్యంలో గౌరవనీయులు నిజామాబాదు పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య, ఐ.పి.యస్., శుక్రవారం ప్రత్యేకంగా క్షేత్రస్థాయిలో పర్యటించి ఏర్పాట్లను సమీక్షించారు. ముందుగా నగరంలోని ఊరపండుగలో ప్రతిష్ఠించనున్న అమ్మవార్ల విగ్రహాల తయారు చేస్తున్న ప్రాంతాలను , రహదారులను ఆయన పరిశీలించారు. కళాకారులతో మాట్లాడి విగ్రహాల తయారీ పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం అక్కడి నుంచి ఊరపండుగ శోభాయాత్ర నిర్వహించే మార్గాన్ని పరిశీలిస్తూ భద్రత , ట్రాఫిక్ నియంత్రణ , బారికేడింగ్ , ప్రజల రాకపోకల ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. తదనంతరం సిర్నపల్లి గడికి చేరుకుని అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వసమాజ సమితి సభ్యులతో సమావేశమై ఊరపండుగ నిర్వహణ , భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలు , శాంతిభద్రతల అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఊరపండుగను ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని పోలీస్ కమీషనర్ సూచించారు. ఈ పర్యటనలో నిజామాబాదు ఏసీపీ శ్రీ ప్రకాశ్ యాదవ్ , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీ శ్రీధర్ రెడ్డి , శ్రీ మలేష్ , నిజామాబాద్ టౌన్ సిఐ శ్రీ శ్రీనివాసరాజ్ , టౌన్ 1 ఎస్.హెచ్.ఓ శ్రీ రఘుపతి , రూరల్ ఎస్ హెచ్ ఓ శ్రీ శ్రీనివాస్ , టౌన్ 4 ఎస్ హెచ్ ఓ శ్రీ సతీష్ , టూ టౌన్ ఎస్ఐ శ్రీ యాదగిరి గౌడ్ , సర్వ సమాజ్ కన్వీనర్ శ్రీ రామర్థి గంగాధర్ , కార్యదర్శి శ్రీ బంటు రాజేశ్వర్ సభ్యులు మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఓ గొప్ప నాయకుడిని కోల్పోయాం

### మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ నివాళి

వరంగల్,జూలై31 మాజీ ఎమ్మెల్యేపెద్ది సుదర్శన్ రెడ్డితో తెలంగాణ సమాజం గొప్ప ప్రజా నాయకుడిని కోల్పోయిందని మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ అన్నారు. సుదర్శన్ రెడ్డి మరణం పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ ఉద్యమంలో ముందుండి పోరాడిన గొప్ప నాయకుడు అని, ఉద్యమ స్ఫూర్తిని గ్రామీణ స్థాయి వరకు తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి విశేష కృషి చేశాడన్నారు. ప్రజల కోసం, తెలంగాణ కోసం ఆయన చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు.

అనారోగ్యంతో ఆయన మరణించడం అత్యంత బాధాకరమని పేర్కొంటూ, తనతో ఉన్న సుదీర్ఘ రాజకీయ అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన పోషించిన పాత్రను ఎన్నటికీ మరువలేమన్నారు. ప్రజా జీవితంలో నిబద్ధత, నిరాడంబరత, ఉద్యమ పట్ల అంకితభావంతో పనిచేసిన పెద్ది సుదర్శన్ రెడ్డి సేవలు భావితరాలకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.

# బిల్ఓ,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తల కృషితోనే 100 శాతం పూర్తి

### రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్ అహ్మద్

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జులై 31.(విజన్ ఆంధ్ర) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మహేష్ గౌడ్, మీనాక్షి నటరాజన్ ఇచ్చిన పిలుపుమేరకు ఆదిలాబాద్ పార్లమెంట్ స్థాన పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటిస్తూ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియ దాదాపు 100 శాతం పూర్తయిందని ఆదిలాబాద్ పార్లమెంట్ ఎస్ఐఆర్ కో-ఆర్డినేటర్ ఆరెపల్లి మోహన్, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ రియాజ్ అహ్మద్ తెలిపారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. సమావేశంలో ఎమ్మెల్సీ దండే విట్టల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ కుమార్,మార్కెట్ కమిటీ చెర్మెన్ ఇరుకుల్లా మంగ, ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్యాం నాయక్, మాజీ డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆత్రం సుగుణక్క మాట్లాడుతూ.. రాష్ట్రంలో అర్హులైన ఒక్క పౌరుడైనా ఓటు హక్కు కోల్పోకూడదన్నదే ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లక్ష్యమని తెలిపారు. ఆ సంకల్పంతోనే రాష్ట్ర నాయకులను జిల్లాలకు పంపించి ఎస్ఐఆర్ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని, ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తోందన్నారు. బూత్ స్థాయిలో బి.ఎల్.ఏలు, నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అవగాహన కల్పిస్తూ, అర్హులైన ఓటర్ల వివరాలను నమోదు



చేయించేందుకు కృషి చేశారని తెలిపారు. ఇంకా ఎవరికైనా ఓటరు జాబితాకు సంబంధించి సమస్యలు ఉంటే వెంటనే కాంగ్రెస్ నాయకులను లేదా బి.ఎల్.ఏలను సంప్రదించాలని సూచించారు. రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ.. గతంలోనూ ఎస్ఐఆర్ ప్రక్రియలు జరిగినప్పటికీ, ఈసారి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ వైఖరి కారణంగానే కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక దృష్టి సారించిందని విమర్శించారు. ఎస్ఐఆర్ పేరుతో బీజేపీ వ్యతిరేక ఓట్లను తొలగించే ప్రయత్నం జరుగుతోందని, గతంలో నాలుగు రాష్ట్రాల్లో చోటుచేసుకున్న పరిణామాలే ఇందుకు నిదర్శనమని అన్నారు. అందుకే తెలంగాణలో ప్రతి అర్హుడి ఓటు హక్కును కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ ఈ ప్రక్రియను ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందని తెలిపారు. ఆరెపల్లి మోహన్ మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ ప్రక్రియలో కాంగ్రెస్ బి.ఎల్.ఏలు మరింత బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. చిరునామా మారిన వారు, గుర్తించలేని ఓటర్ల వివరాలను పరిశీలించి అర్హుల ఓటు హక్కు సురక్షితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో దాదాపు 100 శాతం ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. ఈ విజయానికి కృషి చేసిన బి.ఎల్.ఏలు, పోలింగ్ బూత్ అబ్జర్వర్లు, నియోజకవర్గ కో-ఆర్డినేటర్లు, నాయకులు, కార్యకర్తలను అభినందించారు. ప్రక్రియ పూర్తయినప్పటికీ బాధ్యత ముగియలేదని, ఇకపై 'షిఫ్టెడ్' ఓట్ల వివరాలను పరిశీలించి అర్హులైన ప్రతి ఓటరు హక్కు పరిరక్షణ కోసం మరింత అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండేవిటల్ మాట్లాడుతూ.... ఆసిఫాబాద్ జిల్లా తో పాటు సిర్పూర్ నియోజకవర్గంలో 90 శాతం ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పూర్తయిందని దానికి సహకరించిన మున్సిపాలిటీ వార్డ్ ఆఫీసర్లు చైర్మన్లు వార్డు కౌన్సిలర్లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు 100% పూర్తి చేయడానికి ఇంకా రెండు రోజులు గడువు ఉండడంతో ప్రతి ఇంటికి వెళ్లి ఎస్ ఐ ఆర్ ఫామ్ నమోదు అయిందా లేదా అనేది తెలుసుకునే బాధ్యత కార్యకర్తలపై ఉందని అన్నారు ప్రతి ఓటరు యొక్క ధ్రువీకరణ కచ్చితంగా చేయాలని తెలిపారు....ఈ సమావేశంలో ఆసిఫాబాద్,జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ లు ఇరుకుల మంగ, కూడ్మేత విశ్వనాథ్,డీసీసీ ఉపాధ్యక్షులు భీమ్ రావ్,డీసీసీ ప్రధాన కార్యదర్శిలు గాదెవేణి మల్లేష్, ఆసిఫాబాద్ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ అబ్దుల్లా ,కాంగ్రెస్ ఆసిఫాబాద్ పట్టణ అధ్యక్షులు ఇమ్రాన్,ఆసిఫాబాద్, రెబ్బన, జైనూర్, కెరమెరి, వాంకిడి, మండల్ అధ్యక్షులు రాపర్తి మురళి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సర్పంచ్లు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు,మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు,తదితరులు పాల్గొన్నారు.

# డిజిటలైజేషన్ ప్రక్రియ త్వరగా పూర్తి అయ్యేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలి

## కాళేశ్వరం వద్ద గోదావరి ఉధృతి

కాళేశ్వరం,జూలై31:ఎగువ ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో కాళేశ్వరం వద్ద గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తోంది. శుక్రవారం ఉదయం 9:00 గంటలకు సీడబ్ల్యూసీ కాళేశ్వరం స్టేషన్ వద్ద గోదావరి నీటిమట్టం 11.50 మీటర్లకు చేరింది. ప్రస్తుతం ప్రాంతంలో వాతావరణం మేఘావృతంగా ఉంది. మేడిగడ్డలోని లక్ష్మీ బ్యారేజ్ వద్ద నీటిమట్టం 96.40 మీటర్లు నమోదైంది. బ్యారేజ్ వద్ద మొత్తం 8,35,800 క్యూసెక్కుల వరద ప్రవాహం ఇన్ఎ÷-లో, అవుట్ఎ÷-లోగా కొనసాగుతుండగా, వరద నీటిని దిగువకు విడుదల చేసేందుకు 85 గేట్లను పూర్తిగా ఎత్తి ఉంచారు. ప్రస్తుతం గోదావరి నది బ్యారేజ్ వద్ద ఫ్రీ ఎ÷-లో పరిస్థితిలో ప్రవహిస్తోంది. కాళేశ్వరం వద్ద హెచ్చరిక స్థాయి 12.210 మీటర్లు, ప్రమాద స్థాయి 13.460 మీటర్లుగా ఉండటంతో అధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నది వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

## జిల్లా కలెక్టర్ కె.హరిత

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 31,( విజన్ ఆంధ్ర)ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ త్వరగా పూర్తి అయ్యే విధంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో , జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణు, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా



జిల్లాలో ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ 100 శాతం పూర్తి చేయడంలో రాజకీయ పార్టీలు తమ సహకారం అందించాలని తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో 90 శాతం డిజిటలైజ్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని, గ్రామీణ ప్రాంతాలలో ప్రక్రియ వేగవంతంగా జరుగుతుందని, పట్టణ ప్రాంతాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించి పూరించిన ఎన్యుమరేషన్ ఫారాలను బూత్ స్థాయి అధికారులకు అందే విధంగా చొరవ తీసుకోవాలని తెలిపారు. భారత ఎన్నికల సంఘం ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ గడువును ఆగస్టు 3వ తేదీ వరకు పొడిగించడం జరిగిందని, కానీ ప్రక్రియ ముందే పూర్తి చేసే విధంగా రాజకీయ పార్టీలు కృషి చేయాలని తెలిపారు. ఎ.ఎస్.డి. ఓటర్ల జాబితా, రేషనలైజేషన్ ప్రక్రియ వెంటనే చేపట్టడం జరుగుతుందని, మ్యాపింగ్ కాని వారిని గుర్తించాలని తెలిపారు. రాజకీయ పార్టీల బూత్ స్థాయి ఏజెంట్లు బూత్ స్థాయి అధికారులకు సహకరించి ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ త్వరగా పూర్తి అయ్యేలా కృషి చేయాలని తెలిపారు. అనంతరం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు కలెక్టర్ నీ శాల్వతో సత్కరించారు ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు

# ఆన్‌లైన్ గేమింగ్ పేరుతో మోసం

కామారెడ్డి బ్యూరో జులై 31(విజన్ఆంధ్ర)వాట్సాప్ ద్వారా ఆన్‌లైన్ గేమింగ్ లింక్‌లు పంపి పెట్టుబడుల పేరుతో మోసం చేసిన ఇద్దరు వ్యక్తులను పోలీసులు కటకటాల వెనక్కి పంపారు. వాట్సాప్ ద్వారా ఆన్‌లైన్ గేమింగ్ లింక్‌లు పంపి పెట్టుబడుల పేరుతో ఇద్దరు వ్యక్తులు మోసం చేశారు. వీరి మోసాన్ని పసిగట్టిన పోలీసులు వారిని కటకటాల వెనక్కి పంపారు. వాట్సమ్ ద్వారా ఆన్‌లైన్ గేమింగ్ లింక్‌లు..ఎస్పీ రాజేష్ చంద్ర గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో కేసు వివరాలు వెల్లడించారు. వాట్సాప్ ద్వారా ఆన్‌లైన్ గేమింగ్ లింకులు పంపి అమాయకుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారనే సమాచారంతో రామారెడ్డి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్ ఆధ్వర్యంలో కామారెడ్డి రూరల్ సీఐ శ్రీధర్, సీసీఎస్ సీఐ రామన్, రామారెడ్డి ఎస్సై మురళి నేతృత్వంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి సాంకేతిక ఆధారాలతో దర్యాప్తు చేశాయి. దర్యాప్తులో భాగంగా కామారెడ్డి బస్టాండ్ వద్ద విశాఖపట్నం వెళ్లేందుకు ప్రయత్నిస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకుని విచారించగా అసలు విషయం బయటపడింది. ప్రధాన నిందితుడు భూక్య నవీన్ అలియాస్ నరేష్ విదేశాల్లోని ఒక ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తున్న సమయంలో http://Future9.com అనే ఆన్‌లైన్ గేమింగ్ వెబ్‌సైట్‌కు సంబంధించిన వివరాలు, మొబైల్ నంబర్ల




డేటాను సేకరించాడు. భారత్‌కు తిరిగి వచ్చిన తర్వాత సహ నిందితుడు భూక్య ప్రవీణ్‌తో కలిసి వాట్సాప్ ద్వారా పలువురికి గేమింగ్ లింకులు పంపి పెట్టుబడి పెడితే రెట్టింపు లాభాలు వస్తాయని నమ్మించారు. బాధితులకు యూజర్ ఐడీలు సృష్టించి వెబ్‌సైట్‌లో డబ్బు జమ చేసేలా ప్రోత్సహించేవారు. నేరుగా చెల్లింపులు జరగని చోట తమ యూపీఐ క్యూఆర్ కోడ్ ద్వారా నగదు తీసుకుని ఆ తర్వాత వెబ్‌సైట్‌లో జమ చేసేవారు. దీనికి గాను వారికి 5 శాతం కమిషన్ వచ్చేదని విచారణలో తేలింది. ఈ వెబ్‌సైట్ ద్వారా దేశవ్యాప్తంగా పలువురు మోసపోయినట్లు ప్రాథమికంగా గుర్తించామని ఎస్పీ చెప్పారు. అరెస్టయిన వారిలో రామారెడ్డి మండలానికి చెందిన భూక్య నవీన్ అలియాస్ నరేష్, భూక్య ప్రవీణ్ ఉన్నారు. వారి వద్ద నుంచి రూ.15 వేల నగదు, ఒక హెచ్‌పీ ల్యాప్‌టాప్, నాలుగు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఇతర రాష్ట్రానికి చెందిన నిందితుడు..ఈ కేసులో ఇతర రాష్ట్రానికి చెందిన మరో నిందితుడు పరారీలో ఉన్నాడని అతడి కోసం గాలింపు కొనసాగుతోందని ఎస్పీ తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన కామారెడ్డి రూరల్ సీఐ శ్రీధర్, సీసీఎస్ సీఐ రామన్, రామారెడ్డి ఎస్సై మురళి, సైబర్ క్రైమ్ ఎస్సై నరేష్, సిబ్బందిని ఎస్పీ అభినందించారు. ఆన్‌లైన్ గేమింగ్, పెట్టుబడులు, ట్రేడింగ్, పార్ట్‌టైమ్ ఉద్యోగాలు, క్యాష్‌బ్యాక్, రెట్టింపు లాభాల పేరుతో సోషల్ మీడియా, వాట్సాప్, టెలిగ్రామ్‌లో వచ్చే గుర్తు తెలియని లింకులను ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మవద్దని కోరారు. తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు వస్తాయని చెప్పే యాప్‌లు, వెబ్‌సైట్లు, వ్యక్తుల మాటలు నమ్మి డబ్బు పంపితే ఆర్థిక మోసాలకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. ఏదైనా వెబ్‌సైట్ లేదా యాప్‌లో పెట్టుబడి పెట్టే ముందు దాని విశ్వసనీయతను నిర్ధారించుకోవాలని సూచించారు. ఒకవేళ ఆన్‌లైన్ మోసానికి గురైతే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కు ఫోన్ చేయాలని లేదా http://www.cybercrime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని, అలాగే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే బాధితులు కోల్పోయిన నగదును హోల్డ్ పెట్టి రికవరీ చేసే అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు.

## ఎక్సైజ్ కానిస్టేబుల్ సస్పెండ్



కామారెడ్డి బ్యూరో జులై 31(విజన్ఆంధ్ర)రహదారిపై వెళ్తున్న వాహనాలను నిలిపివేసి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఎక్సైజ్ కానిస్టేబుల్ పై సస్పెన్షన్ వేటు రహదారిపై వెళ్తున్న వాహనాలను నిలిపివేసి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఎక్సైజ్ కానిస్టేబుల్ పై సస్పెన్షన్ వేటు పడింది. ఈ మేరకు జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ముకుంద రెడ్డి శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. మద్నూర్ పరిధిలోని సలాబత్ పూర్..ఈనెల 30న మద్నూర్ పరిధిలోని సలాబత్ పూర్ అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద ఎక్సైజ్ కానిస్టేబుల్ సుధాకర్ రెడ్డి విధుల్లో ఉన్నాడు. అయితే ఆయన మరొక ప్రైవేట్ వ్యక్తితో కలిసి వచ్చిపోయే వాహనాలను నిలిపి డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. సదరు కానిస్టేబుల్ వసూళ్లకు పాల్పడుతున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ముకుంద రెడ్డి స్పందించారు. ఘటనపై విచారణ జరిపి అతన్ని సస్పెండ్ చేయాలని కరీంనగర్ నోడల్ కార్యాలయానికి నివేదిక పంపించారు. శుక్రవారం కానిస్టేబుల్ సుధాకర్ రెడ్డిని సస్పెండ్ చేస్తూ కరీంనగర్ నోడల్ అధికారి ఉత్తర్వులు జారీ చేసినట్లు ముకుంద రెడ్డి తెలిపారు. సంబంధిత ఉత్తర్వులు కానిస్టేబుల్ సుధాకర్ రెడ్డికి అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు

## థర్మల్ కేంద్రాలకు బొగ్గు సరఫరాలో అంతరాయం ఉండొద్దు
### రోజుకు 2832 రేకులు తరలించాలి
### సింగరేణి సీఎండీ




కొత్తగూడెం బ్యూరో, ఆగస్టు 01(విజన్ ఆంధ్ర)రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సీఎండీ డా. బుద్ధప్రకాశ్ జ్యోతి అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లను ఆదేశించారు. రోజుకు కనీసం 28 నుంచి 32 రేకుల ద్వారా నాణ్యమైన బొగ్గు థర్మల్ కేంద్రాలకు రవాణా చేయాలని సూచించారు. హైదరాబాద్‌లోని సింగరేణి భవన్ నుంచి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని ఏరియాల జీఎంలతో బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓవర్‌బర్డెన్ తొలగింపు, నాణ్యత తదితర అంశాలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్షాకాలం కారణంగా ఓపెన్‌కాస్ట్ గనుల ఉత్పత్తిపై కొంత ప్రభావం పడుతున్నప్పటికీ, ముందస్తు ప్రణాళికతో నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాలను తప్పకుండా సాధించాలని సూచించారు. అదే సమయంలో భూగర్భ గనుల్లో ఉత్పత్తిని పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని ఆదేశించారు. రాష్ట్ర విద్యుత్ అవసరాలకు ప్రాధాన్యం ఇస్తూ ప్రస్తుతం థర్మల్ విద్యుత్ కేంద్రాలకు మొత్తం బొగ్గు సరఫరాలో 75 నుంచి 80 శాతం అందిస్తున్నట్లు సీఎండీ తెలిపారు. గోదావరి పరివాహక ప్రాంతాల్లో వరద ముప్పు ఉన్న నేపథ్యంలో స్థానిక ప్రభుత్వ యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ సింగరేణి రెస్క్యూ బృందాలు, ఇతర విభాగాల అధికారులు ఎప్పటికప్పుడు సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. అలాగే, అన్ని ఓపెన్‌కాస్ట్ గనుల్లో ఉత్పత్తి లక్ష్యాల సాధనపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఈ ఆర్థిక సంవత్సర లక్ష్యాలను పూర్తి చేయడంతో పాటు భవిష్యత్తులో 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి మరియు 500 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓవర్‌బర్డెన్ తొలగింపు లక్ష్యాలను చేరుకునేందుకు కొత్త గనులకు అవసరమైన అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు ఎల్.వి. సూర్యనారాయణ (ఆపరేషన్స్), కె. వెంకటేశ్వర్లు (పీ అండ్ పీ), గౌతమ్ పోట్రు (పర్సనల్ & ఫైనాన్స్), ఎం. తిరుమలరావు (ఈ&ఎం), ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్‌మెంట్) బి. వెంకన్న, జీఎం (కోఆర్డినేషన్ & మార్కెటింగ్) టి. శ్రీనివాస్, అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు, కార్పొరేట్ విభాగాల జనరల్ మేనేజర్లు, శాఖాధిపతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెరుగైన వసతి కల్పించేందుకు చర్యలు
### జిల్లా కలెక్టర్ కె.హరిత

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 31,( విజన్ ఆంధ్ర)సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. శుక్రవారం జిల్లాలోని వాంకిడి మండల కేంద్రంలో ఒకే భవనంలో కొనసాగుతున్న ఎస్.సి., బి.సి. వసతి గృహాలను ఆకస్మికంగా సందర్శించి స్టోర్ రూమ్, వంటగది, విద్యార్థులు నివసిస్తున్న గదులు, స్నానపు గదులు, మరుగుదొడ్లు, ఇతర పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించి విద్యార్థులకు కల్పిస్తున్న వసతి, ఆహార ఏర్పాట్లు, పరిశుభ్రత, భద్రతా ప్రమాణాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వంటగది, స్లాబ్ ఉన్న గదులలో వర్షపు నీరు చేరుతున్న విషయాన్ని గమనించిన వెంటనే తగిన చర్యలు చేపట్టి వర్షపు నీరు లోపలికి రాకుండా అవసరమైన మరమ్మతులు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరిశుభ్రమైన, సురక్షితమైన వాతావరణాన్ని కల్పించాలని తెలిపారు. ఒకే భవనంలో 2 వసతి గృహాలు కొనసాగడం వలన విద్యార్థులకు ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో గ్రామంలో అనువైన అద్దె భవనాన్ని గుర్తించి బి. సి. వసతి గృహాన్ని అక్కడికి తరలించేలా వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా విశాలమైన గదులు, త్రాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్య సౌకర్యాలు ఉన్న



భవనాన్ని ఎంపిక చేయాలని సూచించారు. విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని, ఈ క్రమంలో ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ పసతి గుహలలో చదువుతున్న విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం ఉన్న భవనం విద్యార్థుల అవసరాలకు పూర్తిస్థాయిలో అనుకూలంగా లేని నేపథ్యంలో ఎస్.సి., బి.సి. వసతి గృహాలకు ప్రత్యేకంగా నూతన భవనాల నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వానికి సమగ్ర ప్రతిపాదనలు పంపిస్తామని తెలిపారు. విద్యార్థుల విద్యాభ్యాసానికి ఎలాంటి ఆటంకం కలగకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని, వసతి గృహాల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప తహసీల్దార్ రామ్‌లాల్, బి.సి. వసతి గృహ సంక్షేమ అధికారి మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నారాయణ లొ క్యాబినెట్ ఇన్వాలేషన్ కార్యక్రమం

**-ముఖ్య అతిథిగా ఏసిపి పి నరసింహారావు**

**విద్యార్థులు ఓటు హక్కు పట్ల అవగాహన కలిగి ఉండాలి.. డి జిఎం రిజ్వాన ఇమ్రాన్**


**-ఆకర్షణగా నిలిచిన మార్చ్ ఫాస్ట్ విన్యాసం ఏసిపి నరసింహారావు**



హన్మకొండ జిల్లా బ్యూరో ఛీఫ్ జూలై 31(విజన్ ఆంధ్ర)కార్పొరేట్ విద్య వ్యవస్థ నారాయణ లో ఘనంగా ఇన్వాలేషన్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హనుమకొండ జిల్లా పి నరసింహారావు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్( ఎసిపి), అదేవిధంగా డిప్యూటీ జనరల్ మేనేజర్ రిజ్వానా ఇమ్రాన్, నగరంలో నక్కలగుట్ట సమీపంలో ఉన్న నారాయణ స్కూలుకు హాజరయ్యారని ప్రిన్సిపాల్ రాజశేఖర్ ప్రకటనలు తెలిపారు, ఈ సందర్భంగా ఏసీపీ,పి నరసింహారావు మాట్లాడుతూ... విద్యార్థులు విద్యతోపాటు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని, విద్యార్థులకు సూచించారు, నేటి బాలలే రేపటి పౌరులు అనే నినాదాన్ని నిజం చేయాలన్నారు, ప్రతి విద్యార్థి విద్య లొ ఉన్నత స్థాయిలో ఎదిగి.. తల్లిదండ్రుల ఆశయాన్ని నెరవేర్చాలన్నారు ప్రతి విద్యార్థి ఒక లక్ష్యం ఏర్పరచుకొని విద్యాభ్యాసించాలన్నారు, ఈ సందర్భంగా నారాయణ విద్యాసంస్థల వరంగల్ జోనల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ రిజ్వాన ఇమ్రాన్ మాట్లాడుతూ.... ప్రతి విద్యార్థి సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలని, సమాజానికి ఆదర్శప్రాయంగా ఎదగాలని హితావు పలికారు రాజ్యాంగం పట్ల ఓటు హక్కు వినియోగం పట్ల ప్రతి విద్యార్థి అవగాహన కల్పించుకోవాలన్నారు అనంతరం క్యాబినెట్ ఎన్నికల విజయం సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు బ్యాడ్జిలు ధరింపజేసి శుభాకాంక్షలు తెలిపారు,ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజశేఖర్, కోఆర్డినేటర్స్, సాయి కృష్ణ,శ్యామల,శిరీష, లక్పతి,ఏవో ఆదిల్, అకాడమిక్ డీన్ వంశీ రమణ చారి,వైస్ ప్రిన్సిపాల్, అనూష,కరుణశ్రీ, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## జీవితానికి సుస్థిరమైన ఆరంభం తల్లిపాలు
### ఆగస్టు 1 నుండి 7 వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవంను నిర్వహించాలి
### డిఎంఎచ్ఓ.డాక్టర్ సంధ్యా కిరణ్మై

గద్వాల జులై 31 (విజన్ ఆంధ్ర బ్యూరో)జోగులాంబ గద్వాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో డిఎంఎచ్ఓ.డాక్టర్.సంధ్యా కిరణ్మై పత్రికా ప్రకటన ద్వారా మాట్లాడుతూ,జిల్లాలో ఆగస్టు 1 నుండి 7 వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవంను నిర్వహించాలని అన్నారు. తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన పెంపొందించడం, తల్లిపాల అందించే పద్ధతులను సంరక్షించడం, ప్రోత్సహించడం, బలోపేతం చేయడం ఈ వారోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. తల్లిపాలు నవజాత శిశువుల ప్రాణరక్షణకు మాత్రమే కాకుండా, వారి సరైన ఎదుగుదల, వ్యాధినిరోధక శక్తి పెంపు, భవిష్యత్తులో అంటువ్యాధులు కాని వ్యాధులు వచ్చే ప్రమాదాన్ని తగ్గించడంలో అత్యంత ప్రభావవంతమైనది, తక్కువ ఖర్చుతో కూడిన ప్రజారోగ్య చర్యగ గుర్తించబడిందని అన్నారు. జీవితానికి సుస్థిరమైన ఆరంభం కోసం తల్లిపాలు ఇప్పటికే ఫలితాలిచ్చిన చర్యలను మరింత బలోపేతం చేద్దాం అని పిలుపునిచ్చారు. ఈ థీమ్ ప్రకారం, శిశువు జన్మించిన గంటలోపు తల్లిపాలను ప్రారంభించడం, మొదటి ఆరు నెలల పాటు కేవలం తల్లిపాలనే ఇవ్వడం వంటి నిరూపితమైన చర్యలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని నొక్కిచెబుతుంది. ప్రతి శిశువుకు జీవితంలో ఉత్తమమైన ప్రారంభాన్ని అందించేందుకు ఇవి అత్యంత కీలకం అని అన్నారు. జిల్లాలోని



అన్ని రకాల ఆరోగ్య కెంద్రాలలో 2026 ఆగస్టు 1 నుండి 7 వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాన్ని ఘనంగ నిర్వహించవలసిందిగ సూచించారు. నిర్వహించిన కార్యక్రమాలపై ఫోటోలు, ఇతర సంబంధిత ఆధారాలతో కూడిన నివేదికను జిల్లా కార్యాలయానికి సమర్పించాలని తెలిపారు. అదేవిధంగ తల్లిపాల వారోత్సవం 2026కు సంబంధించిన సూచనలు, ప్రతిపాదిత కార్యక్రమాలను జిల్లాలోని అన్ని డెలివరీ పాయింట్ల దగ్గర అమలు అయ్యేటట్లు చూడవలసిందిగ జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ అస్గర్ అలీ కోరడమైనదని తెలియజేశారు.

## సిర్పూర్ మండలం వెంకట్రావుపేట వద్ద ప్రాణహిత-పెన్‌గంగా బ్రిడ్జ్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హరిత

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 31.(విజన్ ఆంధ్ర) వాహనాల రాకపోకలపై నిఘా ఉంచాలి, నదీ తీరం వద్ద భద్రతా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కే. హరిత అన్నారు,సిర్పూర్ మండలంలోని వెంకట్రావుపేట వద్దగల ప్రాణహిత - పెన్‌గంగా బ్రిడ్జ్‌ను శుక్రవారం జిల్లా కలెక్టర్ కే. హరిత క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా నదిలోని నీటి ప్రవాహ పరిస్థితిని, బ్రిడ్జ్ వద్ద భద్రతా ఏర్పాట్లను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఎగ్రామస్తుల వినతి & ఆర్చీల తొలగింపుపై ఆరాపర్యటన సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి సందీప్ మార్గంలో లారీ దిగబడి పోయి ఉన్న విషయాన్ని స్థానిక గ్రామస్తులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అలాగే ఓవర్ లోడ్ వాహనాల రాకపోకల వల్ల తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు కలెక్టర్ కు విన్నవించారు. దీనిపై స్పందించిన కలెక్టర్ ఓవర్ లోడ్ వాహనాలను నియంత్రించడానికి వెంకట్రావుపేట్ వద్ద ఏర్పాటు చేసిన ఆర్చ్‌ను ఎవరు తొలగించారని అడిగి తెలుసుకున్నారు. అయితే ఆర్చ్‌ను ఎవరు తొలగించారో తమకు తెలియదని గ్రామస్తులు ఆమెకు వివరించారు.ఎనీటి ప్రవాహంపై తనిఖీ & అధికారులకు ఆదేశాలు:పెన్‌గంగా నీటి ప్రవాహ తీవ్రతను కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. వర్షాల దృష్ట్యా ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తగా గంగా నదీ తీరం వద్ద ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రజలు, స్థానికులు ఎవరూ నది ప్రవాహం వైపు వెళ్లకుండా తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఎఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి సందీప్, తదితర సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## క్వారీ జాతరకు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించిన ఏసీపీ ప్రకాష్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి జులై 31,(విజన్ ఆంధ్ర)ఆదివారం రోజున మంచిర్యాలలోని ఏసిసి క్వారీ దుర్గామాత జాతర మహోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లను ఏసీపీ ప్రకాష్, పట్టణ సీఐ ప్రమోదరావు రావు శుక్రవారం ఆలయ కమిటీ సిబ్బందితో కలిసి పరిశీలించారు. అలాగే జాతరకు సంబంధించిన తగు బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అదేవిధంగా క్వారీ కి వెళ్లే దారిలో గల రాళ్లవాగు బ్రిడ్జి నీ పరిశీలించి, జాతరకు వెళ్లే ప్రజలు కార్మెల్ స్కూల్ నుండి, గ్రీన్ సిటీ జంక్షన్ మీదుగా వయా అండాలమ్మ కాలనీ నుంచి జాతరకు వెళ్లాలని సూచించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలేత్తకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## నర్ంపేటలో భారీగా తరలివచ్చిన జనం రెండు కిలోమేటర్ల మేర ట్రాఫిక్ జామ్

వరంగల్,జూలై31:తెలంగాణ ఉద్యమ నేత, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి తుది వీడ్కోలు పలికేందుకు వేలాదిగా ప్రజలు నర్సంపేటకు తరలివచ్చారు. అభిమాన నాయకుడిని చివరిసారిగా చూసేందుకు జనం పోటెత్తడంతో పట్టణమంతా జనసంద్రంగా మారింది. పెద్ది అంతిమయాత్ర సందర్భంగా ప్రధాన రహదారులపై సుమారు రెండు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ స్తంభించగా, ఎటు చూసినా పెద్ది అభిమానులే కనిపించారు. పెద్ది సుదర్శన్ రెడ్డి పార్థివదేహం నర్సంపేటకు చేరుకున్నప్పటి నుంచి పట్టణంలోని వీధులు జనంతో కిక్కిరిసిపోయాయి. చిన్నా, పెద్దా తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలు తమ అభిమాన నాయకుడికి చివరి వీడ్కోలు పలికేందుకు బారులు తీరారు

# ఆదుకున్న ఇంట్లోనే దోపిడీ అల్లుడు, మనవడే సూత్రధారులు

## - 3 మంది అరెస్ట్

## 2 లక్షల నగదు, బంగారం స్వాధీనం

కరీంనగర్, జులై 31 విజన్ ఆంధ్ర కరీంనగర్‌లోని భగత్‌నగర్‌లో నివాసముంటున్న 80 సంవత్సరాల వయస్సు గల శ్రీ ఎం.డి. అజ్మత్ అలీ ఇంట్లో 21/22.07.2026 మధ్య రాత్రి జరిగిన సంచలనాత్మక ఇంటి దోపిడీ కేసును కరీంనగర్ పోలీసులు విజయవంతంగా ఛేదించారు. దర్యాప్తులో బాధితుడి అల్లుడు మొహమ్మద్ రాజావుద్దీన్ (ఎ1), మనవడు మొహమ్మద్ అజీమ్ రజా (ఎ2) ఈ నేరానికి ప్రధాన కుట్రదారులు/సూత్రధారులుగా ఉన్నట్లు వెల్లడైంది. వీరిరువురు మరో ముగ్గురి నిందితులను కలుపుకుని ఈ దోపిడీకి పాల్పడ్డారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని మీరట్‌కు చెందిన వారి ముగ్గురు సహచరులను మీరట్ పోలీసుల సహకారంతో కరీంనగర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారినుండి నిందితులు ఎ3 సల్మాన్,ఎ4 సల్మాన్,ఎ5 హసీన్ వద్ద నుంచి రూ. 2,09,000/- నగదు, 43.67 గ్రాముల బంగారు ఆభరణాలు, 64.98 గ్రాముల వెండి ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 21/22.07.2026 మధ్య రాత్రి డమ్మీ పిస్టల్స్, కత్తులతో వచ్చిన నిందితుల ముఠా కరీంనగర్ భగత్‌నగర్‌లోని శ్రీ ఎం.డి. అజ్మత్ అలీ నివాసంలోకి బలవంతంగా ప్రవేశించింది. నిందితులు ఇంట్లో ఉన్న వారిని కత్తులు, డమ్మీ పిస్టల్స్‌తో బెదిరించి, వారి చేతులు, కాళ్లు కట్టి నిర్బంధించి, ఇంట్లోని నగదు, బంగారు, వెండి ఆభరణాలు, మొబైల్ ఫోన్లను దోచుకెళ్లారు. అక్కడి నుంచి పారిపోతున్న సమయంలో ఆ ఇంటి ప్రాంగణంలో నివాసముంటున్న అద్దెదారులకు చెందిన రెండు మోటార్ సైకిళ్లను కూడా తీసుకెళ్లారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసిన పోలీసులు వెంటనే సమగ్ర దర్యాప్తు చేపట్టారు. ప్రత్యేక పోలీసు బృందాల ఏర్పాటు చేసిననేర తీవ్రత, సంచలనాత్మక స్వభావాన్ని పరిగణనలోకి తీసుకుని కరీంనగర్ పోలీస్ కమిషనర్‌తో పాటు అదనపు డీసీపీ, ఏసీపీలు మరియు ఇతర సీనియర్ పోలీసు అధికారులు సంఘటనా స్థలాన్ని సందర్శించి ప్రాథమిక దర్యాప్తును పర్యవేక్షించారు. సీసీటీవీ ఫుటేజీల పరిశీలన, సాంకేతిక మరియు డిజిటల్ ఆధారాల సేకరణ, విశ్లేషణ, నిందితులు పారిపోయిన మార్గాన్ని గుర్తించడం, అనుమానిత వ్యక్తులు మరియు వారి కదలికలను పరిశీలించడం, నిందితులను పట్టుకోవడం కోసం ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేశారు భాగంగా నిందితులు పారిపోయిన మార్గంలోని వివిధ ప్రాంతాల నుంచి సేకరించిన డిజిటల్, సాంకేతిక ఆధారాలను పోలీసులు క్షుణ్ణంగా విశ్లేషించారు. నిందితులు సంఘటనా స్థలం నుంచి తీసుకెళ్లిన రెండు మోటార్ సైకిళ్లపై కరీంనగర్ నుంచి హుజూరాబాద్ వైపు పారిపోయి, అనంతరం వాటిని పెద్ద పాపయ్యపల్లి గ్రామం సమీపంలో వదిలివెళ్లినట్లు పోలీసులు గుర్తించారుఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌కు ప్రత్యేక పోలీసు బృందాలుదర్యాప్తులో లభించిన ఆధారాల మేరకు నిందితులను గుర్తించి పట్టుకునేందుకు కరీంనగర్ నుంచి నాలుగు ప్రత్యేక పోలీసు బృందాలు ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌కు వెళ్లాయి. మీరట్ పోలీసుల సహకారం, సమన్వయంతో వివిధ ప్రాంతాల్లో విస్తృతంగా గాలింపు చర్యలు




చేపట్టారు. నిరంతర ప్రయత్నాల ఫలితంగా 29.07.2026న ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారుదర్యాప్తులో బాధితుడు ఎం.డి. అజ్మత్ అలీ అల్లుడుఎ1 మొహమ్మద్ రజావుద్దీన్, బాధితుడి మనవడుఎ2 మొహమ్మద్ అజీమ్ రజా ఈ నేరానికి ప్రధాన సూత్రధారులుగా ఉన్నట్లు వెల్లడైంది.

రజావుద్దీన్ బాధితుడు ఎం.డి. అజ్మత్ అలీ అల్లుడు. ఇతను ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌కు చెందినవాడు. ఎ1 రజావుద్దీన్‌కు, అతని భార్యకు మధ్య కొంతకాలంగా వైవాహిక వివాదాలు ఉన్నాయి. రజావుద్దీన్ వివాహేతర సంబంధాలు కొనసాగిస్తున్నాడని, చెడు అలవాట్లకు బానిసై తనను వేధిస్తున్నాడని ఆరోపిస్తూ అతని భార్య గత సంవత్సరం తన పుట్టింటికి వచ్చేసింది. అనంతరం రజావుద్దీన్ కూడా కరీంనగర్‌కు వచ్చి తన భార్యను తిరిగి తనతో తీసుకెళ్లేందుకు ప్రయత్నించినప్పటికీ ఆమె అంగీకరించలేదు. ఆ తర్వాత అతను ఆత్మహత్యాయత్నం చేశాడు. బాధితుడి కుటుంబ సభ్యులు అతనికి వైద్య చికిత్స చేయించడంతో పాటు తమ ఇంట్లో ఆశ్రయం కల్పించారు. అంతేకాకుండా అతను గార్మెంట్ వ్యాపారం ప్రారంభించేందుకు ఆర్థిక సహాయం కూడా అందించారు. బాధితుడి ఇంట్లో నివసించిన సమయంలో రజావుద్దీన్‌కు ఆ ఇంటి గురించి, కుటుంబ సభ్యుల గురించి, నగదు మరియు విలువైన వస్తువులను ఎక్కడ భద్రపరుస్తారనే విషయాలపై పూర్తి అవగాహన ఏర్పడింది. బాధితుడి కుటుంబంఎ1కు గార్మెంట్ వ్యాపారం ప్రారంభించేందుకు ఆర్థిక సహాయం అందించినప్పటికీ, అనంతరం అతను వ్యాపారంలో నష్టపోయాడు. దీంతో తన భార్య, మామ వద్ద పదేపదే డబ్బులు కోరడం ప్రారంభించాడు. ఇటీవల రూ. 5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేయగా వారు నిరాకరించడంతో, బాధితుడి ఇంట్లో దోపిడీ చేయాలని పథకం రూపొందించాడు. బాధితుడి ఇంటి గురించి, అక్కడ నగదు, విలువైన వస్తువులు ఉండే ప్రదేశాల గురించి తనకు ఉన్న పూర్తి అవగాహనను ఉపయోగించుకునిఎ1 రాజావుద్దీన్ తన కుమారుడుఎ2 అజీమ్ రజా, మీరట్‌కు చెందిన ఇతర సహచరులతో కలిసి దోపిడీకి కుట్ర పన్నాడు. పథకంలో భాగంగా నిందితులు 20.07.2026న మీరట్ నుంచి రామగుండం వైపు రైలులో ప్రయాణించారు. అనంతరం 21/22.07.2026 మధ్య రాత్రి డమ్మీ పిస్టల్స్, కత్తులతో బాధితుడి ఇంట్లోకి ప్రవేశించి, కుటుంబ సభ్యులను బెదిరించి, నిర్బంధించి దోపిడీకి పాల్పడ్డారుదర్యాప్తులో ఎ1 రజావుద్దీన్,ఎ2 అజీమ్ రజాలకు మీరట్‌లో నేర చరిత్ర ఉన్నట్లు వెల్లడైంది. వీరిపై హత్య, అక్రమంగా ఆయుధాలు కలిగి ఉండటం, దొంగతనం తదితర కేసుల్లో ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలు ఉండగా, ఆయా కేసులు సంబంధిత న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్నాయిప్రస్తుత దోపిడీ కేసులో తమ ముగ్గురు సహచరులను కరీంనగర్ పోలీసులు పట్టుకున్న విషయం తెలుసుకున్నఎ1, ఎ2 కరీంనగర్ పోలీసులకు చిక్కకుండా తప్పించుకునేందుకు ప్రయత్నించారు. ఇందులో భాగంగా తమ పాత కేసుల్లో మీరట్‌లోని సంబంధిత న్యాయస్థానం ముందు లొంగిపోయారు. అనంతరం వారిని జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించగా, ప్రస్తుతం ఉత్తరప్రదేశ్‌లోని మీరట్ జైలులో ఉన్నారు.

అరెస్టయిన నిందితులు

మీరట్‌లో క్రింది ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు:

3. సల్మాన్ భూరే యాదవ్, వయస్సు 22 సంవత్సరాలు, వృత్తి: పండ్ల వ్యాపారి, మీరట్, ఉత్తరప్రదేశ్.
4. సల్మాన్ విమాన్, వయస్సు 22 సంవత్సరాలు, వృత్తి: కూలీ, మీరట్, ఉత్తరప్రదేశ్.
5. మొహమ్మద్ హసీన్, వయస్సు 19 సంవత్సరాలు, మీరట్, ఉత్తరప్రదేశ్.

ఎ3 నుంచిఎ5 వరకు నిందితులను మీరట్‌లోని సంబంధిత న్యాయస్థానం ముందు హాజరుపరిచి, ప్రిజనర్ ట్రాన్సిట్ వారెంట్లు పొందిన అనంతరం కరీంనగర్‌కు తీసుకువచ్చారు. వారిని కరీంనగర్‌లోని సంబంధిత గౌరవ న్యాయస్థానం ముందు హాజరుపరుస్తున్నారు. స్వాధీనం చేసుకున్న సొత్తుదర్యాప్తులోఎ3 నుంచిఎ5 నిందితుల వద్ద నుంచి క్రింది సొత్తును స్వాధీనం చేసుకున్నారు:

నగదు: రూ. 2,09,000/-

బంగారు ఆభరణాలు: 43.67 గ్రాములు

వెండి ఆభరణాలు: 64.98 గ్రాములు

మిగిలిన దోపిడీ సొత్తును స్వాధీనం చేసుకునేందుకు తదుపరి చర్యలు కొనసాగుతున్నాయి.

1,ఎ2లను కస్టడీలోకి తీసుకునేందుకు చర్యలు

1. మొహమ్మద్ రాజావుద్దీన్
2. మొహమ్మద్ అజీమ్ రజా

1,2లను ప్రిజనర్ ట్రాన్సిట్ వారెంట్లపై కరీంనగర్‌కు తీసుకువచ్చేందుకు, అలాగే దర్యాప్తులో అవసరమైన తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టేందుకు సంబంధిత న్యాయస్థానాల్లో అవసరమైన పిటిషన్లు దాఖలు చేస్తున్నారు. మీరట్‌లో ఉన్న ప్రత్యేక పోలీసు బృందాలు స్థానిక పోలీసులు, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ, సంబంధిత న్యాయస్థానం నుంచి అవసరమైన ఉత్తర్వులు పొందిన అనంతరంఎ1,ఎ2లను కరీంనగర్‌కు తీసుకువచ్చేందుకు చర్యలు చేపడుతున్నారు. ఈ సంచలనాత్మక దోపిడీ కేసును స్వల్ప వ్యవధిలో విజయవంతంగా ఛేదించేందుకు నిరంతరం శ్రమించి, సీసీటీవీ ఫుటేజీలు, సాంకేతిక ఆధారాలను విశ్లేషించి, నిందితులను ఉత్తరప్రదేశ్‌లో గుర్తించిన దర్యాప్తు అధికారులు మరియు ప్రత్యేక పోలీసు బృందాల అంకితభావం, సమన్వయంతో కూడిన కృషిని కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభినందించారు. నిందితులను గుర్తించి పట్టుకోవడంలో సహకరించిన ఉత్తరప్రదేశ్‌లోని మీరట్ పోలీసులను కూడా పోలీస్ కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తమ ప్రాంతాల్లో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని లేదా డయల్ 100/112ను సంప్రదించాలని అని అన్నారు

## పౌరహక్కులపరిరక్షణప్రతి ఒక్కరిబాధ్యత

## ఊట్కూర్, తహసిల్దార్ అశోక్ కుమార్



ఊట్కూర్, జూలై 31 (విజన్ ఆంధ్ర) ప్రజలు కుల, మత, వర్గ భేదాలకు అతీతంగా కలిసిమెలిసి జీవిస్తూ సమాజంలో ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించాలని ఊట్కూర్ తహసీల్దార్ అశోక్‌కుమార్ అన్నారు. పౌరులందరికీ సమాన హక్కులు, స్వేచ్ఛ, గౌరవం కల్పించడంతో పాటు వాటిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. శుక్రవారం ఊట్కూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమానికి తహసీల్దార్ అశోక్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగాతహసీల్దార్ మాట్లాడుతూ రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిందని, కులం, మతం, ప్రాంతం, లింగం తదితర అంశాల ఆధారంగా ఎలాంటి వివక్షకు తావివ్వకూడదని సూచించారు. ప్రతి ఒక్కరూ ఇతరుల హక్కులను గౌరవిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. గ్రామాల్లో ఎలాంటి వివక్ష, అంటరానితనం, సామాజిక అసమానతలకు చోటు లేకుండా ప్రజలు పరస్పర సహకారంతో ముందుకు సాగాలని అన్నారు. సమాజంలో శాంతి, సామరస్యం నెలకొల్పేందుకు ప్రజలు పోలీసు, రెవెన్యూ తదితర ప్రభుత్వ శాఖలకు సహకరించాలని సూచించారు. పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకుని, తమ హక్కులను తెలుసుకోవడంతో పాటు ఇతరుల హక్కులను కూడా గౌరవించాలనిఅన్నారు. అనంతరం ఎస్ఐఆర్ పై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ కృష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు యజ్ఞేశ్వర్ రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు రాఘవేందర్ గౌడ్, కొక్కు శంకర్, బిజెపి నాయకులు బాలాంజనేయులు, భరత్ఎంఐఎం నాయకులు ఇస్మాయిల్, తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యను విస్తరించడమే వర్తన లక్ష్యం



హైదరాబాద్, జూలై 31 (విజన్ ఆంధ్ర) : దేశ వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలలకు తోడ్పాటు అందిస్తూ నాణ్యమైన విద్యను విస్తరించడమే వర్తన సంస్థ లక్ష్యమని న్యూ సెయింట్ మరియా హైస్కూల్ వ్యవస్థాపకురాలు ఝాన్సీ రాణి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆమె మాట్లాడుతూ 1998లో స్థాపించిన హైస్కూల్ మూడు గదుల్లో ఎనిమిది మంది విద్యార్థులతో ప్రారంభమై, నేడు హైదరాబాద్ పాతనగరంలో సరసమైన, నాణ్యమైన విద్య అందిస్తున్న ప్రముఖ విద్యాసంస్థగా ఎదిగిందన్నారు. కోవిడ్-19 సమయంలో వర్తన అందించిన కోవిడ్ ఎక్స్‌ప్రెస్ రుణం, అన్‌లాక్ బ్రిడ్జ్ కంటెంట్ మద్దతుతో విద్యా సేవలను నిరంతరంగా కొనసాగించ గలిగామని తెలిపారు.

## చెంగిచెర్లలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం

### ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని కాంగ్రెస్ నాయకుల పిలుపు



బోడుప్పల్,జూలై 31( విజన్ ఆంధ్ర):మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని చెంగిచెర్ల డివిజన్-12లో చెంగిచెర్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం చెంగిచెర్ల డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల దిలీప్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గజ్జల కాంతం,ఎస్ఐఆర్ కార్యక్రమ ఇన్‌చార్జి పొద్దుటూరి నర్సింగ్ రావు గుప్తా,మేడ్చల్ జిల్లా బి-బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,బోడుప్పల్ డివిజన్ అధ్యక్షుడు బొమ్మక్ కళ్యాణ్ కుమార్,మాజీ కార్పొరేటర్లు కొత్త చందర్ గౌడ్,నాయకులు, కార్యకర్తలు, బీఎల్ఓలు, బీఎల్ఏలు పాల్గొని ఓటర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రతి అర్హుడి పేరు తప్పనిసరిగా ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని, పేరు, చిరునామా లేదా ఇతర వివరాల్లో మార్పులు ఉంటే వెంటనే సవరణలు చేయించుకోవాలని ప్రజలకు సూచించారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బింగి జంగయ్య యాదవ్, కొత్త ప్రభాకర్ గౌడ్, కుర్రి శివశంకర్, కొత్త బ్రహ్మణ గౌడ్, పులకండ్ల హేమలత జంగారెడ్డి,భూక్య సుమన్ నాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కుర్రి మహేష్, రసాల కుమార్ యాదవ్, మేకల యాదగిరి,వాసవి సంఘం అధ్యక్షుడు విశ్వం గుప్తా, కొత్త సుశాంత్ గౌడ్, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆసర్ల బీరప్ప, అర్జున్ రెడ్డి, బోడుప్పల్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సమత యాదవ్, లోకేష్, ఉమేష్, గణేష్ నాయక్, మైనారిటీ నాయకులు మెహమూద్ యాకూబ్, షారుక్, కాలనీ అధ్యక్షులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## పోలీస్ వార్షిక వాహనాల తనిఖీలు



నారాయణపేట, జూలై 31 (విజన్ ఆంధ్ర) నారాయణపేట సర్కిల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలీసు వాహనాలకు శుక్రవారం వార్షిక (యాన్యువల్) తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీని ఎం టి ఓ ఆర్ఐ విజయభాస్కర్ ఆధ్వర్యంలో ఏ ఎం బి ఐ గౌతమ్ నిర్వహించారు. పోలీసు శాఖకు చెందిన వివిధ రకాల వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి వాటి సాంకేతిక స్థితి, భద్రతా ప్రమాణాలు, నిర్వహణపై సమగ్రంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రజలకు అత్యవసర సమయంలో వేగవంతమైన పోలీసు సేవలు అందించడంలో పోలీసు వాహనాల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. అందువల్ల ప్రతి వాహనం ఎల్లప్పుడూ పూర్తి స్థాయిలో పనిచేసే స్థితిలో ఉండేలా అధికారులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. వాహనాల ఇంజిన్, బ్రేకులు, స్టీరింగ్ వ్యవస్థ, టైర్లు, బ్యాటరీ, హెడ్‌లైట్లు, ఇండికేటర్లు, సైరన్, ఎమర్జెన్సీ లైట్లు, హారన్, ఫిట్‌నెస్, కాలుష్య నియంత్రణ ధ్రువీకరణ పత్రాలు, బీమా, రిజిస్ట్రేషన్, ఇతర వాహన సంబంధిత పత్రాలను పరిశీలించారు. లోపాలు ఉన్న వాహనాలను ెంటనే మరమ్మతులు చేసి రోడ్లపైకి తీసుకురావాలని సూచించారు. అదేవిధంగా వాహనాల పరిశుభ్రత, ఇంధన వినియోగం, రెగ్యులర్ సర్వీసింగ్, నిర్వహణ రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ప్రభుత్వ ఆస్తులను బాధ్యతాయుతంగా వినియోగించాలని పేర్కొన్నారు. డ్రైవర్లు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా వాహనాలు నడపాలని, అత్యవసర విధుల్లోనూ అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. పోలీసు వాహనాలు సాంకేతికంగా మెరుగైన స్థితిలో ఉండడం వల్ల నేర నియంత్రణ, గస్తీ, బందోబస్తు, అత్యవసర స్పందన, ప్రజలకు సేవలందించడంలో మరింత సమర్థవంతంగా పని చేయవచ్చని అధికారులు తెలిపారు. ఈ వార్షిక తనిఖీలో సంబంధిత పోలీసు అధికారులు, మోటార్ ట్రాన్స్‌పోర్ట్ విభాగం సిబ్బంది, పోలీసు డ్రైవర్లు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారానికి విద్యార్థులు పోరాడాలి

### ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్

### బోడుప్పల్‌లో శ్రీ నారాయణ జూనియర్ కళాశాలలో

### ఎఐఎస్ఎఫ్ సభ్యత్వ నమోదు ప్రారంభం

బోడుప్పల్, జూలై 31 (విజన్ ఆంధ్ర):ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ (ఎఐఎస్ఎఫ్) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సమితి కార్యదర్శి ఎండి అన్వర్, ఆధ్వర్యంలో బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని పీర్జాదిగూడ డివిజన్‌లో ఉన్న శ్రీ నారాయణ జూనియర్ కళాశాలలో శుక్రవారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు సభ్యత్వాలు అందించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ, నాణ్యమైన విద్య, విద్యార్థుల హక్కుల పరిరక్షణ, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఎఐఎస్ఎఫ్ నిరంతరం పోరాడుతోందని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు సామాజిక చైతన్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. పాలకులు విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తూ ప్రభుత్వ విద్యను



బలోపేతం చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. పేద విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్య అందకుండా పరిస్థితులు సృష్టిస్తున్నారని ఆరోపించారు. విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలు నిర్వహించాలని, విద్యార్థులు సంఘటితంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షుడు హరీష్, కృష్ణ, భరత్, అరవింద్, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



కడప,జూలై 31 (విజన్ ఆంధ్ర)జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి శుక్రవారం జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా,సబ్ కలెక్టర్ హెచ్.ఎస్. భావనలతో కలిసి రాజంపేట నియోజకవర్గం,టి. సుండుపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థినులకు అందుతున్న విద్యా సౌకర్యాలు, వసతి, తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థినులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాలు, బోధన, ఆహార నాణ్యతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులకు నాణ్యమైన విద్యతో పాటు సురక్షితమైన, పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించడం ప్రతి అధికారి బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. హాస్టల్, పాఠశాల ప్రాంగణాన్ని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, ఆహార నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థినుల ఆరోగ్యం, భద్రత, విద్యకు సంబంధించిన అన్ని అంశాలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని, లోపాలు గుర్తించిన వెంటనే వాటిని సరిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ సంక్షేమ విద్యాసంస్థల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందేలా జిల్లా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తోందని కలెక్టర్ తెలిపారు. తొలుత జిల్లా కలెక్టర్ జికె రాచపల్లిలోని జడ్పి ఉన్నత పాఠశాలను సందర్శించి స్మార్ట్ కిచెన్ ఏర్పాటుకు సంబంధించి స్థల పరిశీలన చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం టి సుండుపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న వసతులను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, సంబంధిత శాఖల అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి స్కూల్ లో వర్షం దినోత్సవం



నారాయణపేట, జూలై 31 (విజన్ ఆంధ్ర) నారాయణ పేట జిల్లా కేంద్రం లోని శ్రీ సాయి స్కూల్ లో ప్రీ ప్రైమరీ చిన్నారులకు వర్షం దినోత్సవం నిర్వహించారు. నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ పిల్లలు రెయిన్ కోట్ ,గొడుగులు మరియు రంగురంగుల డ్రెస్సులు ధరించి వర్షం పాటలకు నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వసంత్ రావు మాట్లాడుతూ వర్షం కురుస్తున్నప్పుడు చిన్నారులు రకరకాల ఆటలు, నృత్యాలు చేస్తుంటే పిల్లలతోపాటు చూపరులకు కూడా ఆనందం కలుగుతుందని అన్నారు. ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురిసి కుంటలు, చెరువులు, జలాశయాలు నిండాలని, పంటలు బాగా పండాలని దేవుళ్లను ప్రార్థించమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలప్ప, అమీనా ,హెచ్. నర్సింహా , హరీష్ ,సుమ, శ్రావణి, సుమలత, మాధవి, అనసూయ, లక్ష్మి, ఉమ ,సోని, నందిని తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మంచిర్యాల జిల్లా ప్రతినిధి జులై 30,(విజన్ ఆంధ్ర)మంచిర్యాల పట్టణంలోని హమాలివాడలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. నిమ్మల కృష్ణవేణి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. నిమ్మల కృష్ణవేణి వివరాల ప్రకారం.. నిమ్మల విజయ్‌కుమార్ (39) గురువారం ఉదయం 11 గంటల సమయంలో తన ఇంటి నుంచి మోటార్‌సైకిల్‌పై కొత్తగా నిర్మిస్తున్న ఇంటి వద్దకు వెళ్లాడు. అక్కడ పనులు ముగించుకుని మధ్యాహ్నం సుమారు 1.30 గంటల సమయంలో ఇంటికి తిరిగి వస్తుండగా హమాలివాడ మూలమలుపు వద్ద బైక్ అదుపుతప్పి ఎదురుగా ఉన్నపాఠశాల కాంపౌండ్ గోడను బలంగా ఢీకొట్టాడు. దీంతో బైక్‌తో సహా పక్కనే ఉన్న కాలువలో పడిపోయాడు. గమనించిన కాలనీవాసులు వెంటనే అతడిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా, తలకు బలమైన గాయం కావడంతో మృతి చెందినట్లు డ్యూటీలో ఉన్న వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్ఐ. రమేష్ తెలిపారు.

### మరణించిన మహిళ కానిస్టేబుల్ సంగీత కుటుంబానికి రూ.15 లక్షల చెక్కు అందజేసిన ఎస్పీ

భూపాలపల్లి జిల్లా :31 జూలై విజన్ ఆంధ్ర)భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో మృతి చెందిన పోలీస్ మహిళ కానిస్టేబుల్ సంగీత కుటుంబ సభ్యులకు బ్యాంక్ ఆఫ్ బరోడా పోలీస్ శాలరీ ప్యాకేజీ కింద మంజూరైన రూ. 15 లక్షల చెక్కును జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ మరియు బ్యాంక్ ఆఫ్ బరోడా అధికారులు సంయుక్తంగా అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, కానిస్టేబుల్ సంగీత అకాల మరణం పోలీసు శాఖకు తీరని లోటని పేర్కొన్నారు. ఆమె కుటుంబ సభ్యులకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఇలాంటి పథకాలు ఆపద సమయంలో కుటుంబాలకు ఆర్థిక భరోసాను కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. పోలీసు సిబ్బంది సంక్షేమానికి ప్రభుత్వం, పోలీసు శాఖతో పాటు బ్యాంక్ ఆఫ్ బరోడా అందిస్తున్న సహకారం అభినందనీయమని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, బ్యాంక్ ఆఫ్ బరోడా అధికారులు మరియు కానిస్టేబుల్ సంగీత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా, జవాబుదారీతనంతో విధులు నిర్వహించాలని

## - వార్షిక తనిఖీల్లో భాగంగా కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ యం. రాజేష్ చంద్ర




కామారెడ్డి బ్యూరో జులై 31(విజన్‌ఆంధ్ర)అవినీతికి కావు లేకుండా పారదర్శకంగా జవాబుతారీతనంతో విధులు నిర్వహించాలని ఎస్పి రాజేష్ చంద్ర శుక్రవారం పట్టణ పోలీస్ ను తనిఖీ చేసిన అనంతరం మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితుల పట్ల మానవీయ దృక్పథంతో, మర్యాదగా వ్యవహరించి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిబ్బందికి సూచించరు. అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా, జవాబుదారీతనంతో విధులు నిర్వహించాలని శాంతిభద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా ఉండి రాత్రి గస్తీ, విజిబుల్ పోలీసింగ్‌ను మరింత ముమ్మరం చేయాలని అన్నారు. పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి బాధితులకు సత్వర న్యాయం అందించాలని సూచించారు. డయల్-100 కాల్స్‌పై వేగంగా స్పందించి ప్రజలకు మెరుగైన సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలన్నారు. విధుల్లో క్రమశిక్షణ, సమయపాలన, నిజాయితీ పాటిస్తూ సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందికి అవార్డులు, రివార్డులు అందజేశారు బండరాయిని ఆయన అన్నారు. శుక్రవారం కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీలలో భాగంగా జిల్లా యం. రాజేష్ చంద్ర, సందర్శించి క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న ఎస్పీ కి పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బందితో సమావేశమై స్టేషన్‌కు సంబంధించిన అన్ని అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బంది స్టేషన్ పరిధిలోని శాంతిభద్రతలు, నేర నియంత్రణ, దర్యాప్తు తదితర అంశాలను ఎస్పీ కి వివరించారు. గతంలో ఎస్ఐలకు జారీ చేసిన ఆదేశాలు, మార్గదర్శకాలు సిబ్బంది వరకు సక్రమంగా చేరాయా లేదా అనే విషయాన్ని ఎస్పీ ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి వ్యక్తిగతంగా లేదా విధుల పరంగా ఏవైనా సమస్యలు ఉంటే ఎప్పుడైనా తన దృష్టికి తీసుకురావాలని జిల్లా ఎస్పీ సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో స్వాధీనం చేసిన ద్విచక్ర వాహనాలను పరిశీలించి, అవి ఏయే నేరాలకు సంబంధించిన కేసుల్లో స్వాధీనం చేసుకున్నవో టౌన్ ఎస్‌హెచ్‌ఓ నరహరిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని సూచించారు. తరువాత పోలీస్ స్టేషన్‌లోని రికార్డులు, రిసెప్షన్, లాకప్, మెన్ బ్యారక్, మాల్ఖానా, టెక్నికల్ రూమ్ మరియు పోలీస్ స్టేషన్ పరిసరాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదవుతున్న నేరాల స్వభావం, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతి, రౌడీషీటర్లు, హిస్టరీషీటర్ల కదలికలు, విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ తదితర అంశాలపై టౌన్ ఎస్‌హెచ్‌ఓ నరహరినుండి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారు, బాధితునితో మర్యాదపూర్వకంగా, మానవీయ దృక్పథంతో వ్యవహరించాలని సూచించారు. వారి సమస్యలను పూర్తిగా తెలుసుకొని చట్టబద్ధంగా, త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల్లో పోలీస్ శాఖపై నమ్మకం, భద్రత, భరోసా పెంపొందేలా ప్రతి పోలీసు అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. పోలీసులు తమ పరిధిలోని కాలనీలు, నివాస ప్రాంతాల్లో ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకొని తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. కమ్యూనిటీ పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇస్తూ ప్రజలతో సత్సంబంధాలు కొనసాగించాలని ఆదేశించారు. విధుల నిర్వహణలో ఎట్టి పరిస్థితుల్లోనూ అవినీతికి తావు ఉండకూడదని, పారదర్శకంగా, జవాబుదారీతనంతో విధులు నిర్వహించాలని సూచించారు. డయల్-100 కాల్స్‌పై వేగంగా స్పందించి సంఘటన స్థలానికి వెంటనే చేరుకొని బాధితులకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. పట్టణ ప్రాంతంలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, రాత్రి వేళల్లో పెట్రోలింగ్, విజిబుల్ పోలీసింగ్‌ను మరింత ముమ్మరం చేసి దొంగతనాలు, ఇతర నేరాలను అరికట్టేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించి నేరాలను నియంత్రించాలని, సైబర్ నేరాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి బాధితులకు సత్వర న్యాయం అందించాలని, పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, సిబ్బంది క్రమశిక్షణ, సమయపాలన, యూనిఫాం టర్నౌట్, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. విధుల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందిని అవార్డులు, రివార్డులతో ప్రోత్సహిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్, కామారెడ్డి టౌన్ ఎస్‌హెచ్‌ఓ నరహరి, ఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మెరుపు వేగంతో స్పందించిన దోమకొండ పోలీసులు నిలిచిన నిండు ప్రాణం




కామారెడ్డి బ్యూరో జులై 31 (విజన్‌ఆంధ్ర)మెరుపు వేగంతో స్పందించే దోమకొండ పోలీసుల పనితీరు ఒక నిండుపానం దక్కిందిడయల్-100 సమాచారం అందగానే ఆత్మహత్యకు యత్నించిన మహిళను దోమకొండ పోలీసులు కాపాడారు. హెడ్ కానిస్టేబుల్ గంగయ్య, హెడ్ కానిస్టేబుల్ రాజులను జిల్లా ఎస్పీ అభినందించారు. దోమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆత్మహత్యకు యత్నించిన ఓ మహిళను డయల్-100 పోలీసు సిబ్బంది సమయానికి స్పందించి రక్షించి, కుటుంబ సభ్యులకు సురక్షితంగా అప్పగించిన ఘటన అభినందనీయంగా నిలిచింది. దోమకొండ డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో నివాసముంటున్న మహిళా గత కొంతకాలంగా కుటుంబ కలహాల కారణంగా తన ఇద్దరు పిల్లలతో కలిసి తల్లిదండ్రుల వద్ద నివసిస్తోంది. శుక్రవారం రాత్రి ఇంటి నుంచి బయటకు వెళ్లి లింగుపల్లి వైపు ఆత్మహత్య చేసుకోవాలనే ఉద్దేశంతో వెళ్తుండగా, డయల్-100కు సమాచారం అందింది. సమాచారం అందుకున్న వెంటనే పెట్రో కార్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ గంగయ్య (ఎజ-1980), హోంగార్డ్ రాజు (ఎ+-850) సంఘటనా స్థలానికి చేరుకుని మహిళను గుర్తించి సురక్షితంగా రక్షించారు. అనంతరం ఆమెకు కౌన్సెలింగ్ నిర్వహించి, కుటుంబ సభ్యులతో మాట్లాడించి ఆమెను తల్లిదండ్రులకు క్షేమంగా అప్పగించారు. విధి నిర్వహణలో సమయస్ఫూర్తితో స్పందించి ఒక ప్రాణాన్ని కాపాడిన హెడ్ కానిస్టేబుల్ గంగయ్య, హోంగార్డ్ రాజులను జిల్లా ఎస్పీ అభినందించి, ప్రజల ప్రాణాల రక్షణలో ఇదే సేవా స్ఫూర్తితో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, "ఆత్మహత్య ఎప్పటికీ సమస్యలకు పరిష్కారం కాదు. ఏ ఆపద వచ్చినా ఒంటరిగా మానసిక వేదన అనుభవించకుండా కుటుంబ సభ్యులు, స్నేహితులు లేదా పోలీసులను సంప్రదించాలి. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్-100 సమాచారం ఇవ్వాలి. ప్రతి ప్రాణం అమూల్యమైనది" అని తెలిపారు.

## ఏఐతో సీఎఫ్ఓలు నాయకులుగా ఎదగాలి

### -ముఖ్యమంత్రి సలహాదారు కె.రామకృష్ణారావు



హైదరాబాద్, జూలై 31 (విజన్ ఆంధ్ర) : ఏఐ, డేటా ఆధారిత నిర్ణయాలు, ముందుచూపుతో సీఎఫ్ఓలు వ్యూహాత్మక నాయకులుగా ఎదగాలని తెలంగాణ ప్రభుత్వ ముఖ్యమంత్రి సలహాదారు, ఎక్స్-అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు పిలుపునిచ్చారు. సీఐఐ తెలంగాణ 8వ సీఎఫ్ఓ కాంక్లేవ్‌లో డెలాయిట్ ఇండియా మాజీ చైర్మన్ పి.ఆర్.రమేష్ తోకలసి ఆయన మాట్లాడుతూ సీఎఫ్ఓలు ఏఐ, సుస్థిరతతో దీర్ఘకాలిక విలువ సృష్టించాలని సూచించారు. అంతరాయాలను అవకాశాలుగా మలచే నాయకత్వం అవసరమన్నారు. సీఎఫ్ఓలు దూరదృష్టి, నిరంతర అభ్యాసంతో సంస్థల భవిష్యత్తును నిర్దేశించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్ సీఎఫ్ఓ, సీఐఐ తెలంగాణ ఫైనాన్స్, టాక్సేషన్ ప్యానెల్ కన్వీనర్ ఎం.వి.నరసింహం, సిగ్నోడ్ ఇండియా లిమిటెడ్ ఎండీ, సీఐఐ తెలంగాణ వైస్ చైర్మన్ గౌరవ్ మహేశ్వరి, ప్రభుత్వ అధికారులు, సీఎఫ్ఓలు, సీఈఓలు, పరిశ్రమ, విద్యా, విధాన రంగాల ప్రముఖులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ




కుత్బుల్లాపూర్, జులై 31 (విజన్ ఆంధ్ర);హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ), లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వాసవి బృందావనం రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సహకారంతో మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం ఆగస్టు 1న మధ్యాహ్నం 2 గంటలకు మోతీనగర్‌లోని వాసవి బృందావనం వద్ద జరగనుంది. పర్యావరణ పరిరక్షణకు ప్రజలు భాగస్వాములు కావాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

## ఇంటిలిజెన్స్ బ్యూరో ఆఫీసర్ హత్య కేసు

### ఆప్ మాజీనేత తాహిర్ హుస్సేన్‌కు జీవితఖైదు

న్యూఢిల్లీ,జూలై31: ఇంటెలిజెన్స్ బ్యూరో ఆఫీసర్ అంకిత్ శర్మ హత్య కేసులో ఆప్ మాజీ నేత తాహిర్ హుస్సేన్‌కు ఢిల్లీ కోర్టు యావజ్జీవ కారాగార శిక్షను విధించింది. 2020 నాటి ఢిల్లీ అల్లర్లలో అంకిత్ శర్మ హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ కేసు అత్యంత అరుదైనదని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. అత్యంత క్రూరంగా ఈ హత్య జరిగిందని వ్యాఖ్యానించింది. హత్య తరువాత కూడా మృతుడిపై ద్వేషం తగ్గలేదని నేరం తీరు చూస్తుంటే అనిపిస్తోందని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. మృతదేహాన్ని ఈడ్చుకుంట తీసుకెళ్లి నాలాలో పడేశారని కోర్టు పేర్కొంది. అయితే, మూకదాడిలో భాగంగా ఈ హత్య జరగడం, ఘటన సమయంలో ప్రచారంలో ఉన్న తప్పుడు సమాచారం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని ఈ శిక్ష ఖరారు చేసినట్టు కోర్టు పేర్కొంది. నాటి అల్లర్లల్లో కొందరు అంకిత్ శర్మపై కత్తులు, రాడ్లు, రాళ్లతో దాడి చేసి హత్య చేశారు.

## ఎస్ఐఆర్2026 ముసాయిదా ఓటరు జాబితా విడుదల


### 16.51 లక్షల మంది ఓటర్లతో వైస్సార్ కడప జిల్లాలో ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాల్లో ముసాయిదా

### జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డా. శ్రీర్ చెరుకూరి

కడప,జూలై 31 (విజన్ ఆంధ్ర)ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్2026) కార్యక్రమంలో భాగంగా 2026 జూలై 1ను అర్హత తేదీగా పరిగణిస్తూ వైఎస్సార్ కడప జిల్లాకు సంబంధించిన ముసాయిదా ఫోటో ఓటరు జాబితాను శుక్రవారం విడుదల చేసినట్లు జిల్లా కలెక్టర్ & జిల్లా ఎన్నికల అధికారి డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయం, అన్ని ఎన్నికల నమోదు అధికారులకార్యాలయాలు, సహాయ ఎన్నికల నమోదు అధికారులకార్యాలయాలు, అలాగే నియోజకవర్గాల పరిధిలోని గుర్తించిన పోలింగ్ కేంద్రాల్లో ముసాయిదా ఓటరు జాబితాను అందుబాటులో ఉంచినట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 16,51,312 మంది సాధారణ ఓటర్లు ముసాయిదా జాబితాలో నమోదయ్యారని తెలిపారు. వీరిలో పురుషులు 8,09,839 మంది, మహిళలు 8,41,337 మంది, తృతీయ జెండర్ కు చెందిన ఓటర్లు 136 మంది ఉన్నట్లు వెల్లడించారు. అదనంగా సర్వీస్ ఓటర్లు 2,217 మంది ఉన్నారని, వీరిలో పురుషులు 2,158 మంది, మహిళలు 59 మంది ఉన్నట్లు వివరించారు. నియోజకవర్గాల వారీగా పరిశీలిస్తే జమ్మలమడుగు నియోజకవర్గంలో అత్యధికంగా 2,22,619 మంది ఓటర్లు ఉండగా, కమలాపురం నియోజకవర్గంలో అత్యల్పంగా 1,84,559 మంది ఓటర్లు నమోదైనట్లు కలెక్టర్ తెలిపారు. నియోజకవర్గాల వారీగా ఓటర్ల సంఖ్య..బద్వేల్ 2,00,193రాజంపేట 2,15,825కడప 2,17,415పులివెందుల 2,00,531కమలాపురం 1,84,559జమ్మలమడుగు 2,22,619ప్రొద్దుటూరు 2,18,603మైదుకూరు 1,91,567ఓటర్లందరూ ముసాయిదా జాబితాలో తమ పేరు, చిరునామా, ఇతర వివరాలను తప్పనిసరిగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఏవైనా తప్పులు, అభ్యంతరాలు లేదా మార్పులు అవసరమైతే ఎన్నికల శాఖ నిర్దేశించిన గడువులోగా సంబంధిత ఎన్నికల నమోదు అధికారులకు దరఖాస్తులు సమర్పించి సరిచేసుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తుది ఓటరు జాబితా రూపొందించే ప్రక్రియలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## స్కై లార్క్ డయాగ్నోస్టిక్ ఆకస్మిక తనిఖీ

### జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సుధాకర్ లాల్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 31 ( విజన్ ఆంధ్ర ) : వికార్‌బాద్‌లోని స్కైలార్క్ డయాగ్నోస్టిక్ సెంటర్‌ను జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి (డీఎంహెచ్‌ఓ) డాక్టర్ సుధాకర్ లాల్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడ అందిస్తున్న నిర్ధారణ (డయాగ్నస్టిక్) సేవల నాణ్యతతో పాటు, అమలులో ఉన్న ఆరోగ్య శాఖ నిబంధనలు, ప్రమాణాల పాటింపును పరిశీలించారు. ప్రయోగశాల విధానాలు, మౌలిక వసతులు, పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, రోగులకు అందిస్తున్న సేవల నాణ్యతను తనిఖీ చేశారు. నిర్దేశిత ప్రమాణాలను నిరంతరం పాటిస్తూ ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన నిర్ధారణ సేవలు అందించేలా అవసరమైన సూచనలు జారీ చేశారు.

## ఉద్యోగ విరమణ పొందుతున్న ఏఆర్ ఎస్సై టి. ఆంజనేయులు

### ఆత్మీయ సన్మానంతో వీడ్కోలు పలికిన జిల్లా ఎస్పీ టి శ్రీనివాసరావు



గద్వాల జూలై 31( విజన్ ఆంధ్ర బ్యూరో)సమాజ శాంతి భద్రతల పరిరక్షణ కోసం నాలుగు దశాబ్దాల పాటు పోలీస్ శాఖలో అంకితభావంతో సేవలందించి ఉద్యోగ విరమణ పొందుతున్న ఏఆర్ ఎస్సై టి. ఆంజనేయులుకు జోగులాంబ గద్వాల్ జిల్లా పోలీస్ శాఖ ఘనంగా వీడ్కోలు పలికింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు ఆయనను పూలమాలతో సత్కరించి, జ్ఞాపికను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,పోలీసులు తమ కుటుంబ క్షేమం కంటే సమాజ క్షేమానికే ప్రాధాన్యతనిస్తూ నిరంతరం విధులు నిర్వర్తిస్తారని అన్నారు. దాదాపు 40 సంవత్సరాల సుదీర్ఘ పోలీస్ సేవలో 7 సంవత్సరాలు జోగులాంబ గద్వాల్ జిల్లాలో విధులు నిర్వహించిన టి. ఆంజనేయులు, 2019లో ఏఆర్ ఎస్సై గా పదోన్నతి పొంది జిల్లాకు వచ్చారని తెలిపారు. సుదీర్ఘ సర్వీస్‌లో ఎలాంటి రిమార్కులు లేకుండా, ఉన్నతాధికారుల ఆదేశాలను పాటిస్తూ విధులను సమర్థవంతంగా నిర్వర్తించడం ఆయన నిబద్ధతకు నిదర్శనమని కొనియాడారు. పోలీస్ ఉద్యోగం అంటే కేవలం ఒక వృత్తి కాదని, ప్రజల భద్రత కోసం జీవితాన్ని అంకితం చేసే బాధ్యత అని ఎస్పీ అన్నారు. విధి నిర్వహణలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ, శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పనిచేసిన ఇలాంటి పోలీస్ అధికారి రాబోయే తరాలకు స్ఫూర్తిగా నిలుస్తారని పేర్కొన్నారు. వారి సేవల వెనుక కుటుంబ సభ్యుల సహకారం కూడా ఎంతో కీలకమని అభినందించారు. ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఎక్కువ సమయం గడుపుతూ, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎస్పీ సూచించారు. నిత్యం యోగా లేదా వ్యాయామం చేస్తూ ఆరోగ్యంగా ఉండాలని, పిల్లలకు క్రమశిక్షణతో మార్గనిర్దేశం చేస్తూ వారి అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఆనందంగా గడపాలని కోరుతూ, ఉద్యోగ విరమణ పొందినప్పటికీ పోలీస్ శాఖ ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఉద్యోగ విరమణ పొందుతున్న టి. ఆంజనేయులు పోలీస్ శాఖలో తనకు లభించిన సహకారాన్ని, సహచర అధికారులు, సిబ్బంది అందించిన ప్రోత్సాహాన్ని గుర్తుచేసుకుంటూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కె. శంకర్, ఏఆర్ డీఎస్పీ నరేందర్ రావు, కార్యాలయ ఏఓ పి. సాయి కృష్ణ , కార్యాలయ సిబ్బంది, రిటైర్మెంట్ పొందుతున్న అధికారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అయిజ తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన లోక్ అదాలత్ అధికారులు



అయిజ జూలై 31 (విజన్ ఆంధ్ర)జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణానికి చెందిన ఆంజనేయులు గతంలో లోక అదాలత్ లో ఫిర్యాదు చేసిన (ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం) గురించి విచారణ చేపట్టేందుకు లోక్ అదాలత్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ రమణమూర్తి ,డిప్యూటీ డైరెక్టర్ లు ఇస్మాయిల్ ,జైపాల్ వచ్చారు .అన్యాక్రాంతమైన 936 సర్వేనెంబర్ గల ప్రభుత్వ భూమిని పరిశీలించారు. నిబంధనలకు విరుద్ధంగా కబ్జాలో ఉన్న నిర్మాణాలను తొలగించాలని, ప్రభుత్వ భూమి చుట్టూ కంచవేసి బోర్డు పెట్టాలని లోక్ అదాలత్ ఆదేశాలు ఉన్నాయని తెలిపారు. పరిశీలించిన వివరాల నివేదికను సంబంధిత అధికారులకు అందజేస్తామని అధికారులు తెలిపారు . కార్యక్రమంలో తాసిల్దార్ జ్యోతి ఆర్ ఐ రజనీకాంత్ రెడ్డి పాల్గొన్నారు

# ఘనంగా జోన్ చైర్మన్ ఆఫీసియల్ విజిట్

## ముఖ్య అతిథిగా హాజరైన జోన్ చైర్మన్ వి ఎన్. సిల్వర్ స్టార్ కె సి జి ఎఫ్ బెండె సత్యవతి మేడం

మక్తల్ ,జులై 31 (విజన్ ఆంధ్ర) మక్తల్ వాసవి క్లబ్ మరియు వనిత క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు జోన్ చైర్మన్ ఆఫీసియల్ విజిట్ లో భాగంగా ముఖ్య అతిథి వాసవి క్లబ్ వి 108 ఏ విఎన్. సిల్వర్ స్టార్ కె సి జి ఎఫ్ బెండె సత్యవతి జోన్ చైర్మన్ విచ్చేసి మొదటా రాయచూర్ రోడ్ లో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం నందు అమ్మవారి ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. అనంతరం మండల ఉన్నత పాఠశాల రుద్రసముద్రం నందు అతిథి, దాత వి యన్. 4 స్టార్ కేసీజీయఫ్ మనసాని నాగరాజు వారి తండ్రి కీ. శె. మనసాని అంపయ్య జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల సహకారంతో పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు ముఖ్య అతిథి జోన్ చైర్మన్ బెండె సత్యవతి చేతుల మీదుగా 190 భోజనం ప్లేట్లు పంపిణీ, అలాగే వాసవి క్లబ్ జిల్లా క్యాలెండర్ ఈవెంట్ ఇంచార్జ్ వాసా రాఘవేందర్ గుప్తా వారి సహకారం తో విద్యార్థిని, విద్యార్థులకు నోటుబుక్స్, పలకలు, పెన్సిల్స్, రబ్బర్లు పంపిణీ, గుప్త దాత సహకారం తో వనిత క్లబ్ వారు ఆట వస్తువులు క్యారం, చెస్, రింగ్ బాల్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. వాసవి క్లబ్, వనిత క్లబ్ నుండి చిన్నారులకు సాయం చేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ.. పాఠశాలలో కొన్ని సౌకర్యాలు లేవని వాసవి క్లబ్ దృష్టికి తీసుకురావడం జరిగింది. అలాగే సినీయర్ ఉపాధ్యాయులు కుమార్ ప్రహల్లద్ మాట్లాడుతూ.. పాఠశాల నందు మినరల్ వాటర్ లేక బోరు వాటర్ తో పిల్లలు కొద్దిగా ఇబ్బందిగా ఉందని అవకాశం ఉంటే మీ క్లబ్స్ తరపున సహాయం చేయాలని ఈ సందర్భంగా తెలిపారు. మక్తల్ వాసవి క్లబ్ అధ్యక్షులు మేడిశెట్టి హరికృష్ణ మాట్లాడుతూ.. మా వాసవి క్లబ్ తరపున మేము చేసిన సహాయం చిన్నదని, నేటి బాలలే రేపటి పౌరులని, విద్యార్థిని విద్యార్థులు చదువులో మంచిగా రాణించాలని, అటు పాఠశాల ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, గ్రామ పెద్దలకు ఎంతో మంచి పేరు తేవాలని ఈ సందర్భంగా తెలిపారు. వాసవి క్లబ్ జిల్లా వి 108 ఏ జైంట్ ట్రెజరర్ మనసాని నాగరాజు మాట్లాడుతూ.. వాసవి క్లబ్, వనిత క్లబ్ సేవలు మారుమూల గ్రామాల్లో చేయడంవల్ల బీద విద్యార్థులకు సహాయం చేసినట్లు ఉంటుందని, వాసవి క్లబ్, వనిత క్లబ్ సేవ చేయటానికి ఎప్పుడు ముందు ఉంటుందని, పాఠశాల విజ్ఞప్తి మేరకు వీలు ఉన్నంత వరకు మాకు తోచిన సహాయం చేస్తామనిఈ సందర్భంగా తెలిపారు.




ముఖ్య అతిథిగా విచ్చేసిన జోన్ చైర్మన్ బెండే సత్యవతి మేడం మాట్లాడుతూ.. వాసవి క్లబ్ తెలంగాణ, ఆంధ్ర, కర్ణాటక మిగతా రాష్ట్రాలలో కాకుండా దేశ,విదేశాలలో ఉందని అన్నిచోట్ల వైశ్యులు దాతగా ఉంటారని కానీ సేవలు మాత్రం అన్ని వర్గాల ప్రజలకు బీదవారికి, ప్రభుత్వ పాఠశాల లకు, మొదలగు వారికి చేస్తామని, తను కూడా గవర్నమెంట్ పాఠశాలలో చదువుకున్నానని, ఇప్పుడున్న గవర్నమెంట్ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్య చెబుతున్నారని, ఉపాధ్యాయులు కూడా బీఈ డీ,టిటిసి చేసి, ఎస్ జి టి,ఎస్ ఎ పోస్టులతో వచ్చి చాలా టాలెంట్ తో ఉన్నారని వారు చెప్పిన పాఠాలను విద్యార్థిని విద్యార్థులు చక్కగా చదువుకొని ఒక ఐఏఎస్, ఐపీఎస్, డాక్టర్ మొదలగు ఉన్నతమైన స్థానంలో విద్యార్థిని, విద్యార్థులు ఉండాలని వారు ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ జిల్లా ప్రోగ్రాం కో ఆర్డినేటర్ గుబ్బ లావణ్య,మక్తల్ వాసవి క్లబ్ అధ్యక్షులు మేడిశెట్టి హరికృష్ణ, కార్యదర్శి కొత్త ఆంజనేయులు, కోశాధికారి తాళంపల్లి పవన్ కుమార్,వనిత క్లబ్ అధ్యక్షులు కల్వల ప్రసన్న, కార్యదర్శి కౌకుంట్ల నందిని, పాస్ట్ ప్రెసిడెంట్ పాలుట్ల సుష్మ, వనిత క్లబ్ మహబూబ్నగర్ అధ్యక్షురాలు కండె మహలక్ష్మి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి హేమలత మరియు పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు కుమార్ ప్రహ్లాద్,శ్రీమతి స్వప్న,మంజులత, దివ్య జ్యోతి,ఆంజనేయులు, రామ్ కిరణ్,వరుణ్ కుమార్,ప్రమీల మరియుగ్రామ సర్పంచ్ మారెమోళ్ళ లింగప్ప,ఉప సర్పంచ్ రాంలింగప్ప, పంచాయతీ సెక్రటరీ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# సదరం శిబిరంలో వైద్య పరీక్షలు పారదర్శకంగా నిర్వహించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జులై 31,(విజన్ ఆంధ్ర)జిల్లా కేంద్రంలోని సాధారణ ఆసుపత్రిలో కొనసాగుతున్న సదరం శిబిరంలో వైద్య పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కొనసాగుతున్న సదరం శిబిరాన్ని ఆకస్మికంగా సందర్శించి లోకో మోటార్ (ఆర్థోపెడిక్) విభాగానికి సంబంధించిన వైకల్య నిర్ధారణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వైద్య పరీక్షలు పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. అర్హత కలిగిన దివ్యాంగులకు యు డి ఐ డి ధ్రువపత్రాలను త్వరితగతిన జారీ చేయాలని, దివ్యాంగుల ధ్రువపత్రాల జారీకి సంబంధించిన ప్రక్రియలో ఎలాంటి పనులు పెండింగ్‌లో లేకుండా సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు. దివ్యాంగులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సేవలు సులభంగా అందేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. శిబిరానికి హాజరైన లబ్ధిదారుల సంఖ్య, దివ్యాంగత్వాన్ని అంచనా వేసే విధానం, వివిధ రకాల వైకల్యాలకు అనుగుణంగా నిర్వహించే వైద్య శాతం తదితర వివరాలను ఆర్థోపెడిక్ అసెస్మెంట్ వైద్యుడిని అడిగి తెలుసుకున్నారు. శిబిరంలో వైకల్య నిర్ధారణ ప్రక్రియ, వివిధ రకాల వైద్య పరీక్షలను సమర్థవంతంగా చేపట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎ.పి.డి. రామకృష్ణ, ప్రభుత్వ ఆసుపత్రి ఉప పర్యవేక్షకులు డా. కృష్ణ, యు డి ఐ డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రస్తుత వరద పరిస్థితులలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి జిల్లా కలెక్టర్ కె.హరిత

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 31,(విజన్ ఆంధ్ర)జిల్లాలో కురుస్తున్న వర్షాలు, ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద ప్రవాహాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. శుక్రవారం జిల్లాలోని కౌటాల మండలం తుమ్మిడి హెట్టి వద్ద ప్రాణహిత నది వరద పరిస్థితిని ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి పరిశీలించి నదిలో నీటి మట్టం, వరద ప్రవాహం, భద్రతా చర్యలు, భవిష్యత్ పరిస్థితులపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రాణహిత నదిలో నీటి మట్టం 146.65 మీటర్ల ఎత్తులో కొనసాగుతోందని, దిగువకు 7.75 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం వెళుతుందని, ఎగువ ప్రాంతాల నుండి సుమారు 12 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఇరిగేషన్, రెవెన్యూ, పోలీసు తదితర శాఖల అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండి పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. జిల్లాలో ఎలాంటి ఆందోళనకర పరిస్థితులు లేవని, వరద ప్రవాహం మరింత పెరిగినప్పటికీ గ్రామాలు ముంపునకు గురయ్యే అవకాశం లేదని, అయినప్పటికీ అధికారులు ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజలు వరద ప్రవాహం ఎక్కువగా ఉన్న ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, నది ఒడ్డు, చెక్‌డ్యాంలు, వాగులు, వంతెనల వద్దకు సరదాగా వెళ్లడం, సెల్ఫీలు దిగడం, ఈత కొట్టేందుకు ప్రయత్నించడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లకుండా చూడాలని సూచించారు. తుమ్మిడి హెట్టి వద్ద ప్రతిష్ఠాత్మక ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి జరుగుతున్న పనుల



పురోగతి వివరాలను ఇరిగేషన్ టెక్నికల్ కన్సల్టెంట్ సత్యానంద్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టు పనులు నాణ్యతతో, నిర్దేశిత ప్రణాళిక ప్రకారం వేగవంతం చేయాలని తెలిపారు.పంట సాగులో నాట్ల పరిస్థితిని రైతు కూలీలను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ప్రస్తుతం జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో రైతులు, వ్యవసాయ కూలీలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, మెరుపులు, ఉరుములు, వరద ప్రవాహాలు ఉన్న సమయంలో పొలాలలో పని చేసే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని, ఎలాంటి ప్రమాదకర పరిస్థితులు ఎదురైనా వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. వాతావరణ మార్పులు, ఎల్‌నినో ప్రభావం వంటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు పంటల ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అధిక నీటి అవసరం ఉన్న వరి పంటకు బదులుగా తక్కువ నీటి అవసరం ఉండే పత్తి, పప్పుధాన్యాలు, కూరగాయలు, ఆయిల్ పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని తెలిపారు. జిల్లాలో కొందరు రైతులు అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగిస్తూ వరితో పాటు పత్తి, మిరప తదితర పంటలను సాగు చేస్తున్నారని, ఇలాంటి పంటల మార్పిడి విధానం ద్వారా రైతులు అధిక ఆదాయం పొందే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. రైతులకు పంటల వైవిధ్యీకరణ, ప్రత్యామ్నాయ పంటల సాగు, శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులపై విస్తృత అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.అనంతరం సిర్పూర్ (టి) మండలం వెంకట్రావుపేట్ వద్ద పెన్‌గంగా నదిపై ఉన్న వంతెన వద్ద వరద పరిస్థితులు, నీటి ప్రవాహంపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులు వంతెన మార్గంలో ఒక వ్యాన్ నిలిచిపోవడంతో పాటు, ఓవర్‌లోడ్ వాహనాల రాకపోకల వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఓవర్‌లోడ్ వాహనాల రాకను నియంత్రించేందుకు ఏర్పాటు చేసిన ఆర్చ్‌ను తొలగించడంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెన్‌గంగా నదిలో ప్రస్తుతం కొనసాగుతున్న నీటి ప్రవాహంపై విచారించి ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. వంతెన వద్ద సిబ్బందిని ఏర్పాటు చేసి, వరద ప్రభావిత ప్రాంతంలోకి ఎవరూ వెళ్లకుండా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్.సి. వినయ్ బాబు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటరమణ, అసిస్టెంట్ ఇంజనీర్ రాజ్‌కుమార్, తుమ్మిడి హెట్టి సర్పంచ్ సూరజ్, సంతోష్, ఇరిగేషన్ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి ఘన సన్మానం చేసిన జీఎం

భూపాలపల్లి జిల్లా : 31 జూలై ( విజన్ ఆంధ్ర) శుక్రవారం రోజున సింగరేణి సంస్థలో 37 సంవత్సరాల సుదీర్ఘకాలం పాటు నిబద్ధత, క్రమశిక్షణ, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ ఉద్యోగుల సంక్షేమం, పారిశ్రామిక సత్సంబంధాల పరిరక్షణ, పరిపాలనా వ్యవస్థ బలోపేతానికి విశేష సేవలు అందించిన పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి పదవీ విరమణ పొందిన సందర్భంగా ఈరోజు భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి, కావూరి మారుతి శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ, ఉద్యోగ జీవితంలో ప్రతి ఒక్కరికీ పదవీ విరమణ సహజమైన దశేనని, అయితే తమ సేవలతో సంస్థలో చెరగని ముద్ర వేసిన అధికారులు ఎప్పటికీ గుర్తుండిపోతారని అన్నారు. కావూరి మారుతి పర్సనల్ విభాగంలో పనిచేస్తూ ఉద్యోగుల సంక్షేమం, సేవా సంబంధిత అంశాల సమర్థ నిర్వహణ, కార్మిక ▪యాజమాన్య సత్సంబంధాల పరిరక్షణ, పారదర్శక పరిపాలన, మానవ వనరుల అభివృద్ధి, ఉద్యోగుల సమస్యల



పరిష్కారంలో విశేష కృషి చేశారని కొనియాడారు. ఉద్యోగుల సంక్షేమ కార్యక్రమాల అమలు, పదోన్నతులు, బదిలీలు, సేవా సంబంధిత వ్యవహారాల నిర్వహణ, క్రమశిక్షణతో కూడిన పరిపాలన, సిబ్బంది మధ్య సమన్వయం, యువ ఉద్యోగులకు మార్గనిర్దేశం వంటి అనేక రంగాల్లో ఆయన అందించిన సేవలు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. తనకు అప్పగించిన ప్రతి బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ సహోద్యోగుల విశ్వాసాన్ని చూరగొన్నారని తెలిపారు.పదవీ విరమణ అనంతరం కూడా తన అనుభవాన్ని సమాజ సేవకు వినియోగిస్తూ కుటుంబ సభ్యులతో కలిసి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఆనందమయ జీవితం గడపాలని జనరల్ మేనేజర్ ఆకాంక్షించారు. సన్మానానికి స్పందించిన శ్రీ కావూరి మారుతి మాట్లాడుతూ, సింగరేణి సంస్థలో పనిచేయడం తన జీవితంలో మరపురాని అనుభవమని అన్నారు. ఉద్యోగ జీవితంలో తనకు అండగా నిలిచిన యాజమాన్యం, ఉన్నతాధికారులు, సహోద్యోగులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల ప్రతినిధులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతోనే తన విధులను విజయవంతంగా నిర్వర్తించగలిగానని పేర్కొంటూ, సింగరేణి సంస్థ మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో , ఏజీఎం (సివిల్) రవికుమార్ , ఏజీఎం (ఐ ఈ డీ ) జోతి , ఏరియా ఇంజనీర్ పి.వి సాంబశివరావు , డీజీఎం (ఎఫ్&ఏ) పి. రాజేశ్వర్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ మాటూరి రవీందర్ , ఏరియా సర్వే ఆఫీసర్ శైలేంద్ర కుమార్, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యామ్ సుందర్ , అన్ని డిపార్ట్మెంట్ల అధికారులు, గుర్తింపు సంఘం ఏ ఐ టి యు సి బ్రాంచ్ కార్యదర్శి మోట పలుకుల రమేష్, ప్రాతినిధ్య సంఘం ఐఎన్‌టియూసి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బి .మధుకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల దాహార్తిని తీర్చిన లయన్స్ అధ్యక్షులు



నారాయణపేట జూలై 31 (విజన్ ఆంధ్ర) దామరగిద్ద మండలం కానుకుర్తి గ్రామంలోని వీరాంజనేయ స్వామి దేవాలయం వద్ద భక్తులకు తాగునీటి ఇబ్బందులు ఉండటంతో, గ్రామస్థుల విజ్ఞప్తి మేరకు లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట ఆధ్వర్యంలో సుమారు రూ.1 లక్ష వ్యయంతో బోరు తవ్వించి,మోటారు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా శుక్రవారం బోరు మోటారును లయన్స్ క్లబ్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ హరినారాయణ్ భట్టాడ్ మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట అధ్యక్షులు రవి కుమార్ గౌడ్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,భక్తులకు తాగునీటి సౌకర్యం కల్పించడంతో పాటు . సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలను లయన్స్ క్లబ్ కొనసాగిస్తుందని తెలిపారు.అనంతరం లయన్స్ క్లబ్ సభ్యులకు ఆలయ కమిటీ తరపున వారికి శాలువా తో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు,దేవాలయ కమిటీ సభ్యులు లయన్స్ క్లబ్ సభ్యులు బసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అపూర్వ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

## ఉద్యమకారులను మోసం చేసిన కేసీఆర్

## ఉద్యమకారుల రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పిడమర్తి రవి




వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 31 ( విజన్ ఆంధ్ర ) : సెప్టెంబర్ 16 సాయంత్రం 5గంటలకు ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల తొలి దశ, మలిదశ ఉద్యమకారుల అపూర్వ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పిడమర్తి రవి పిలుపునిచ్చారు. శుక్రవారం ఉద్యమకారుల తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పిడమర్తి రవి వికారాబాద్ జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో కేసిఆర్ ఉద్యమకారులను గుర్తించలేదని ఆవేదనను వ్యక్తం చేశారు. కెసిఆర్ ప్రభుత్వం ఉద్యమకారులకు మోసం చేశాడని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి ప్రతి ఒక్కరికి 250 గజాల ప్లాటు ఇవ్వడం హర్షణీయం అని కొనియాడారు. సెప్టెంబర్ 16 లోపు తొలిదశ, మలిదశ ఉద్యమకారులను గుర్తించాలని, డిసెంబర్ వరకు ఆగలేమని స్పష్టం చేశారు.త్వరలో వికారాబాద్ జిల్లాలో ఉద్యమకారుల సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ఉద్యమకారులను గుర్తించి వారికి గుర్తింపు కార్డులను అందజేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు అండగా ఉంటుందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ఉద్యమకారులు కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుకు కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓంగోనిబై శ్రీనివాస్, రహీం, వసంత కుమార్, జిలాని, లక్ష్మణ్ చారి, ప్రకాష్ గౌడ్, మెట్లీ కృష్ణ, శివ, రాములు తదితరులు పాల్గొన్నారు.

# రోబోటిక్ సర్జరీ సాంకేతికత క్యాన్సర్ చికిత్సలో విప్లవాత్మక మార్పులు

## -యశోద ఆస్పత్రి సీనియర్ కన్సల్టెంట్ ఆంకాలజిస్ట్ డాక్టర్ రాజేష్ గౌడ్

సంగారెడ్డి బ్యూరో , జూలై: 31 (విజన్ ఆంధ్ర)మహిళల్లో గర్భాశయ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, పురుషుల్లో ప్రోస్టేట్ క్యాన్సర్, కిడ్నీ, కోలోరెక్టల్, ఊపిరితిత్తుల క్యాన్సర్ల చికిత్సలో రోబోటిక్ సర్జరీ సమర్థవంతమైన ఫలితాలు ఇస్తోందని యశోద ఆస్పత్రి సీనియర్ కన్సల్టెంట్ ఆంకాలజిస్ట్ డాక్టర్ రాజేష్ గౌడ్ అన్నారు. శుక్రవారం నాడు సంగారెడ్డిలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోబోటిక్



సర్జరీ సాంకేతికత క్యాన్సర్ చికిత్సలో విప్లవాత్మక మార్పులకు దారితీస్తోందని శస్త్రచికిత్సలతో పోలిస్తే రోబోటిక్ విధానంలో అత్యంత కచ్చితత్వంతో ఆపరేషన్లు నిర్వహించడంతో పాటు రోగులకు నొప్పి, రక్తస్రావం, కోలుకునే సమయం గణనీయంగా తగ్గుతుందని వివరించారు.రోబోటిక్ పద్ధతిలో కేవలం 8 మిల్లీమీటర్ల చిన్న రంధ్రాల ద్వారా శస్త్రచికిత్సలు నిర్వహించడం వల్ల శరీరంపై గాయాలు తక్కువగా ఉంటాయని, కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతికత, త్రీడీ విజన్, ప్రత్యేక పరికరాల సహాయంతో క్లిష్టమైన క్యాన్సర్ శస్త్రచికిత్సలను కూడా చేయగలుగుతున్నామని చెప్పారు. విజయవంతంగా మహిళల్లో గర్భాశయ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, పురుషుల్లో ప్రోస్టేట్ క్యాన్సర్, కిడ్నీ, కోలోరెక్టల్, ఊపిరితిత్తుల క్యాన్సర్ల చికిత్సలో రోబోటిక్ సర్జరీ సమర్థవంతమైన ఫలితాలు ఇస్తోందన్నారు. ముఖ్యంగా నరాలను సంరక్షించడం, మూత్ర నియంత్రణ, శారీరక సామర్థ్యాన్ని కాపాడడంలో ఈ విధానం ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.ఫైర్ ఫ్లోరోసెన్స్ ఇమేజింగ్, సెంటినెల్ లింఫ్ నోడ్ మ్యాపింగ్ వంటి ఆధునిక సాంకేతికతలతో క్యాన్సర్ కణాలను మరింత ఖచ్చితంగా గుర్తించే అవకాశం ఉందని తెలిపారు. తక్కువ నొప్పి, తక్కువ రక్తస్రావం, త్వరగా కోలుకోవడం, ఆస్పత్రిలో తక్కువ రోజులు ఉండాల్సి రావడం వంటి ప్రయోజనాల వల్ల రోబోటిక్ క్యాన్సర్ శస్త్రచికిత్సలపై రోగుల్లో విశ్వాసం పెరుగుతోందని డాక్టర్ రాజేష్ గౌడ్ వెల్లడించారు.

# రైతులు పంట మార్పిడి విధానాన్ని అవలంబించి ఆర్థికంగా లబ్ది పొందాలి జిల్లా కలెక్టర్ కె.హరిత

అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 31,(విజన్ ఆంధ్ర)రైతులు పంట మార్పిడి విధానంలో ప్రత్యామ్నాయ పంటల సాగు ద్వారా ఆర్థికంగా లబ్ధి పొందవచ్చని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. శుక్రవారం జిల్లాలోని కౌటాల మండలం తుమ్మిడిహెట్టి ప్రాంతంలో పంట సాగులో నాట్ల పరిస్థితిని రైతు కూలీలను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో రైతులు, వ్యవసాయ కూలీలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, మెరుపులు, ఉరుములు, వరద ప్రవాహాలు ఉన్న సమయంలో పొలాలలో పని చేసే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని, ఎలాంటి ప్రమాదకర పరిస్థితులు ఎదురైనా వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. వాతావరణ మార్పులు, ఎల్‌నినో ప్రభావం వంటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు పంటల ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అధిక నీటి అవసరం ఉన్న వరి పంటకు బదులుగా తక్కువ నీటి అవసరం ఉండే పత్తి, పప్పుధాన్యాలు, కూరగాయలు, ఆయిల్ పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని తెలిపారు. జిల్లాలో కొందరు రైతులు అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగిస్తూ వరితో పాటు పత్తి, మిరప తదితర పంటలను సాగు చేస్తున్నారని, ఇలాంటి



పంటల మార్పిడి విధానం ద్వారా రైతులు అధిక ఆదాయం పొందే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. రైతులకు పంటల వైవిధ్యీకరణ, ప్రత్యామ్నాయ పంటల సాగు, శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులపై విస్తృత అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అంతర్ పంటలను ప్రోత్సహించాలని ఇతర పంటల సాగుతో పాటు సంబంధిత మండల వ్యవసాయ అధికారుల సలహా సూచనలతో రైతులు అధిక దిగుబడులు వచ్చేలా చూసుకోవాలని తెలిపారు.

# తెలంగాణ ఉద్యమకారుడు గౌరగాళ్ల కృష్ణ కు ఘన సన్మానం



నారాయణపేట జూలై 31 (విజన్ ఆంధ్ర) నారాయణపేట జిల్లా కోస్గి మండలం బాలాభద్రాయప ల్లి గ్రామానికి చెందిన తెలం గాణ ఉద్యమకారుడు, సామాజిక కార్యకర్త గౌర గాళ్ల కృష్ణను తెలంగాణ రక్షణ సేన పార్టీ జిల్లా అధ్య క్షులు గవినోళ్ల శ్రీనివాస్ శుక్ర వారం ఘనంగా సన్మానిం చారు.ఈ సందర్భంగా గవి నోళ్ల శ్రీనివాస్ మాట్లాడు తూ, తెలంగాణ సాధన కోసం ఉద్యమంలో పాల్గొ న్న ఉద్యమకారులు సమాజానికి ఆదర్శంగా నిలుస్తా రని అన్నారు. గౌరగాళ్ల కృష్ణ గతంలో చేసిన ఉద్య మ సేవలు, ప్రస్తుతం సమా జ సేవలో చూపుతున్న నిబద్ధత అభినందనీయ మని పేర్కొన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజల మధ్య ఉంటూ సేవా కార్యక్ర మాలు కొనసాగించాలని గౌరగాళ్ల కృష్ణకు సూచించా రు. సమాజాభివృద్ధి, యువతలో చైతన్యం, ప్రజా హక్కుల పరిరక్షణ కోసం ప్రతి సామాజిక కార్యకర్త కృషి చేయాలని పిలుపు నిచ్చారు.ఈ సన్మానం సందర్భంగా గౌరగాళ్ల కృష్ణ మాట్లాడుతూ, తనపై చూపిన గౌరవానికి తెలంగా ణ రక్షణ సేన పార్టీ నాయక త్వానికి, జిల్లా అధ్యక్షులు గవి నోళ్ల శ్రీనివాస్‌కు కృత జ్ఞతలు తెలిపారు.ప్రజల కోసం మరింత అంకిత భావంతో పనిచేస్తానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం లో పల్లెబండ నర్సింలు, చింతనోళ్ల చిన్న లాలప్ప నర్సాపూర్, విట్లపూర్నర్సిములు.కేశవులు పాల్గొన్నారు.

# సీపీఎస్ రద్దు చేసిపాత పెన్షన్ ఓపీస్ పునరుద్ధరించాలి

## పి ఆర్ టి యు టీఎస్,జిల్లా అధ్యక్షులు యాదగిరి జనార్ధన్ రెడ్డి



నారాయణపేట, జులై 31 (విజన్ ఆంధ్ర) సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ ఓ పి ఎస్ పునరుద్ధరించాలని నారాయణపేట పిఆర్టియు జిల్లా అధ్యక్షులు యాదగిరి జనార్దన్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం నర్వ మండల పాఠశాలల్లో ముమ్మరంగా పి ఆర్ టి యు సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఆగస్టు 31 లోపు సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యాయుల అతి ప్రధాన సమస్య అయిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని (సీపీస్ ) తక్షణమే రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని (ఓపీస్ ) పునరుద్ధరించాలనిడిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల సామాజిక భద్రతతో ముడిపడి ఉన్న ఈ అంశంపై ప్రభుత్వం తక్షణమే స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలన్నారు. దీనితో పాటు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న 6 డియర్నెస్ అలవెన్స్ డి ఎలను వెంటనే విడుదల చేయాలని, కొత్త పీఆర్సీ పిఆర్సి ని కాలయాపన చేయకుండా అమలు చేయాలని కోరారు. రాబోయే ఆగస్టు 31 లోపు ఈ ప్రధాన డిమాండ్లను పరిష్కరించని పక్షంలో, జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమ కార్యాచరణను ప్రకటిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె వెంకట్ రెడ్డి,నర్వ మండల పి ఆర్ టి యు అధ్యక్షుడు సూరం వెంకటేష్, ప్రధాన కార్యదర్శి జి. హరీష్, గౌరవ అధ్యక్షుడు రాఘవ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడు మల్లేష్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి,సదన్ రావ్, వెంకటేశ్వర్లు, నర్వ మండల ఎంఈఓ జి.రామ్ రెడ్డి పెద్ద కడుమూరు కాంప్లెక్స్‌ప్రధానోపాధ్యాయులు భాగ్యలక్ష్మి , నర్వ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు సునీత, పాతర్చేడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య , కేజీబీవీ ఎస్.ఓ శిరీష, పి ఆర్ టి యు జిల్లా నాయకులు వేణుగోపాల్ రెడ్డి, ఉస్మాన్ మధుసూదన్ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో ఎఫెక్ట్‌పై అలర్ట్.. రైతులకు అవగాహన కల్పించాలి

## ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను మళ్లించాలి

## ఇంకుడు గుంతలు, ఇందిరమ్మ ఇళ్ల పనులు వేగవంతం చేయాలి: కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల, జులై 31(విజన్ ఆంధ్ర బ్యూరో):ఎల్‌నినో ప్రభావంపై రైతులు, ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావం, ప్రత్యామ్నాయ పంటలు, తెలంగాణ జలసిరి పనులు, ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై శుక్రవారం వ్యవసాయ, ఉద్యానవన, డీఆర్డీఏ, హౌసింగ్ అధికారులు, ఎంపీడీఓలతో టెలీకాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు.మండలాల వారీగా సాగు విస్తీర్ణం, ప్రస్తుతం సాగవుతున్న పంటల వివరాలను అడిగి తెలుసుకున్న కలెక్టర్.. పప్పుధాన్యాలు, కూరగాయలు, ఆయిల్‌పామ్, పండ్ల తోటల సాగును ప్రోత్సహించాలని సూచించారు. అవసరమైన విత్తనాలు, మొక్కలు రైతులకు అందుబాటులో ఉండేలా వ్యవసాయ, ఉద్యానవన శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఇంకుడు గుంతతెలంగాణ జలసిరి కింద జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలు, రెసిడెన్షియల్, విద్యా సంస్థల ఆవరణల్లో ఇంకుడు



గుంతలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల పరిధిలోని భవనాలు, ఇళ్లలోనూ ఇంకుడు గుంతలు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొత్త భవనాలకు అనుమతులు ఇచ్చే సమయంలో ఇంకుడు గుంతల ఏర్పాటును తప్పనిసరిగా పరిశీలించాలని స్పష్టం చేశారు.ప్రభుత్వ, ప్రైవేట్ బోర్‌వెల్స్ రీచార్జ్ పనులతో పాటు పంట కుంటలు, ఊట కుంటల నిర్మాణాలను వేగవంతం చేయాలని ఆదేశించారు. వర్షపు నీటిని సంరక్షించడం ద్వారా భూగర్భ జలాలను పెంచుకోవచ్చని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్లపై ప్రత్యేక దృష్టిఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసి నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని హౌసింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మొదటి దశలో మంజూరైన ఇళ్లలో ప్రారంభమైనవి, పూర్తయినవి, నిర్మాణ దశలో ఉన్న వాటి వివరాలను మండలాల వారీగా సమీక్షించారు. రెండో దశ లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం, నిర్మాణ సామగ్రిపై అవగాహన కల్పిస్తూ ఇళ్ల నిర్మాణానికి అధికారులు సహకరించాలని, ప్రతి ఇంటి నిర్మాణ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు.టెలీకాన్ఫరెన్స్‌లో హౌసింగ్ పీడీ వెంకట మాధవరావు, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా పంచాయతీ అధికారి జయశీల తదితరులు పాల్గొన్నారు.

## 8,500 రూ. కోట్ల ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి

### కలెక్టరేట్ ఎదుట బీసీ విద్యార్థి సంఘం ధర్నా..




సూర్యాపేట జూలై 31:(విజన్ ఆంధ్ర)రూ.8,500 కోట్ల ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి అని బిసి విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్, జిల్లా అధ్యక్షుడు పోలోజు మహేష్ చారి అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ర్యాగ అరుణ్ కుమార్ ఆదేశాల మేరకు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం విద్యార్థుల త్యాగాల ఫలితంగా ఏర్పడిందని, అలాంటి రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కాకపోవడం దురదృష్టకరమన్నారు. బకాయిలు చెల్లించకపోవడంతో అనేక ప్రైవేట్ కళాశాలలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, దీంతో ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలను విడుదల చేయాలని, లేనిపక్షంలో తమ సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాలో జనసేవ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తగుళ్ల జనార్దన్ యాదవ్, టీఆర్వీఎస్ జిల్లా అధ్యక్షుడు మడిపెల్లి సాయితేజ, యశ్వంత్, మనోజ్, ఉమేష్, చింటు, రమ్య, లక్ష్మి, ప్రణవి, నరేష్, సతీష్, శశిప్రీతం తదితరులు పాల్గొన్నారు.

## నిబద్ధతతో సేవలందించిన సైదుల్ రెడ్డికి ఘన వీడ్కోలు

### పంచాయతీరాజ్ ఈఈ సైదుల్ రెడ్డి ఉద్యోగ విరమణ కార్యక్రమం పాల్గొన్న కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



హనుమకొండ బ్యూరోచీఫ్ జూలై 31(విజన్ ఆంధ్ర)హనుమకొండ జిల్లా పంచాయతీరాజ్ శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్ (ఈఈ) సైదుల్ రెడ్డి శుక్రవారం ప్రభుత్వ సేవల నుంచి ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ఆత్మీయ వీడ్కోలు, సన్మాన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి పాల్గొని సైదుల్ రెడ్డి, ఆయన సతీమణి అనసూర్య దంపతులను పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ సేవలో సైదుల్ రెడ్డి నిబద్ధతతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి శాఖ అభివృద్ధికి చేసిన సేవలు ప్రశంసనీయమని అన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం కూడా ఆరోగ్యంగా, ఆనందంగా కుటుంబ సభ్యులతో కలిసి సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సహచరులు సైదుల్ రెడ్డిని ఘనంగా సన్మానించి, ఆయనకు ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేస్తూ భావి జీవితం సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షించారు.

## కొత్తగా రూ.4.5 లక్షల కోట్ల విలువైన పథకాలు, ప్రాజెక్టులు

### ప్రధానమంత్రి సూర్య సరోవర్ యోజనకు 5,070 కోట్లు
### పిఎం కిసాన్ సమ్మాన్ నిధికి 3,15,614 కోట్ల రూపాయలు
### కేబినేట్ నిర్ణయాలను వెల్లడించిన అశ్వినీ వైష్ణవ్

న్యూఢిల్లీ,జూలై31:కేంద్ర కేబినెట్ నేడు రూ.4.5 లక్షల కోట్ల విలువైన పథకాలు, ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. ఈ వివరాలను మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. మొత్తం 4,50,988 కోట్ల రూపాయల కేటాయింపునకు కేబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు. ప్రధానమంత్రి సూర్య సరోవర్ యోజనకు 5,070 కోట్ల రూపాయలు కేటాయించామని చెప్పారు. ఇప్పటికే తలసరి సౌర విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంలో భారత్ మొదటి స్థానంలో ఉందని మంత్రి అన్నారు. ఈ పథకం కింద డ్యామ్‌లు, సరస్సులపై ఫ్లోటింగ్ సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి 5000 మెగా వాట్స్ విద్యుత్ ఉత్పత్తి చేసేలా లక్ష్యాన్ని నిర్దేశిరచుకున్నామని అన్నారు. రాబోయే ఐదేళ్లల్లో ఎ÷-లోటింగ్ సోలార్ ప్యాసెల్ విద్యుత్ ఉత్పత్తిని 7 రెట్లు పెంచుతామని చెప్పారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధికి 3,15,614 కోట్ల రూపాయలు కేటాయించి నట్టు మంత్రి తెలిపారు. 2026-2030 మధ్య కాలానికి ఈ మొత్తాన్ని కేటాయించినట్టు తెలిపారు. ఇక సముద్ర మంథన్ పథకానికి 84,084 కోట్ల రూపాయలను కేంద్రం కేటాయించింది. 2030-31 వరకూ ఈ మొత్తాన్ని వినియోగించనున్నారు. సముద్రం అడుగున దాగున్న ముడిచమురు, సహజవాయువు వనరుల గుర్తింపు కోసం కేంద్రం ఈ పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. ఖేలో ఇండియా పథకానికి సంబంధించి కేంద్రం రాబోయే ఐదేళ్ల కాలానికి రూ.29,054 కోట్లు కేటాయించిందని కూడా మంత్రి తెలిపారు. యూనీ డైరెక్షనల్ ట్విన్ ట్యూబ్ టన్నుల్స్ నిర్మాణానికి 9,779 కోట్ల రూపాయలు కేటాయించామని చెప్పారు.

## భద్రాచలం వద్ద రెండవ ప్రమాద హెచ్చరిక యంత్రాంగం హై అలర్ట్

కొత్తగూడెం బ్యూరో ఆగస్టు 01(విజన్ ఆంధ్ర)భద్రాచలం వద్ద గోదావరి నదికి రెండో ప్రమాద హెచ్చరిక జారీ కావడంతో జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠతో కలిసి శుక్రవారం వరద పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. విస్తా కాంప్లెక్స్ స్లూయిస్, కరకట్ట, స్నానఘాట్లు, కూనవరం భద్రాచలం ప్రధాన రహదారి ప్రాంతాలను సందర్శించి అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.

విస్తా కాంప్లెక్స్ స్లూయిస్ వద్ద వరద నీటి పారుదల, మోటార్ల పనితీరును సమీక్షించిన కలెక్టర్, నీరు వేగంగా బయటకు వెళ్లేలా మోటార్లను నిరంతరం నిర్వహించాలని సూచించారు. అనంతరం కరకట్టపై నుంచి వరద ఉధృతిని పరిశీలించి, గోదావరిలోకి ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజలను అనుమతించరాదని, ప్రమాద ప్రాంతాల్లో నిరంతర నిఘా కొనసాగించాలని పోలీసు, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాల కారణంగా గోదావరి నీటిమట్టం శుక్రవారం 48 అడుగులకు చేరి రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం 11,44,645 క్యూసెక్కుల వరద నీరు దిగువకు ప్రవహిస్తోందని, నీటిమట్టం 53 అడుగులకు చేరితే మూడో



ప్రమాద హెచ్చరిక జారీ చేస్తామని వెల్లడించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయాలని, అవసరమైతే వెంటనే పునరావాస కేంద్రాలకు తరలించేలా అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉంచామని చెప్పారు. పునరావాస కేంద్రాల్లో తాగునీరు, ఆహారం, విద్యుత్, పారిశుధ్యం, వైద్య సేవలు, మహిళలు, చిన్నారులు, వృద్ధులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో రెవెన్యూ, పోలీసు, ఇరిగేషన్, మున్సిపల్, వైద్య, విద్యుత్ తదితర శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. భద్రాచలం ఫ్లడ్ కంట్రోల్ రూమ్ 24 గంటల పాటు పనిచేస్తోందని, అత్యవసర పరిస్థితుల్లో 08744-241950 లేదా 9392919743 (వాట్సాప్) ద్వారా సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. వదంతులను నమ్మకుండా అధికారిక సమాచారాన్నే విశ్వసించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ, వరద ఉధృతి అధికంగా ఉన్నందున ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గోదావరిలోకి దిగరాదని, సెల్ఫీలు, వీడియోల కోసం ప్రమాద ప్రాంతాలకు వెళ్లి ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టుకోవద్దని హెచ్చరించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే ఫ్లడ్ కంట్రోల్ రూమ్ లేదా 100 నంబర్‌కు సమాచారం అందించాలని సూచించారు. జిల్లా పోలీసు యంత్రాంగం ఇతర శాఖలతో సమన్వయంతో ప్రజల భద్రతకు అన్ని చర్యలు చేపడుతోందని తెలిపారు.

## అబ్దుల్లాపూర్‌మెట్ మండల అభివృద్ధికై సమగ్ర ప్రణాళిక

### -విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన అధికారులపై ఎమ్మెల్యే తీవ్రస్థాయిలో ఆగ్రహం
### -తీరు మార్చుకోకపోతే మీకు నచ్చిన కాడికి బదిలీ చేసుకోండి
### -ప్రజా సంక్షేమానికై కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు, ప్రతి గడపకు తీసుకెళ్లండి
### -మండల పరిషత్ సమావేశంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

రంగారెడ్డి జిల్లా బ్యూరో/అబ్దుల్లాపూర్ మెట్ జూలై 31 (విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షల మేరకు ప్రభుత్వం కొలువుదీరినప్పటి నుండి నేటి వరకు కూడా నిరంతరం ప్రజా సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్న కొంతమంది అధికారుల వ్యవహార శైలితో పథకాలు నిరుపేదలకు అందడం లేదని, అందుకు అలసత్వం వహించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో అవినీతి, ప్రభుత్వ భూములకు కబ్జాలు, అక్రమ వసూళ్ల దందాకు ఎవరు పాల్పడిన కూడా,




చివరికి కాంగ్రెస్ పార్టీ నాయకులకు గానీ, నేను అయినా సరే కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. శుక్రవారం హయత్ నగర్ లోని అబ్దుల్లాపూర్ మెట్టు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల సమగ్ర అభివృద్ధి ప్రత్యేక రివ్యూ సమావేశానికి ఎమ్మెల్యే ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 14 గ్రామపంచాయతీలో నెలకొన్నటువంటి ప్రజా సమస్యలు, అధికారులు తీసుకున్నటువంటి చర్యలు, గ్రామ సర్పంచులు వెల్లడించినటువంటి ప్రజా సమస్యలు, అధికారుల నిర్లక్ష్య వైఖరి, ప్రభుత్వ భూముల కాబ్జాలు, చెరువులు,పంట కాలువల కబ్జాలు, శాంతి భద్రతల పరిరక్షణ, త్రాగునీరు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, విద్యుత్, విద్యా, వైద్యం, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, ఉద్యోగులు సిబ్బంది యొక్క పనితీరు, మండల ప్రత్యేక అధికారి యొక్క పనితీరు, ఎంపీడీవో ఇతర ఉన్నతాధికారుల యొక్క చర్యలపై ఎమ్మెల్యే దాదాపు నాలుగు గంటలకుపైగా విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా కొంతమంది అధికారులు వ్యవహరించిన తీరుపై ఎమ్మెల్యే తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసి, హెచ్చరికలు జారీ చేశారు. ప్రభుత్వం జీవితం తీసుకుంటున్నటువంటి అధికారులు బాధ్యతాయుతంగా పనులు చేయకపోతే ఎట్టి పరిస్థితుల్లో తానే ఉపేక్షించనని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్నటువంటి ప్రతి ప్రభుత్వ పథకాలను నిరుపేదలకు అందించవలసిన బాధ్యత అధికారులు, ప్రజా ప్రతినిధులకు స్పష్టంగా ఉందని గుర్తుంచుకోవాలన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో నెలకొన్నటువంటి ఏ సమస్య అయినా సరే, పరిష్కరించాల్సిన అంశంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ప్రతి నెలలో 45 రోజుల కాలపరిమితితో మండల సమీక్ష సమావేశం ఖచ్చితంగా ఉంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సిబ్బంది సమన్వయంతో మండల అభివృద్ధికి ముందుకు నడవాలని ఎమ్మెల్యే సూచించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అభివృద్ధికి బాటలు వేశానని, రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని ఎమ్మెల్యే తెలిపారు. బాధ్యతాయుతమైనటువంటి విధులు నిర్వహించినప్పుడే ప్రగతి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో శ్రీవాణి, మండల ప్రత్యేక అధికారి శ్రీకాంత్ రెడ్డి, మండల ఎమ్మార్వో బి సుదర్శన్ రెడ్డి, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, బాటసింగారం ఎఫ్‌ఎస్‌సీఎస్ చైర్మన్ జైపాల్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ భాస్కరాచారి, రాజకీయపక్షాల నేతలు, అన్ని ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలిలేదంటే రాష్ట్రవ్యాప్త ఉద్యమం తప్పదు: టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్

వికారాబాద్ జిల్లా బ్యూరో, జులై 31 (విజన్ ఆంధ్ర): జర్నలిస్టుల సంక్షేమం, ముఖ్యంగా ఇళ్ల స్థలాల సాధన కోసం తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఖఔజీ-ఎ143) ఆధ్వర్యంలో నిరంతరం పోరాటం కొనసాగిస్తామని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీలన్నింటినీ తక్షణమే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈరోజు వికారాబాద్ జిల్లా కేంద్రంలో టీయూడబ్ల్యూజే జిల్లా అడహాక్ కమిటీ కన్వీనర్ ఆసీఫ్ హుస్సేన్ ఆధ్వర్యంలో జిల్లా సన్నాహక సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి వికారాబాద్, కోడంగల్, పరిగి, తాండూర్ డివిజన్ల నుంచి పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆస్కాని మారుతి సాగర్ మాట్లాడుతూ, వికారాబాద్ జిల్లాలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపును ప్రభుత్వం అత్యవసరంగా చేపట్టాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబించడం విచారకరమని పేర్కొన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. అనంతరం జరిగిన సమావేశంలో టీయూడబ్ల్యూజే సంస్థ బలోపేతం, సభ్యత్వ విస్తరణ, జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, జిల్లా వ్యాప్తంగా మండల మరియు డివిజన్ స్థాయి కమిటీల ఏర్పాటు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర కోశాధికారి యేగానంద్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు తిరుపతి నాయక్, జిల్లా నాయకులు రవీందర్, ఆసీఫ్ హుస్సేన్,




ప్రహ్లాదాచారి, శ్రీనివాస్, నర్సిములు, ఆనంద్, జావీద్, రాజు, బస్వరాజ్, సంతోష్, మల్కయ్య గౌడ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు. వికారాబాద్ జిల్లా టీయూడబ్ల్యూజే నూతన అడహాక్ కమిటీ ఏకగ్రీవ ఎన్నికఈ సమావేశంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఖఔజీ-ఎ143) వికారాబాద్ జిల్లా నూతన అడహాక్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కన్వీనర్‌గా:ఎం. రవీందర్‌కో-కన్వీనర్లుగా:ప్రహ్లాదాచారి, శ్రీనివాస్, నర్సిములు, ఆనంద్, జావీద్, రాజు, బస్వరాజ్, సంతోష్, మల్కయ్య గౌడ్, కృష్ణ, రాజేందర్ గౌడ్లను జిల్లా జర్నలిస్టులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా టీయూడబ్ల్యూజేను మరింత బలోపేతం చేయడంతో పాటు జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, సభ్యత్వ విస్తరణ, సంక్షేమ కార్యక్రమాల అమలుకు కృషి చేయాలని సమావేశం నిర్ణయించింది.

## డీఎస్సీ నియామకాల్లో జరిగిన అక్రమాలపై సిబిఐ విచారణ జరిపించాలని డిఆర్ఓ కు వినతి పత్రం అందించిన వైసీపీ నాయకులు



కడప, జూలై 31 (విజన్ ఆంధ్ర) రాష్ట్రవ్యాప్తంగా మెగా డీఎస్సీ నియామకాల్లో జరిగిన అక్రమాలపై సమగ్ర సిబిఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఉదయం జిల్లా వైసీపీ అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో సిఇసి సభ్యులు కే సురేష్ బాబు, మాజీ ఎమ్మెల్యే అంజాద్ భాష, బద్వేలు ఎమ్మెల్యే డాక్టర్ సుధా, కలెక్టరేట్లోని జిల్లా రెవెన్యూ అధికారి మల్లికార్జునడు కు వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా పేరు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత అనేక అవినీతి అక్రమాలకు పాల్పడుతూ విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారని, మెగా డీఎస్సీలో జరిగిన అవినీతిపై సిబీఐ చేత విచారణ జరపాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు, రమేష్ యాదవ్, రామ సుబ్బారెడ్డి, రామచంద్రారెడ్డి, ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, కమలాపురం నియోజకవర్గ పరిశీలకుడు వెంకట సుబ్బారెడ్డి, మాజీ మేయర్ పాక సురేష్, తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కారానికి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా పాదయాత్ర

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఏం బాల్ నరసింహ,

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర) జులై 31నియోజకవర్గంలో మొత్తంజిల్లా,కేంద్రంలోని లక్ష్మీనాచారి భవన్, సిపిఐ పార్టీ కార్యాలయంలో నాగర్ కర్నూల్ నియోజక వర్గ స్థాయి క్యా కార్యకర్తల సమావేశం పి కృష్ణాజి, అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమానికిముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహ మాట్లాడుతూ ఢిల్లీలో నీట్ పేపర్ లీకేజ్ పైన విద్యార్థులు యువకుల ఆధ్వర్యంలో జరిగిన మహత్తర ఉద్యమాన్ని తక్కువచేసిమాట్లాడినటువంటి బిజెపి పార్లమెంటు సభ్యురాలుఅయినటువంటి కంగనా రనౌత్ ను వెంటనే అరెస్టు చేసి పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయాలని అదేవిధంగా రాముడు పేరుతో అధికారంలోకి వచ్చి రాముని గుడి యొక్క చెందాలను నిధులను దోచుకున్నటువంటి దొంగలు బిజెపి వారిని వారికి చిత్తశుద్ధి ఉంటే దేశ ప్రజలకు హిందువులకు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆగస్టు 6 నుండి 14 వరకు జాతీయ సమితి పిలుపులో భాగంగా నాగర్కర్నూలుయోజకవర్గం అంతా పాదయాత్రలు చేయనున్నట్లు పేర్కొన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ పాదయాత్రలో కేంద్ర ప్రభుత్వం యొక్క వైఫల్యాలను ఎండగడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలలో ఒకటి రెండు తప్ప మిగతా ఏ పథకాలు కూడా కూడా అమలు కావడం లేదు



కావున 6 గ్యారంటీల అమలు కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను, యువతను ఉచిత హామీలు సంక్షేమ పథకాల పేరుతో ఏ విధంగా మోసం చేస్తున్నాయో ప్రజలకు వివరిస్తూ గ్రామాలలో ఉన్న సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారం కోసం ప్రజలను చైతన్యం చేసి ప్రభుత్వాలపై తిరుగుబాటు చేసే విధంగా ఈ పాదయాత్రలుకొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు,ఈకార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమీషన్ సభ్యులు హెచ్ ఆనందు జి,సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వార్ల వెంకటయ్య, కే కేశవులు గౌడ్,సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మర్యాద వెంకటయ్య, మారేడు శివ శంకర్, సూర్య శంకర్ గౌడ్,దాసరి బాలమురళీకృష్ణ, తెలకపల్లి మండల కార్యదర్శి వి రవీందర్, తాడూరు మండల కార్యదర్శి, ఎండి, కుతుబ్దిన్, మండల సహాయ కార్యదర్శి ఈర్ల భూపేష్, మధు గౌడ్, మండల నాయకులు ఉషమ్మ సాయిలు,గొర్ల సత్యం చిన్నపాగ శ్రీనివాసులు, చెన్నయ్య, బుగ్గ స్వామి, కొత్త రామస్వామి,తదితరులు పాల్గొన్నారు,

## ముగిసిన దక్షిణాదిలోనే అతిపెద్ద జీసీసీ-ఏఐ సమ్మిట్-26

హైదరాబాద్, జూలై 31 (విజన్ ఆంధ్ర) : హైసియా, 3 ఏఐ సంయుక్తంగా నిర్వహించిన దక్షిణాదిలోనే అతిపెద్ద జిసిసిఎక్స్ హైదరాబాద్-26 సమ్మిట్ హెచ్ఐసీసీ-నోవోటెల్‌లో ముగిసిందని హైసియా అధ్యక్షుడు ఫ్లైట్ లెఫ్టినెంట్ బిపిన్ పెండ్యాల శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 3 ఏఐ సీఈఓ సమీర్ ధనరాజానీ తో కలిసి ఆయన మాట్లాడుతూ 1,200 మందికి పైగా ప్రతినిధులు, 70 మందికి పైగా గ్లోబల్ ఇండస్ట్రీ లీడర్లు పాల్గొన్న ఈ సదస్సులో పీడబ్ల్యూసీ శ్వేతపత్రాన్ని విడుదల చేసి జీసీసీ వన్ అవార్డ్స్-26 ప్రదానం చేసినట్లు చెప్పారు. పలు పరిశ్రమలకు చెందిన ప్రముఖులు పాల్గొని ఏఐ-నేటివ్ జీసీసీలు, ఏజెంటిక్ ఏఐ, సైబర్ సెక్యూరిటీ, ఏఐ గవర్నెన్స్, హ్యూమన్-ఏఐ భాగస్వామ్యం, ఇంజినీరింగ్ ట్రాన్స్‌ఫార్మేషన్ అంశాలపై చర్చించినట్లు తెలిపారు.

## నర్సంపేటకు చేరుకున్న పెద్ద భౌతిక కాయం

### అభిమన నేతకు నివాళి కోసం భారీగా తరలివచ్చిన జనం

వరంగల్,జూలై31: నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పెద్ది సుదర్శన్ రెడ్డి భౌతిక కాయం నర్సంపేటకు చేరుకుంది. ఆయన భౌతికకాయాన్ని సందర్శించేందుకు ప్రజలు, అభిమానులు, పార్టీ నాయకులు భారీగా తరలివచ్చారు. తమ అభిమాన నాయకుడిని చివరిసారిగా చూసి పలువురు భావోద్వేగానికి గురయ్యారు. దీంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో విషాదఛాయలు అలుముకున్నాయి. తీవ్ర అస్వస్థతతో సికింద్రాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో ఐదు రోజులుగా చికిత్స పొందుతున్న పెద్ది సుదర్శన్ రెడ్డి గురువారం అర్ధరాత్రి 12.50 గంటల తర్వాత తుదిశ్వాస విడిచారు. జూలై 26వ తేదీన ఉదయం హనుమకొండలోని తన నివాసంతో పెద్ది సుదర్శన్ రెడ్డి తీవ్ర అస్వస్థతకు గురవ్వడంతో తొలుత స్థానిక ఆస్పత్రికి, ఆ తర్వాత సికింద్రాబాద్‌లోని యశోద ఆస్పత్రికి తరలించారు. వైద్యులు తీవ్రంగా ప్రయత్నించినప్పటికీ ఆయన్ను కాపాడలేకపోయారు. తెలంగాణ ఉద్యమంలో పెద్ది సుదర్శన్ రెడ్డి కేసీఆర్ వెన్నంటే ఉన్నారు. వరంగల్ జిల్లా నుంచి తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. తెలంగాణ సాధనకు అండగా నిలిచిన ఆదర్శ నాయకుడైన సుదర్శన్ రెడ్డి, 1974 ఆగస్టు 6న ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నల్లబెల్లి గ్రామంలో జన్మించారు. ఆయన 2001లో తెలంగాణ రాష్ట్ర సమితి (ప్రస్తుతం బీఆర్ఎస్) తరఫున జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం (జెడ్పీటీసీ) సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఆయన 2004లో టీఆర్ఎస్ జిల్లా పార్టీ కన్వీనర్‌గా ఎన్నికై, ఆ తర్వాత 2002లో రాష్ట్ర పార్టీ కన్వీనర్‌గా నామినేట్ అయ్యారు.

# ఉద్యాన పంటలు, పాడి పరిశ్రమ, కూరగాయల సాగు, ఆయిల్ పామ్‌పై రైతులకు అవగాహన కల్పించాలి

## వ్యవసాయ, ఉద్యాన శాఖల పనితీరుపై జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ సమీక్ష

నాగర్‌కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): జులై 31 జిల్లా లో వ్యవసాయ, ఉద్యాన శాఖల ద్వారా అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలవుతున్నాయా లేదా అనే అంశంపై జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ శుక్రవారం సాయంత్రం వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, పాడి పరిశ్రమల శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్‌లో జరిగిన ఈ సమావేశంలో వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక శాఖల అధికారులు పాల్గొన్నారు. రైతులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాల అమలు, సబ్సిడీల పంపిణీ, పంటల విస్తరణ, అవగాహన కార్యక్రమాలు, రైతుల సమస్యలు తదితర అంశాలపై శాఖల వారీగా మండలాల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....., రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఆ దిశగా ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకం అర్హులైన రైతులకు సకాలంలో చేరేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని ఆదేశించారు. రైతులు ప్రభుత్వ పథకాలపై సరైన సమాచారం లేక నష్టపోయే పరిస్థితి తలెత్తకుండా గ్రామస్థాయిలోనే విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మండల వ్యవసాయ శాఖ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ మాట్లాడుతూ..ప్రతి ఏ.ఈ.ఓ తమ క్లస్టర్ లోని రైతులు 100 ఎకరాల్లో కూరగాయలు సాగు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్




ఆదేశించారు. కూరగాయల సాగు చేస్తే రైతులకు ఒక ఎకరానికి 3000 రూపాయల నుండి 5000 రూపాయల వరకు రాయితీ ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. క్షేత్రస్థాయిలో రైతులను నేరుగా కలుసుకుని వారి సమస్యలను తెలుసుకొని, వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అందిస్తున్న వివిధ రకాల రాయితీలు, సబ్సిడీలు, ప్రోత్సాహక పథకాలు పారదర్శకంగా అర్హులైన రైతులకు అందేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, సాంకేతిక సూచనలు, వ్యవసాయ సలహాలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచాలని సూచించారు. ముఖ్యంగా ఉద్యాన పంటల సాగు విస్తరణపై ప్రత్యేక దృష్టి సారించాలని, కూరగాయల సాగు ద్వారా రైతులు తక్కువ వ్యవధిలో అధిక ఆదాయం పొందే అవకాశాలు ఉన్నందున ఉద్యాన శాఖ అధికారులు రైతులను ప్రోత్సహించాలని సూచించారు. ప్రభుత్వం ఉద్యాన పంటలకు అందిస్తున్న సబ్సిడీలు, డ్రిప్ ఇరిగేషన్, మొక్కల పంపిణీ, ఇతర ప్రోత్సాహకాలపై రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని ఆదేశించారు. అదేవిధంగా ఆయిల్ పామ్ సాగును ప్రభుత్వం ప్రత్యేకంగాప్రోత్సహిస్తోందని, ఈ పంట సాగు వల్ల రైతులకు దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయం లభించే అవకాశం ఉందని తెలిపారు. ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, మొక్కల పంపిణీ, నిర్వహణ విధానాలు, మార్కెటింగ్సదుపాయాలపై రైతులకు గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఉద్యాన శాఖ అధికారులకు సూచించారు. ఆయిల్ పామ్ సాగుకు అనుకూలమైన ప్రాంతాలను గుర్తించి రైతులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వ్యవసాయ, ఉద్యాన శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ రైతులకు మెరుగైన సేవలు అందించాలని, ప్రతి మండలంలో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ రైతులతో నిరంతరం మమేకమై ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలని, పంటల పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించి అవసరమైన సాంకేతిక సూచనలు అందించాలని చెప్పారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించడం అధికారుల బాధ్యత అని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదని, ప్రతి దరఖాస్తును నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. రైతులు ప్రభుత్వంపై నమ్మకం పెంచుకునేలా పారదర్శకంగా సేవలు అందించాలని, అర్హులైన ఒక్కరైతు కూడా ప్రభుత్వ పథకాల ప్రయోజనాలకు దూరం కాకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, హార్టికల్చర్ అధికారి వెంకటేశం, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జ్ఞాన శేఖర్ ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# పరిశుభ్రతే ధ్యేయంవ్యాధుల నివారణే లక్ష్యం

## వనపర్తిలో ఫ్రైడే-డ్రైడే తనిఖీ చేసిన కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఎవనపర్తి జిల్లా ప్రతినిధి,జులై 31 (విజన్ ఆంధ్ర)పురపాలికల్లో దోమల వ్యాప్తిని అరికట్టేందుకు నీటి నిల్వలను తక్షణమే తొలగించి, డ్రైనేజీలు, పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. శుక్రవారం వనపర్తి పట్టణంలోని తెలుగువాడ ప్రాంతంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఫ్రైడే-డ్రైడే' కార్యక్రమాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పిస్తున్న తీరును, కాలనీలోని పారిశుధ్య పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. దోమలు వృద్ధి చెందకుండా నీరు నిల్వ ఉన్న ప్రాంతాలను పూర్తిగా తొలగించి, పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించాలి. వీధులు, కాలనీల్లో చెత్త పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు తొలగిస్తూ పారిశుధ్య ప్రమాణాలు పాటించాలి. అధికారులు నిరంతర పర్యవేక్షణ ద్వారా ఫ్రైడే-డ్రైడే కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఎఈ తనిఖీ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాయినాథ్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, స్థానిక కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్, ఆరోగ్యశాఖ సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# యువత లాభదాయకమైన వ్యవసాయ ఆధారిత వ్యాపారాలను ఎంచుకోవాలని

## జిల్లా అదనపు కలెక్టర్ బి. నర్సింగరావు

గద్వాల జూలై 31 (విజన్ ఆంధ్ర బ్యూరో)గ్రామీణ యువత,మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగాలంటే పుట్టగొడుగుల పెంపకం వంటి లాభదాయకమైన వ్యవసాయ ఆధారిత వ్యాపారాలను ఎంచుకోవాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. నర్సింగరావు సూచించారు. యూనియన్ బ్యాంక్ ఆర్‌సెటి (రూరల్ సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ =ాజు×), జోగులాంబ గద్వాల ఆధ్వర్యంలో నిర్వహించిన 10 రోజుల పుట్టగొడుగుల పెంపకం శిక్షణ కార్యక్రమం ముగింపు సందర్భంగా శుక్రవారం నిర్వహించిన సర్టిఫికెట్ పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం జూలై 22 నుండి 31 వరకు ఆఫ్‌సైట్ బ్యాచ్‌గా నిర్వహించగా,26 మంది అభ్యర్థులు విజయవంతంగా శిక్షణ పూర్తి చేసి సర్టిఫికెట్లు అందుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,పుట్టగొడుగుల పెంపకం తక్కువ పెట్టుబడితో ప్రారంభించి అధిక ఆదాయం పొందే అవకాశాలు ఉన్న రంగమని తెలిపారు. శిక్షణ పొందిన యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా స్వయం ఉపాధి ద్వారా ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. శిక్షణ ద్వారా పొందిన నైపుణ్యాలను ఆచరణలో పెట్టి వ్యాపారవేత్తలుగా ఎదగాలని సూచించారు. సాంప్రదాయ ఉద్యోగాలపై మాత్రమే ఆధారపడకుండా స్వంత స్టార్టప్‌లను



ప్రారంభించి, వాణిజ్య స్థాయిలో ఉత్పత్తిని విస్తరించాలని తెలిపారు. పెరుగుతున్న ఆహార, పోషకాహార అవసరాలను దృష్టిలో ఉంచుకుని మార్కెట్ అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తి చేసి, సరఫరా వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు అధిక డిమాండ్ ఉన్న ప్రాంతాలకు సరఫరా, ఎగుమతుల అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. అదేవిధంగా, వ్యాపార స్థాపన,విస్తరణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక పథకాలు, బ్యాంకుల రుణ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ కలందర్ బాషా,రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఎస్సీ కార్పొరేషన్) రమేష్, బోటనీ విభాగాధిపతి డాక్టర్ కరుణాకర్,లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఎల్.శ్రీనివాసరావు,డిస్ట్రిక్ట్ స్కిల్ ట్రైనింగ్ ఆఫీసర్ రాహుల్, యూనియన్ ఆర్‌సెటి డైరెక్టర్ డి.ఎం.శ్రీనివాస్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# యువతి మిస్సింగ్

మల్కాజిగిరి, జూలై 31,(విజన్ ఆంధ్ర): ఇంట్లో ఎవరూ లేని సమయంలో బయటకు వెళ్లి పోయిన ఓ యువతి అదృశ్యమైంది. నేరేడ్‌మెట్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగిన ఈ సంఘటన వివరాలిలా ఉన్నాయి. నేరేడ్‌మెట్ సీబీఎన్ కాలనీకి చెందిన సంతు సర్కార్ కార్పెంటర్ గా పని చేస్తున్నాడు. ఆయన భార్య అనుజులా బీ లిరువురు ఈ నెల 30న తమ పనుల నిమిత్తం ఇంటి నుండి బయటకు వెళ్లారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆయన కుమార్తె పారుల్ ఖాతున్ ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఆమె ఆచూకీ కోసం బంధుమిత్రులు



ఇళ్లలో వాకబు చేసినా ఫలితం కానరాలేదు. దీంతో బాధితుడు సంతు సర్కార్ నేరేడ్ మెట్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. ఆయన ఇచ్చిన ఫిర్యాదు మేరకు నేరేడ్ మెట్ పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. తన కుమార్తె అదృశ్యానికి, ఆమె స్నేహితుడు రామిన్ కారణమని, ఆయనపై బాధితుడు అనుమానం వ్యక్తం చేశాడు. తన కుమార్తె ఒక క్యాబ్ బుక్ చేసుకుని రామిన్ తోనే కలిసి ఇంటి నుండి వెళ్లిందని ఆయన పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. కేసును ఏఎస్ఐ సత్య నారాయణ దర్యాప్తు చేస్తున్నారు

# మల్కాజిగిరి శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాలకు హాజరు కండి

## ఆలయ బోనాల పండుగ కు రూ 5 లక్షల నిధులు ఇవ్వాలని దేవాదాయ శాఖ మంత్రికి మైనంపల్లి ఫోన్ మైనంపల్లికి కృతజ్ఞతలు తెలిపిన ఆలయ కమిటీ

మల్కాజిగిరి, జూలై 31, (విజన్ ఆంధ్ర): పాత మల్కాజిగిరి శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయ కమిటీ వారు శుక్రవారం మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావును వారి నివాసంలో కలిశారు. ఆగస్టు 9న మల్కాజిగిరి లో జరిగబోయే శ్రీ ఉజ్జయిని మహంకాళి బోనాల ఉత్సవాలకు హాజరు కావాలని కోరుతూ ఆయనకు ఆహ్వాన పత్రికను ఆలయ కమిటీ వారు అందించారు. గతంలో ఆలయ బోనాల పండుగకు రూ 2 లక్షల 20 వేల రూపాయలను అందించారని, ఈసారి నిధులను పెంచేలా చూడాలని వారు, మైనంపల్లిని కోరారు. దీనికి వెంటనే స్పందించిన మైనంపల్లి హనుమంతరావు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు



ఫోన్ లో మాట్లాడి మల్కాజిగిరి శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయానికి మల్కాజిగిరి లో పేరు ఉన్న ప్రధాన దేవాలయమని, నిధులు పెంచాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన మంత్రి 5 లక్షల రూపాయలు అందేలా చూస్తానని చెప్పినట్లు ఆలయ కమిటీ వారు తెలిపారు. బోనాల నిధులు పెంచిన మాజీ ఎమ్మెల్యేమైనంపల్లి హనుమంత రావు చూపిన చొరవకు ఆలయ కమిటీ వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# బీఆర్ఎస్‌లో చేరిన వాజ్‌పేయి నగర్ బీజేపీ యువకులు

మల్కాజిగిరి, జూలై 31, విజన్ ఆంధ్ర : వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని వాజ్‌పేయి నగర్‌కు చెందిన పలువురు బీజేపీకి చెందిన పలువురు యువకులు జక్కుల కిరణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మల్కాజి గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామ కూర మల్లారెడ్డి సమక్షంలో నర్సింగ్ ముదిరాజ్, శ్యామ్, ప్రసాద్, రాజేష్, ఉమేష్, సుమేత్, యశ్వంత్, వెంకటేష్ యాదవ్, సాయిరామ్ సింగ్, నవీన్ కుమార్ తదితర యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరగా, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వారికి పార్టీ కండువా లు కప్పి సాదరంగా పార్టీలో కి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడు తూ, ప్రజా సంక్షేమం, సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పనిచేస్తోందన్నారు. పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, యువకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌లో చేరడం పార్టీపై ప్రజలకు ఉన్న విశ్వాసానికి నిదర్శనమని అన్నారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు



సముచిత గుర్తింపు, ప్రాధాన్యత కల్పిస్తామని, పార్టీ బలో పేతానికి అందరూ సమిష్టి గా కృషి చేసి, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకీవిస్తృతంగా తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ వెంకన్న, జక్కుల కిరణ్, శ్రీకాంత్ యాదవ్, శ్రీధర్, విజయ్ రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ పత్రాలతో విద్యుత్ కనెక్షన్లు...?

## అధికార బలంతో 'మాయ చేసిన రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సువిని ఇన్‌ఫ్రాపై మేడిపల్లి పోలీసుల కేసు చింతల ఉపేందర్ రెడ్డి...కేసు నమోద్..అరెస్ట్

బోడుప్పల్,జూలై 31(విజన్ ఆంధ్ర): విద్యుత్ కనెక్షన్ల కోసం నకిలీ పత్రాలు సమర్పించారన్న ఆరోపణలపై సువిని ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్‌పై మేడిపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతల ఉపేందర్‌రెడ్డిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..



పీర్జాదిగూడలోని శంకర్‌నగర్ ప్రాంతంలోని ఓ అపార్ట్మెంట్ సంబంధించిన విద్యుత్ సర్వీసు కనెక్షన్ల కోసం బిల్డింగ్ పర్మిషన్, ఆక్యుపెన్సీబిల్డింగ్ పర్మిషన్, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ తదితర పత్రాల సమర్పణలో అక్రమాలు జరిగినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు మేడిపల్లి పోలీసులు బీఎన్ఎస్ 338, 336(3), 340(2), 318(4) సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. నకిలీ పత్రాలు ఎక్కడ తయారయ్యాయి? ఎవరి పాత్ర ఉంది? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# వాహనాల తనిఖీలు జరిమానాలు

- నందిగామ మండల కేంద్రంలో నాకాబంది నిర్వహణ.
- ఒక్క ద్విచక్ర వాహనం సీజ్,డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు.
- =ం,23,770 రూపాయల పెండింగ్ చలాన్లు వసూలు.

నందిగామ:జులై 31(విజన్ ఆంధ్ర న్యూస్);-రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ పోలీస్ స్టేషన్ పరిధిలో నందిగామ మండల కేంద్రంలో శుక్రవారం షాద్‌నగర్ డిసిపి, మరియు ఉన్నతాధికారుల ఆదేశానుసారం పోలీసులు మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై తహశీల్దార్ కార్యాలయం సమీపంలో నాకాబంది (వాహనాల తనిఖీ) నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ వీరబాబు మాట్లాడుతూ ఈ తనిఖీలో మొత్తం 80 వాహనాలను తనిఖీ చేయగా,అందులో 53 వాహనాల పెండింగ్ చలాన్లు =ం,23,770/- రూపాయలు వసూలు చేయడం జరిగిందని,8 వాహనాలకు స్పాట్ చలాన్లు విధించి =ం,1,100/- వందల



రూపాయల జరిమానా వసూలు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ (ఞా) లేకుండా వాహనం నడిపిన ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేశామని,మద్యం సేవించి వాహనం నడిపిన ఒక వ్యక్తిపై డ్రంక్ అండ్ డ్రైవ్ (ఙఙ) కేసు నమోదు చేశామని తెలిపారు. అదేవిధంగా ప్రజలు వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,ట్రాఫిక్ నియమాలను పాటించి సురక్షితంగా వాహనాలు నడపాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని,చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ మరియు ఇతర వాహన పత్రాలను వెంట ఉంచుకోవాలని అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో పోలీసులకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. నాకాబంది కార్యక్రమం ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందన్నారు.

# మానవ అక్రమ రవాణా నిర్మూలనకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా సంక్షేమ అధికారి డి. సునంద

అయిజ జూలై 30 (విజన్ ఆంధ్ర)ప్రపంచ మానవ అక్రమ రవాణా నిరోధక దినోత్సవం (జూలై30) సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా మహిళలు, శిశువులు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అయిజ మండలం పులికల్ గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్. పాఠశాలలో విద్యార్థినులకు మానవ అక్రమ రవాణా నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా సంక్షేమ అధికారి డి. సునంద మాట్లాడుతూ, మానవ అక్రమ రవాణా సమాజానికి తీవ్రమైన ముప్పని పేర్కొన్నారు. పేదరికం, నిరక్షరాస్యత, తప్పుడు ఉద్యోగాలు, వివాహాలు, విద్య పేరుతో ఇచ్చే తప్పుడు హామీలను ఆసరాగా చేసుకుని మహిళలు, బాలికలు, చిన్నారులను అక్రమ రవాణాకు గురిచేస్తున్నారని తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు అపరిచిత వ్యక్తుల మాటలను నమ్మరాదని, ఉద్యోగం, విద్య లేదా ఇతర అవకాశాల పేరుతో ఎక్కడికైనా వెళ్లే ముందు పూర్తి వివరాలు తెలుసుకోవాలని సూచించారు. ఎలాంటి అనుమానాస్పద పరిస్థితులు కనిపించినా వెంటనే పోలీసు శాఖ, మహిళలు మరియు శిశు సంక్షేమ శాఖ లేదా చైల్డ్ హెల్ప్‌లైన్ ' 1098కు సమాచారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా పోక్సో చట్టం, బాల్య వివాహాల నిషేధ చట్టం, మిషన్ వాత్సల్య, సఖి వన్ స్టాప్ సెంటర్, చైల్డ్ హెల్ప్‌లైన్ ' 1098, అలాగే మహిళలు, శిశు సంక్షేమ శాఖ ద్వారా అందిస్తున్న రక్షణ, సంరక్షణ, పునరావాస సేవల గురించి విద్యార్థినులకు




సమగ్రంగా వివరించారు. సురక్షితమైన జీవనం కోసం స్వీయ రక్షణ, అప్రమత్తత, విద్య యొక్క ప్రాముఖ్యత, అలాగే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మానవ అక్రమ రవాణా నిర్మూలనలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అనుమానాస్పద సంఘటనలను వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని, సమాజంలో అవగాహన కల్పించడంలో విద్యార్థులు కూడా భాగస్వాములు కావాలని జిల్లా సంక్షేమ అధికారి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీపీఓ నరసింహ, డీహెచ్ఈడబ్ల్యూ కోఆర్డినేటర్ శ్రీమతి సరోజ, సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ అరుణ, చైల్డ్‌లైన్ సూపర్వైజర్ నవీన్ కుమార్, కేస్ వర్కర్ కళావతి, కృష్ణ , ఏఎస్ఐ శ్రీనివాసులు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉష మౌని, సర్పంచు మాణిక్యమ్మ, సెక్రటరీ విష్ణు, ఉపాధ్యాయులు, ఇతర అధికారులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# నాంపల్లి ఎసిబి కోర్టుకు హాజరైన కెటిఆర్

## ఫార్ములా ఈ రేస్ కేసు తదుపరి విచారణ 25కు వాయిదా

హైదరాబాద్,జూలై31: ఫార్ములా-ఈ రేస్ కేసు విచారణలో భాగంగా నాంపల్లి ఏసీబీ కోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. ఈ విచారణకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు హాజరయ్యారు. ఏసీబీ కోర్టు నోటీసులతో తొలిసారిగా విచారణకు కేటీఆర్, ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి హాజరయ్యారు. ఫార్ములా-ఈ రేస్ కేసులో ఇప్పటికే చార్జ్‌షీట్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. కార్ రేస్‌తో ఊఓఆంకు రూ.54.88 కోట్ల నష్టం జరిగిందని చార్జ్‌షీట్‌లో ఏసీబీ అధికారులు పేర్కొన్నారు. కేటీఆర్, ఐఏఎస్ అర్వింద్

కుమార్, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి, ఈఇక్ష కంపెనీని నిందితులుగా ఏసీబీ అధికారులు ఈ కేసులో చేర్చారు. ఛార్జ్‌షీట్ ధాఖలు చేసిన తర్వాత మొదటి కేసును న్యాయస్థానం విచారణ చేపట్టింది

# హైడ్రా ,శాంతా శ్రీరాం కన్‌స్ట్రక్షన్ కంపెనీ కేసు

హైదరాబాద్,జూలై31: హైడ్రా ,శాంతా శ్రీరాం కన్‌స్ట్రక్షన్ కంపెనీ కేసులో తెలంగాణ హైకోర్టు ఉత్తర్వులు వెలువడ్డాయి. లోతుకుంట భూముల వ్యవహారంలో ఇటీవల ఉన్నత న్యాయస్థానం విచారణ జరిపింది. కోర్టు ధిక్కరణకు పాల్పడ్డారంటూ హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను తప్పించాలని సీఎస్‌ను హైకోర్టు కోరిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో దానికి సంబంధించిన ఉత్తర్వులు వెలువడ్డాయి. హైడ్రా కమిషనర్ కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించారన్నది సుస్పష్టమని హైకోర్టు అందులో పేర్కొంది.

# పదో తరగతిలో 100 శాతం ఉత్తీర్ణతే లక్ష్యం

## కలెక్టర్ ఆదర్శ్ సురభి

### ఆగస్టు 12లోగా ప్రత్యేక అధ్యయన మెటీరియల్ పంపిణీ చేయాలి

### వెనుకబడిన విద్యార్థులకు 3 నెలల పాటు ప్రత్యేక తరగతులు

### ప్రభుత్వ ఉన్నత పాఠశాలల హెచ్ఎంల సమావేశంలో ఆదేశం

వనపర్తి జిల్లా ప్రతినిధి, జులై 31 (విజన్ ఆంధ్ర)రాబోయే ఎస్ఎస్‌సీ (పదో తరగతి) వార్షిక పరీక్షల్లో వనపర్తి జిల్లాలో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం వనపర్తి పట్టణంలోని ఉర్దూ మాధ్యమ పాఠశాలలో నిర్వహించిన ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల (జీహెచ్ఎంలు) సమావేశంలో ఆయన పాల్గొని పరీక్షల సన్నద్ధతపై సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. గణితం, ఇంగ్లీష్, సైన్స్ సబ్జెక్టులకు సంబంధించి రూపొందించిన ప్రత్యేక అధ్యయన మెటీరియల్‌ను ఆగస్టు 12వ తేదీలోగా సంబంధిత ఉపాధ్యాయులందరికీ పంపిణీ పూర్తి చేయాలి. గణితం, ఫిజిక్స్, ఇంగ్లీష్ సబ్జెక్టుల్లో ఆబ్జెక్టివ్ తరహా పరీక్షలు నిర్వహించి, వాటి ఫలితాల



ఆధారంగా చదువులో వెనుకబడిన విద్యార్థుల జాబితాను సిద్ధం చేయాలి. స్లో లెర్నర్లకు ప్రత్యేక మెటీరియల్ ఆధారంగా మూడు నెలల పాటు ప్రత్యేక తరగతులు నిర్వహించాలి. ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ వహించాలి. గణితం, ఇంగ్లీష్, సైన్స్ సబ్జెక్టుల్లో ఒక్క విద్యార్థి కూడా ఫెయిల్ కాకుండా హెచ్ఎంలు, ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేయాలి.నాణ్యమైన మధ్యాహ్న భోజనం: మధ్యాహ్న భోజన పథకంలో ప్రతి పాఠశాలలో తప్పనిసరిగా గ్యాస్ కనెక్షన్లను వినియోగిస్తూ పరిశుభ్రమైన, నాణ్యమైన ఆహారాన్ని అందించాలి.విద్యా ప్రమాణాల పెంపుతో పాటు పాఠశాలల్లో మౌలిక వసతులు, విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలని హెచ్ఎంలకు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లాలోని వివిధ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ సహచరుడిని కోల్పోయా

## పెద్ది మృతికి హరీష్ సంతాపం

హైదరాబాద్,జూలై31: ఉద్యమ సహచరుడు, సోదరుడు, మంచి మనసున్న మనిషి పెద్ది సుదర్శన్ రెడ్డి అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతికి, విషాదానికి గురిచేసిందని బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు తెలిపారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో మృత్యువును జయించి తిరిగి వస్తారనే ఆశతో మనమంతా ఎదురుచూశాం. కానీ, ఆయన ఇక మన మధ్య లేరన్న వార్తను జీర్ణించుకోవడం ఎంతో కష్టంగా ఉందని అన్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని జీవితాంతం నిలబెట్టిన పోరాట యోధుడిగా, ప్రజల కోసం నిరంతరం కృషి చేసిన నాయకుడిగా, పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన సోదరుడిగా పెద్ది సుదర్శన్ అన్న ఎప్పటికీ మన హృదయాల్లో నిలిచిపోతారని హరీశ్‌రావు అన్నారు. ఆయన మన మధ్య లేకపోవడం బీఆర్ఎస్ పార్టీకి, తెలంగాణ సమాజానికి తీరని లోటు అని వ్యాఖ్యానించారు. వ్యక్తిగతంగా నాకు ఒక ఉద్యమ సహచరుడిని, ఆత్మీయ సోదరుడిని కోల్పోయిన బాధ ఇది అని అన్నారు. పెద్ది సుదర్శన్ అన్న పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ? వారి కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు, అభిమానులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని హరీశ్‌రావు తెలిపారు. ఈ విషాదాన్ని తట్టుకునే శక్తిని వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు ప్రసాదించాలని కోరారు. పెద్ది అన్నకు జోహార్లు తెలిపారు.

# నెల రోజుల్లో 'టౌన్ హాల్' అందుబాటులోకి రావాలి

## పెండింగ్ పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం




వనపర్తి జిల్లా ప్రతినిధి,జులై 31 (విజన్ ఆంధ్ర)వనపర్తి పట్టణంలోని పాత మార్కెట్ యార్డులో నిర్మించిన నూతన టౌన్ హాల్‌లోని పెండింగ్ పనులను నెల రోజుల్లో పూర్తి చేసి, ప్రజల వినియోగానికి అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం ఆయన టౌన్ హాల్‌ను సందర్శించి ఇప్పటివరకు పూర్తయిన పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఇంజినీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్‌తో సమీక్షించి పలు సూచనలు చేశారు. వచ్చే నెల రోజుల్లోగా సౌండ్ ప్రూఫింగ్ పనులతో పాటు అవసరమైన ఫర్నిచర్ ఏర్పాట్లను పూర్తి చేయాలి. భవన ప్రాంగణంలో పచ్చదనం పెంపొందించడం, పారిశుద్ధ్య నిర్వహణ పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలి. రాబోయే మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి ఈ టౌన్ హాల్‌నే వేదికగా సిద్ధం చేయాలని, పనుల్లో ఎక్కడా నాణ్యత లోపించకూడదని స్పష్టం చేశారు. అభివృద్ధి పనుల పరిశీలన అనంతరం మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల్లో పూర్తయిన పలు అభివృద్ధి పనులను కలెక్టర్ తనిఖీ చేశారు. పాత యూకో బ్యాంకు సమీపంలో, జిల్లా గ్రంథాలయ ఆవరణలో నిర్మించిన డ్రైనేజీలు, సూర్య చంద్ర పాఠశాల మార్గంలో నిర్మించిన సీసీ రోడ్డు, డ్రైనేజీ పనుల నాణ్యతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, కమిషనర్ నిరంజన్ మరియు ఇతర ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# డెంగ్యూను అరికట్టండి.. పి.హెచ్.సిల్లో ప్రసవాలు పెంచండి!

## ఉత్తమ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి లక్ష నిధులు

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి జిల్లా ప్రతినిధి, జులై 31 (విజన్ ఆంధ్ర)వర్షాకాలం నేపథ్యంలో జిల్లాలో డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా వంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పకడ్బందీ నివారణ చర్యలు చేపట్టాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వైద్య శాఖ అధికారులు, మెడికల్ ఆఫీసర్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్ సి ) పరిధిలో రోజుకు కనీసం 300 మందికి రక్త పరీక్షలు నిర్వహించాలి. గత ఏడాది కేసులు నమోదైన ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలి. పేద గర్భిణులకు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా అవగాహన కల్పించాలి. ప్రతీ నెల అత్యధిక ప్రసవాలు నిర్వహించిన పి. హెచ్.సికి రూ. 1 లక్ష ప్రోత్సాహక నిధులు మంజూరు చేస్తామన్నారు.



పాము కాటు, కుక్క కాటుకు సంబంధించిన వ్యాక్సిన్లు, మందులను పి. హెచ్.సిలలో అందుబాటులో ఉంచాలి. దగ్గు, జ్వరం ఉన్నవారికి టీబీ పరీక్షలు చేయాలి. సకాలంలో ఏఎన్‌సీ (గూచీజ) నమోదు పూర్తయ్యేలా చూడాలి. పి. హెచ్.సిలకు అవసరమైన వైద్య పరికరాల ప్రతిపాదనలను వెంటనే సమర్పించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డా. సాయినాథ్ రెడ్డి, ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డా. చంద్రమోహన్, ఆర్.ఎం.ఓ డా. జావిద్, ప్రోగ్రాం ఆఫీసర్ డా. భాస్కర్, డాక్టర్ పరిమళ మరియు పలువురు మెడికల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# ఉజ్జయిని మహంకాళి బోనాలు

## 2 నుంచి 4 వరకు ట్రాఫిక్ ఆంక్షలు

హైదరాబాద్,జూలై31: సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాల జాతర సందర్భంగా ఆగస్టు 2 ఆదివారం నుంచి 4 మంగళవారం వరకు నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ప్రకటించారు. ఉజ్జయిని మహంకాళి బోనాల జాతర సందర్భంగా మహంకాళి ఆలయం చుట్టూ రెండు కిలోమీటర్ల పరిధిలో ప్రత్యేక ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేయనున్నారు. పొగాకు బజార్, సుభాష్ రోడ్, హిల్ స్ట్రీట్ రహదారులను తాత్కాలికంగా మూసివేయనుండగా, జనరల్ బజార్ నుంచి మహంకాళి ఆలయం వైపు వాహనాల రాకపోకలను పూర్తిగా నిలిపివేయనున్నారు.


# పదో తరగతిలో 100 శాతం ఉత్తీర్ణతే లక్ష్యం

## కలెక్టర్ ఆదర్శ్ సురభి

### ఆగస్టు 12లోగా ప్రత్యేక అధ్యయన మెటీరియల్ పంపిణీ చేయాలి

### వెనుకబడిన విద్యార్థులకు 3 నెలల పాటు ప్రత్యేక తరగతులు

### ప్రభుత్వ ఉన్నత పాఠశాలల హెచ్ఎంల సమావేశంలో ఆదేశం

వనపర్తి జిల్లా ప్రతినిధి, జులై 31 (విజన్ ఆంధ్ర)రాబోయే ఎస్ఎస్‌సీ (పదో తరగతి) వార్షిక పరీక్షల్లో వనపర్తి జిల్లాలో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం వనపర్తి పట్టణంలోని ఉర్దూ మాధ్యమ పాఠశాలలో నిర్వహించిన ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల (జీహెచ్ఎంలు) సమావేశంలో ఆయన పాల్గొని పరీక్షల సన్నద్ధతపై సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. గణితం, ఇంగ్లీష్, సైన్స్ సబ్జెక్టులకు సంబంధించి రూపొందించిన ప్రత్యేక అధ్యయన మెటీరియల్‌ను ఆగస్టు 12వ తేదీలోగా సంబంధిత ఉపాధ్యాయులందరికీ పంపిణీ పూర్తి చేయాలి. గణితం, ఫిజిక్స్, ఇంగ్లీష్ సబ్జెక్టుల్లో ఆబ్జెక్టివ్ తరహా పరీక్షలు నిర్వహించి, వాటి ఫలితాల






ఆధారంగా చదువులో వెనుకబడిన విద్యార్థుల జాబితాను సిద్ధం చేయాలి. స్లో లెర్నర్లకు ప్రత్యేక మెటీరియల్ ఆధారంగా మూడు నెలల పాటు ప్రత్యేక తరగతులు నిర్వహించాలి. ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ వహించాలి. గణితం, ఇంగ్లీష్, సైన్స్ సబ్జెక్టుల్లో ఒక్క విద్యార్థి కూడా ఫెయిల్ కాకుండా హెచ్ఎంలు, ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేయాలి.నాణ్యమైన మధ్యాహ్న భోజనం: మధ్యాహ్న భోజన పథకంలో ప్రతి పాఠశాలలో తప్పనిసరిగా గ్యాస్ కనెక్షన్లను వినియోగిస్తూ పరిశుభ్రమైన, నాణ్యమైన ఆహారాన్ని అందించాలి.విద్యా ప్రమాణాల పెంపుతో పాటు పాఠశాలల్లో మౌలిక వసతులు, విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలని హెచ్ఎంలకు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లాలోని వివిధ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


# సమస్యలు పరిష్కరించాలని వినతి..!







కాప్రా/జులై 31 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) వంపుగూడ డివిజన్ లోని వంపుగూడ నాలా పుడికతీత పనులు, తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం నాడు కాప్రా ఉప కమీషనర్ రవీందర్ సాగర్ కు వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పడమటి మల్లారెడ్డి ఈసందర్భంగా మల్లా రెడ్డి మాట్లాడుతూ వంపుగూడ లోని నాలా పూడికతీత పనులు గత ఐదు సంవత్సరాలుగా పూడిక పేరుకుపోయి నాలా పూర్తిగా నిండిపోయింది వర్షం వస్తే పక్కన గల రాఘవేంద్ర నగర్, శాంతి విల్లాస్ పూర్తిగా నీటిమయమవుతాయి అలాగే పైన వెళ్లే కాలనీలకు దారి కూడా జలమయం మవుతాయి. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కమిషనర్ స్పందించి డీ. ఈ , ఏ.ఈ లకు ఫోన్ చేసి వెంబడే పనులు ప్రారంభించాలని ఆదేశించడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ ఎంక్లేవ్, గోపాల్ రెడ్డి నగర్, చలసాని హిల్స్, రాఘవేంద్ర నగర్, సీనియర్ సిటిజన్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన ఉట్నూర్ ఐటీడీఏ పీవో మందమకరందు

లింగాపూర్ జులై 31(విజన్ ఆంధ్ర )లింగాపూర్ మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రిని శుక్రవారం ఉట్నూర్ ఐటీడీఏ పీవో మంద మకరందుసందర్శించి ఆస్పత్రిలో పనిచేస్తున్న సిబ్బంది రోజువారీ హాజరు పట్టికను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని పేర్కొన్నారు. దానితోపాటు ఇటీవల కురిసిన భారీ వర్షంతో రోడ్డులు బ్రిడ్జ్ వంతెనలు మండలంలోని వివిధ గ్రామాలలో తెగిపోయి ప్రమాదవశాత్తు ఉండటంతో ఆరు రోడ్లను కూడా పరిశీలించి ఈ రోడ్లు బ్రిడ్జుల సమస్య పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు. దానితో ఖిమానాయక్ తండా లొద్దిగూడ గ్రామంలో ఇటీవల భారీ వర్షంతో అంగన్వాడి కేంద్రం శిలాశయంతో ఉండడంతో వర్షపు నీరు కురవడంతో పిల్లలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడంతో గ్రామస్తులు అంగన్వాడి కేంద్రాన్ని మరుమతులు చేపించాలని



పిఓ కు తెలిపారు . అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి త్వరలోనే మరుమతులు చేయించే విధంగా చర్యలు చేపడతానని తెలిపారు. వారి వెంట వివిధ శాఖల అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సర్ ప్రక్రియలో దుబ్బాక ముందంజ

## 91.21 శాతం డిజిటలైజేషన్ పూర్తి

సిద్దిపేట,జూలై31: సిద్దిపేట జిల్లావ్యాప్తంగా సాగుతున్న సర్ ప్రక్రియలో అత్యధికంగా దుబ్బాక నియోజకవర్గంలో 91.21 శాతం డిజిటలైజేషన్ పూర్తయి అగ్రస్థానంలో నిలవగా, అత్యల్పంగా సిద్దిపేటలో 83.44 శాతం మాత్రమే నమోదు నమోదైంది. స్థానికంగా శాశ్వతంగా నివసిస్తున్న వారి వివరాల నమోదు వేగంగా పూర్తయినప్పటికీ, ఉపాధి, ఉద్యోగాల నిమిత్తం ఇతర ప్రాంతాలు, పట్టణాలకు వెళ్లిన వారి పత్రాలు తిరిగి రాకపోవడమే ఆలస్యానికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది. గ్రామాలతో పోలిస్తే పట్టణ ప్రాంతాల్లో ఓటర్ల స్పందన మందకొడిగా ఉంది. రెండేసి చోట్ల ఓట్లు ఉన్నవారు, వలస వెళ్లిన వారు ఎన్యూమరేషన్ పత్రాలను నింపి తిరిగి ఇవ్వడంలో జాప్యం చేస్తున్నారు. బీఎల్‌వోలు నేరుగా ఇళ్లకు వెళ్తున్నా ఓటర్లు నిర్లక్ష్యం వహిస్తున్నారని తెలుస్తోంది. చివరి రోజుల్లో ఒకేసారి పెద్ద మొత్తంలో పత్రాలు వస్తే సర్వర్ ఇబ్బందులు, సాంకేతిక సమస్యలు తలెత్తే అవకాశముందని, ఆగస్టు 1 లేదా 2 నాటికే పత్రాలను అందించాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు సైతం రంగంలోకి దిగి అర్హులైన ఓటర్ల నుంచి పత్రాలు సేకరించి బీఎల్‌వోలకు అందజేసేందుకు ప్రయత్నిస్తున్నారు.ఓటర్ల ప్రాథమిక హక్కును తేల్చే సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ఇప్పుడు చివరి ఘట్టానికి చేరింది. మరో నాలుగు రోజుల్లో గడువు ముగియనుండగా, జిల్లాలో ఇంకా 1.15 లక్షల మంది ఓటర్ల భవితవ్యం ఆన్‌లైన్ కాకుండా కాగితాలకే పరిమితమై ఉంది. ఇప్పటివరకు 87.67 శాతం డిజిటలైజేషన్ పూర్తయినప్పటికీ... పట్టణ ఓటర్ల నిర్లక్ష్యం, రెండు చోట్ల ఓట్లు ఉన్నవారి దోబూచులాట బీఎల్‌వోలను తీవ్ర ఒత్తిడిలోకి నెడుతోంది. చివరి నిమిషంలో సర్వర్లు మొరాయించే ప్రమాదం ఉన్నందున, ఇప్పుడే స్పందించకపోతే రేపటి జాబితాలో ఓటరుగా పేరు మాయమైనా ఆశ్చర్యం లేదు. జూన్ 25న ప్రారంభమైన సర్ ప్రక్రియకు పెంచిన గడువు మరో నాలుగు రోజుల్లో, అంటే ఆగస్టు 3వ తేదీతో పూర్తికానుంది. జిల్లా వ్యాప్తంగా మొత్తం 9,92,967 మంది ఓటర్లు ఉండగా, గురువారం నాటికి 8,70,509 ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పూర్తయింది. దీంతో జిల్లాలో నమోదు ప్రక్రియ 87.67 శాతానికి చేరింది. అయితే ఇంకా 1,15,664 ఫారాలను ఆన్‌లైన్ చేయాల్సి ఉండటంతో, నిర్ణీత సమయంలోగా లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు అధికారులు, బీఎల్‌వోలు శ్రమిస్తున్నారు.

# నిబద్ధత కలిగిన ఉద్యమనాయకుడు పెద్ది

## పెద్ది మృతికి కెటిఆర్ తీవ్ర సంతాపం

హైదరాబాద్,జూలై31: తెలంగాణ ఉద్యమ సహచరుడు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంతాపం తెలిపారు. నిబద్ధత కలిగిన ఉద్యమ నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం తనను తీవ్ర దిగ్భ్రాం÷–రతికి, విషాదానికి గురిచేసిందని తెలిపారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో ఆయన కోలుకుని తిరిగి ప్రజల మధ్యకు వస్తారనే ఆశతో ఎదురుచూశాం.. కానీ, ఆయన ఇక మన మధ్య లేరన్న వార్త ఎంతో బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో పెద్ది సుదర్శన్ రెడ్డి పోషించిన పాత్ర చిరస్మరణీయమని కేటీఆర్ అన్నారు. ఉద్యమ ఆశయాలను జీవితాంతం నమ్మి, ప్రజల పక్షాన నిలబడి, పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేసిన నాయకుడిగా పెద్ది సుదర్శన్ రెడ్డి ఎప్పటికీ గుర్తుండిపోతారని తెలిపారు. పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం భారత రాష్ట్ర సమితి పార్టీకి మాత్రమే కాదు, తెలంగాణ సమాజానికి కూడా తీరని లోటు అని అభిప్రాయపడ్డారు. ఆయన చూపిన నిబద్ధత, సేవా తపన, ఉద్యమ స్ఫూర్తి పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని కొనియాడారు. పెద్ది సుదర్శన్ రెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని కేటీఆర్ ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు అభిమానులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ఆ కుటుంబానికి ప్రసాదించాలని ఆ భగవంతుడిని వేడుకున్నారు.

# ఇందిరమ్మ టవర్స్‌కు టెండర్ ప్రారంభం

## ఆగస్ట్ చివరలో నిర్మాణ్యాలకు శ్రీకారం

## రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్,జూలై31 ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాలకు ఆగస్టు చివరి వారంలో శ్రీకారం చుడతామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. క్యూర్ లో ఇందిరమ్మ టవర్స్ టెండర్ ప్రక్రియ ప్రారంభం చేస్తామన్నారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. తొలి విడతలో 16 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇళ్ల నిర్మాణం చేపడతామని తెలిపారు. మరో 4 నియోజకవర్గాల్లో స్థలాల గుర్తింపు పూర్తయిందని చెప్పారు. లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు. ఆగస్టు 10వ తేదీ తర్వాత ఈ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం లేదన్నారు. ఆధార్‌తో పాటు ఓటర్ ఐడీ, డ్రైవింగ్ లైసెన్స్, బ్యాంక్ పాస్‌బుక్ కూడా చెల్లుబాటు అవుతుందని వివరించారు. ఇల్లు రాకపోతే రూ.10 వేల ఈఎండీ 100 శాతం రీఫండ్ చేస్తామని స్పష్టం చేశారు. యూపిఐ లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా చెల్లిస్తే అదే ఖాతాకు నగదు రీఫండ్ చేస్తామని చెప్పారు. ఒక్కో ఫ్లాట్ మార్కెట్ విలువ రూ.40 లక్షల నుంచి రూ.60 లక్షల వరకు ఉందని వివరించారు. లబ్దిదారుల పేరుపై 20 నుంచి 22 గజాల అన్‌డివైడెడ్ షేర్ ఉచితంగా రిజిస్ట్రేషన్ చేస్తామని తెలిపారు.

# నకిలీ నంబర్ ప్లేట్లపై ఉక్కుపాదం

## విస్తృతంగా తనిఖీలు చేపట్టిన ట్రాఫిక్ పోలీసులు

హైదరాబాద్,జూలై31: హైదరాబాద్ నగరంలో వాహనాల నకిలీ నంబర్ ప్లేట్లపై ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. గత వారం రోజులుగా పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో నకిలీ నంబర్ ప్లేట్లు వినియోగిస్తున్న ఆరుగురిపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. సుల్తాన్‌బజార్, మెహదీపట్నం, బహదూర్‌పురాతోపాటు పెద్దపల్లి, మేడిపల్లి, కట్టంగూర్ ప్రాంతాల్లో ఈ కేసులు నమోదు చేశారు. అలాగే ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన పలు వాహనాలను పోలీసులు సీజ్ చేశారు. ప్రభుత్వం ఆమోదించిన హెచ్ఎస్ఆర్‌పీ నంబర్ ప్లేట్లు మాత్రమే చెల్లుబాటు అవుతాయని ఈ సందర్భంగా పోలీసులు సూచించారు. ఊ÷ూఖీఖ కాకుండా ఇతర నంబర్ ప్లేట్లు వాడితే మాత్రం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వాహనదారులను హెచ్చరించారు. నంబర్ ప్లేట్లపై స్టిక్కర్లు, డిజైన్లుతోపాటు అంకెల మార్చడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. నకిలీ నంబర్ ప్లేట్లు వాడితే వాహనం సీజ్‌తో పాటు క్రిమినల్ కేసు నమోదు చేస్తామని వార్నింగ్ ఇచ్చారు.

# రంగారెడ్డి, వికారాబాద్‌లో అవకాశాలు

హైదరాబాద్‌కు సమీపంలోని రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో ద్రాక్ష తోటలు, వైనరీల ఆధారిత పర్యాటక అభివృద్ధికి మంచి అవకాశాలు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల్లో వాతావరణ పరిస్థితులు, ద్రాక్ష సాగుకు అనుకూలత, స్థలాల ఎంపిక, పెట్టుబడి నమూనాలను అధ్యయనం చేసి ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. ఉపాధి, పెట్టుబడులకు దోహదంవైన్ టూరిజం ద్వారా పర్యాటకులకు వినూత్న అనుభూతిని అందించడంతో పాటు ద్రాక్ష రైతులకు ప్రోత్సాహం, ప్రైవేటు పెట్టుబడుల ఆకర్షణ, స్థానికంగా ఉపాధి అవకాశాల కల్పనకు అవకాశం ఉంటుందని మంత్రి అన్నారు. తెలంగాణ పర్యాటక విధానం 2025–30లిలో భాగంగా రాష్ట్రంలో వినూత్న పర్యాటక ఉత్పత్తులను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందన్నారు. ఇటీవల జరిగిన తెలంగాణ టూరిజం కాన్‌క్లేవ్‌లో రూ.15 వేల కోట్లకు పైగా పెట్టుబడులతో పలు పర్యాటక ప్రాజెక్టులకు ఒప్పంద ప్రతిపాదనలు వచ్చాయని తెలిపారు. వాటిలో రాష్ట్రంలోనే తొలిసారిగా వైనరీ వాక్‌త్రూ అనుభూతితో కూడిన వైన్‌యార్డ్ రిసార్ట్ కూడా ఉందన్నారు. ఇందులో ద్రాక్ష సాగు నుండి వైన్ తయారీ, బాట్లింగ్ వరకు మొత్తం ప్రక్రియను సందర్శకులు ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం కల్పిస్తారు. అంతేకాకుండా సంప్రదాయ పద్ధతిలో ద్రాక్షను తొక్కే 'ద్రాక్ష తొక్కడం' అనుభూతిని కూడా పొందవచ్చని మంత్రి వివరించారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణే లక్ష్యం భద్రతా చర్యలను కట్టుదిట్టం చేయాలి.... జిల్లా కలెక్టర్

అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 31,(విజన్ ఆంధ్ర) జిల్లాలో రహదారి ప్రమాదాలు జరగకుండా రక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా ఎస్.పి. నితికా పంత్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్, కాగజ్ నగర్ రాజస్వ మండల అధికారి కృష్ణయ లతో కలిసి రహదారి భద్రత కమిటీ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రహదారి ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు రక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. జాతీయ రహదారి సంస్థ అధికారులు సర్వీస్ రహదారులపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని, రాంగ్ రూట్, యు టర్న్ ల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించడం జరిగిందని, ఆయా ప్రాంతాలలో ప్రమాదాల నివారణకు రక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి వాహనదారుడు హెల్మెట్ / సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, జిల్లా కార్యాలయానికి వచ్చే ఉద్యోగులు కూడా తప్పని సరిగ్గా హెల్మెట్ ధరించాలని అన్నారు మద్యం సేవించి వాహనం నడిపే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేయాలని తెలిపారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో రహదారికి ఇరువైపులా గల రోడ్డుకు అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించాలని, పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్, రహదారులు శాఖ అధికారులు రహదారికి ఇరువైపులా చెట్ల పొదలు, మూల మలుపుల వద్ద పొదలను తొలగించాలని,



రహదారిపై గుంతలు సైడ్ డ్రైనేజిలు మరమ్మత్తులు చేపట్టాలని తెలిపారు. రవాణా శాఖ అధికారులు జిల్లా సరిహద్దులో సి సి కెమెరాలు ఏర్పాటు చేయాలనీ తెలిపారు పాఠశాలల బస్సు లను నిరంతరంగా తనిఖీలు చేపట్టాలని, ప్రమాదాలు జరిగితే వెంటనే తరలించే విధంగా అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం మాదకద్రవ్యాలను పూర్తిగా నిర్మూలించాలి జిల్లా కలెక్టర్ కె. హరిత సమాజాన్ని నాశనం చేస్తున్న మాదకద్రవ్యాల వినియోగాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా మాదకద్రవ్యాల నియంత్రణ మరియు నిర్మూలన కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, యువత మాదకద్రవ్యాలకు బానిస కాకుండా అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా చెప్పట్టాలనిసంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగంపై పోలీసు, ఎక్సైజ్, విద్య, వైద్య, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖలు సమన్వయంతో పనిచేసి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యాసంస్థల్లో విద్యార్థులకు మాదకద్రవ్యాల పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కలెక్టర్ తెలిపారు మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రజల సహకారం ఎంతో అవసరమని, తెలిపారు మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా మార్చాలని అధికారులను ఆదేశించారు. గంజాయి, నాటు సారా, ఇతర నిషేధిత పదార్థాలను గుర్తించి, కేసులు నమోదు చేయాలన్నారు. మత్తు పదార్థాలు వాడటం వల్ల జీవితాలు నాశనం అవుతాయని, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అన్నారు. విద్యా సంస్థల 400 మీటర్ల పరిధిలో గుట్కా, సిగరెట్ అమ్మకాలను నిషేధించాలని అన్నారు. విద్యా సంస్థల్లో మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి.లు వహీదుద్దీన్, అశోక్, డిపివో భిక్షపతి గౌడ్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి సితారమ్ సాంఘిక సంక్షేమ శాఖ అధికారి అశోక్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెంట్లవెల్లి లో ఆర్ఎంపీ డాక్టర్ మల్లయ్య దారుణ హత్య!


**తన ఆసుపత్రి లో కళ్ళలో కారం చల్లి మారనాయుధాలతో వేటాడి ,వెంటాడి నరికినా గుర్తుతెలియని దుండగులు?**

**మా ఆయనను భూతగాదాల వల్లే నరికి చంపారు అన్న మృతుడి ఆర్ఎంపీ డాక్టర్ మల్లయ్య భార్య**

**పెంట్లవెల్లి మండల కేంద్రంలో రోజురోజుకు లాండ్ ఆర్డర్ తప్పుతుంది అంటున్న స్థానికులు**



కొల్లాపూర్ జూలై 31 : (విజన్ ఆంధ్ర) నాగర్ కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి 8 గంటల సమయంలో గ్రామానికి చెందిన ఆర్ఎంపీ డాక్టర్ మల్లయ్య దారుణ హత్యకు గురయ్యాడు. పక్క పథకం ప్రకారం ముందే వేసుకున్న ప్లాన్ తో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు ఆర్.ఎం.పి డాక్టర్ మల్లయ్య ఆసుపత్రి వద్దకు వచ్చి కళ్ళలో కారం చల్లి మారనాయుధాలతో గొంతు తల భాగంపై విచక్షణారహితంగా నరికి శవాన్ని ప్రధాన మెయిన్ రోడ్డు పై పడేసి పరారయ్యారని మృతుడి భార్య రోదిస్తూ వివరాలను వెల్లడించింది. హత్యకు జరిగిన పూర్తి వివరాలు



అత్యకు గురైన డాక్టర్ మల్లయ్య ఫైల్ ఫోటో వయసు 53 సంవత్సరాలు

ఇంకా తెలియాల్సి ఉంది, ఈ హత్యకు సంబంధించి పోలీసులు విచారణ వేగవంతం చేశారు శవాన్ని పంచనామా నిమిత్తం కొల్లాపూర్ ఆసుపత్రికి తరలించారు. అయితే పెంట్లవెల్లి మండలంలో లాండ్ ఆర్డర్ తప్పుతుందని స్థానికులు భయాందోళనలకు గురవుతూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# పోచమ్మ దేవాలయ లెక్కల కోసం గ్రామపంచాయతీకి తాళం!!

**పోలీసుల జోక్యంతో శాంతించిన నిరసనకారులు.**

**ఆలయ అభివృద్ధి కమిటీని లెక్కలు అడిగి గ్రామ ప్రజలకు వెల్లడిస్తామని గ్రామ సర్పంచ్ హామీ.**



విజన్ ఆంధ్ర బెజ్జంకి : మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ గదికి తాళం వేసి నిరసన తెలిపిన ఘటన మండల కేంద్రంలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై తోట తిరుపతి జోక్యంతో , గ్రామ సర్పంచి హామీతో నిరసన కారులు శాంతించినట్టు సమాచారం. వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలోని పురాతన పోచమ్మ దేవాలయాన్ని పునర్నిర్మించుకోవడం కోసం గ్రామస్తులందరూ ఆలయ అభివృద్ధి కమిటీని 10 మంది సభ్యులతో కలిసి ఏర్పాటు చేసుకుని, గ్రామస్తుల నుండి పెద్ద మొత్తంలో విరాళాలను సమకూర్చుకున్నారు. పునర్నిర్మాణ పనులు పూర్తయి ఏండ్లు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు విరాళాలకు సంబంధించిన లెక్కలు గ్రామ ప్రజలకు తెలియజేయడం లేదని , శుక్రవారం కొద్దిమంది గ్రామస్తులు గ్రామపంచాయతీ ఆవరణలో పంచాయతీ సభ్యుల సమావేశం జరుగుతున్న సందర్భంలో పంచాయతీ గదికి తాళం వేసి నిరసన వ్యక్తం చేశారు. కొద్దిసేపు వాదోపవాదాలు జరగడంతో, ఎలాంటి ఘర్షణ వాతావరణం చోటు చేసుకోకుండా స్థానిక పోలీసులు జోక్యం చేసుకొని , నిరసనకారులకు సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ నిరసనకారులు నిరసన కొనసాగించడంతో గ్రామ సర్పంచి ఆలయ అభివృద్ధి కమిటీని పిలిపించి విరాళాలకు సంబంధించిన పూర్తి వివరాలు సేకరించి గ్రామస్తులకు వెల్లడిస్తామని స్పష్టమైన హామీ ఇవ్వడంతో వివాదం సద్దుమణిగింది.

# ఆగస్టు నెలలో మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా సెక్షన్ -30 అమలు

ఉమ్మడి పాలమూరు జిల్లా బ్యూరో, జూలై 31, (విజన్ ఆంధ్ర): జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజా ప్రశాంతతను దృష్టిలో ఉంచుకుని ఆగస్టు 1 నుండి ఆగస్టు 31, 2026 వరకు మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్ సెక్షన్--30 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ శ్రీమతి డి.జానకి, ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. సెక్షన్--30 అమలులో ఉన్న సమయంలో సంబంధిత పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, ఊరేగింపులు, ధర్నాలు, నిరసన కార్యక్రమాలు, బహిరంగ సభలు, సమావేశాలు లేదా పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొనే ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించరాదని ఎస్పీ స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు నిబంధనలను ఉల్లంఘించి ప్రజా శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా వ్యవహరించిన వారిపై సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా సోషల్ మీడియా వేదికల ద్వారా తప్పుడు ప్రచారం, వదంతులు, మత విద్వేషాలు లేదా సామాజిక ఉద్రిక్తతలకు దారితీసే పోస్టులు, వీడియోలు, సందేశాలు ప్రసారం చేసిన వారిపైనా చట్టపరమైన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ప్రజలకు ఎస్పీ విజ్ఞప్తి ప్రజలు చట్టాన్ని గౌరవించి పోలీసు శాఖకు సహకరించాలని, సభలు, సమావేశాలు లేదా ఇతర బహిరంగ కార్యక్రమాలు నిర్వహించాలనుకుంటే సంబంధిత పోలీసు అధికారుల నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరిగా పొందాలని జిల్లా ఎస్పీ సూచించారు. జిల్లా శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.

# కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమం, రెండు కళ్ళు

తిరుపతి, జులై 31 : తెలుగుదేశం కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు ఇలాంటివన్నీ రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య, 34వ డివిజన్ క్లస్టర్ ఇంచార్జ్ మునిశేఖర్ రాయల్ తెలిపారు. శుక్రవారం 34 డివిజన్ పరిధిలోని 114వ బూత్ లో రెండేళ్ల పాలనపై తెలుగుదేశం పార్టీ డోర్ టు డోర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ రెండేళ్ల కాలంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను సుబ్బరామయ్యతో పాటు మునిశేఖర్ రాయల్ ఇంటింటికి వెళ్లి వివరించారు. 34 డివిజన్ పరిధిలో ప్రజలకు ఏ కష్టం వచ్చినా ఏ సమస్య వచ్చినా తాము ముందుండి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ సురేష్ కుమార్, బూత్ కన్వీనర్ యశ్వంత్,ముని సుబ్రహ్మణ్యం, గంగయ్య, నైనార్ శ్రీనివాస్, వేణుగోపాల్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ ను కలిసిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



నిజామాబాద్ జూలై31: (విజన్ ఆంధ్ర ) నిజామాబాద్ నగరంలోని వంతెనల అభివృద్ధి పనులకు సంబంధించి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ కోరారు. కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ని గురువారం రాత్రి ఢిల్లీలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ తో కలిసి ప్రతిపాదనలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నగరంలోని దేవీ రోడ్డు – నాందేవాడ (ఆర్ వోబీ) అదనపు వంతెన మంజూరు చేయాలని కోరడం జరిగిందన్నారు. ప్రధానంగా ఈ రైల్వే లైను దాటడానికి విజయ థియేటర్, అలాగే నాందేవాడ వద్ద రెండు మార్గాలు మాత్రమే ఉన్నాయన్నారు. రద్దీ ఎక్కువగా కావడంతో ట్రాఫిక్ సమస్యలు తప్పడం లేదని, కావున నూతన ఆర్ వోబీ మంజూరు చేయాలన్నారు. అలాగే ఎల్లమ్మగుట్ట వద్ద సోని ఫంక్షన్ హాల్ సమీపంలో మరొక ఆర్ యూబీ అత్యంత ఆవశ్యకమన్నారు. ఇందుకోసం రూ.170 కోట్లు మంజూరుకావాలన్నారు.

# ఆగస్టు 3లోపు ఎస్ఐఆర్ ప్రక్రియ 100% పూర్తి చేయాలిమున్సిపల్ కమిషనర్ మహమూద్ షేక్

**ఎన్యూమరేషన్ ఫారం ఇవ్వని వారి ఓటు గల్లంతయ్యే అవకాశం**


**కల్వకుర్తి ప్రజలకు విజ్ఞప్తి**



ఉమ్మడి పాలమూరు జిల్లా బ్యూరో,జూలై 31, (విజన్ ఆంధ్ర): కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు కల్వకుర్తి పట్టణ పరిధిలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియ పై పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ మహమూద్ షేక్ అన్ని బూత్ స్థాయి అధికారులు మరియు బూత్ స్థాయి ఏజెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా డిజిటలైజేషన్, డబుల్ ఓట్లు, మరణించిన వ్యక్తుల ఓట్లు తొలగింపు పనులు ఇప్పటివరకు 95 శాతం పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన 5 శాతం పనులను పూర్తి చేయడానికి మూడు రోజుల గడువు మాత్రమే ఉందని, ఆగస్టు 3వ తేదీలోపు 100 శాతం పూర్తి చేయాలని బూత్ స్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు కమిషనర్ విజ్ఞప్తి: కల్వకుర్తి పట్టణ ప్రజలలో ఇంకా ఎవరైనా తమ ఎన్యూమరేషన్ ఫారంను బూత్ స్థాయి అధికారులకు అందజేయని వారు ఉంటే వెంటనే సంబంధిత బూత్ స్థాయి అధికారికి వివరాలతో కూడిన ఫారంను అందజేసి తమ ఓటును డిజిటలైజ్ చేయించుకోవాలని కోరారు. ఎవరైనా తమ ఎన్యూమరేషన్ ఫారం అందజేయకపోయినా, వివరాలు తెలియజేయకపోయినా తమ ఓటు గల్లంతయ్యే ప్రమాదం ఉందని కమిషనర్ స్పష్టం చేశారు. కావున కల్వకుర్తి పట్టణ ప్రజలు అందరూ వెంటనే స్పందించి ఈ ప్రక్రియలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షుడు షానవాజ్ ఖాన్, బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్లు మరియు పురపాలక సిబ్బంది పాల్గొన్నారు. ఆగస్టు 3 చివరి తేదీ వరకు ఎన్యూమరేషన్ ఫారం ఇవ్వని వారు వెంటనే తమ బూత్ స్థాయి అధికారిని సంప్రదించాలని అధికారులు సూచించారు.

# నాగర్‌కర్నూలు జిల్లా నుండి 6 మంది ఉపాధ్యాయులకు విదేశీ పర్యటన అవకాశం

**అంతర్జాతీయ బోధనా అనుభవ పర్యటన దశ-2కు దరఖాస్తుల ఆహ్వానం...**



ఉమ్మడి పాలమూరు జిల్లా బ్యూరో, జూలై 31,(విజన్ ఆంధ్ర) పాఠశాల విద్యాశాఖ, తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించనున్న అంతర్జాతీయ బోధనా అనుభవ పర్యటన మరియు విద్యా మార్పిడి కార్యక్రమం – దశ-2 కోసం నాగర్‌కర్నూలు జిల్లా నుండి 6 మంది ఉత్తమ ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్‌లను ఎంపిక చేయనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ మరియు అదనపు బాధ్యతల జిల్లా ప్రాజెక్టు అధికారి, సమగ్ర శిక్ష, నాగర్‌కర్నూలు తెలిపారు. జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ మరియు ఛైర్మన్, సమగ్ర శిక్ష, నాగర్‌కర్నూలు ఆదేశాల మేరకు ఈ ప్రకటన విడుదల చేశారు. ఈ ఎంపిక ప్రక్రియను ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం జిల్లా స్థాయి నిపుణుల కమిటీ ద్వారా పూర్తిగా పారదర్శకంగా నిర్వహించనున్నారు. జూలై 31 నుండి ఆగస్టు 4వ తేదీ వరకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తారు. అనంతరం ఆగస్టు 5వ తేదీన వచ్చిన దరఖాస్తులన్నింటినీ పరిశీలించి ధ్రువీకరిస్తారు. చివరగా ఆగస్టు 6వ తేదీన తుది ఎంపిక ప్రక్రియను పూర్తి చేయనున్నారు. ప్రభుత్వ, జిల్లా పరిషత్, టీజీఎంఎస్, టీఆర్ఈఐఎస్ పాఠశాలలలో పనిచేస్తున్న అర్హత కలిగిన ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్‌లు, స్కూల్ అసిస్టెంట్లు, పోస్టు గ్రాడ్యుయేట్ ఉపాధ్యాయులు, పీఎస్‌హెచ్‌ఎం, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు, ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ ఉపాధ్యాయులు ప్రభుత్వం నిర్దేశించిన అర్హతలు, సేవా నిబంధనలు మరియు అవసరమైన ధృవపత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్‌లు సంబంధిత మండల విద్యాధికారి ద్వారా మాత్రమే దరఖాస్తులను సమర్పించాలి. ఈ కార్యక్రమానికి సంబంధించిన పూర్తి మార్గదర్శకాలు, అర్హతలు, దరఖాస్తు నమూనా మరియు ఇతర వివరాలు జిల్లా విద్యాశాఖ వెబ్‌సైట్ ల్లోకం:// నవశిక్షుస్తుతీనిబతీఅశీశీశ్.ఎవవఎశ్ఎ.ఎశీఎంలి లో అందుబాటులో ఉన్నాయి. ఏవైనా సందేహాలు లేదా మరిన్ని వివరాల కోసం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలోని కిరణ్ కుమార్, సహాయ అధికారి గారిని 9010192288 నంబరులో సంప్రదించవచ్చు...

# తెలంగాణ ఉద్యమకారుల రెండు తరాల అపూర్వ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

**ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి**

**మహబూబ్ నగర్ అమరవీరుల స్థూపం వద్ద నివాళు లర్పించిన ఉద్యమకారులు**

సెప్టెంబర్ 16న హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించునున్న తెలంగాణ ఉద్యమకారుల రెండు తరాల అపూర్వ సమ్మేళనం విజయవంతం చేయాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి పిలుపునిచ్చారు. ఈ సమ్మేళనానికి సంబంధించిన కరపత్రాన్ని శుక్రవారంమహబూబ్ నగర్ =ఖఅు దీ గేస్ట్ ఆవరణలోని అమరవీరుల స్థూపం వద్ద స్థానిక ఉద్యమకారులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమకారులకు న్యాయమైన హక్కులు, సంక్షేమ ప్రయోజనాలు అందేలా ఈ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమం ఈ శతాబ్దంలోనే అతిపెద్ద ప్రజా ఉద్యమమని పేర్కొన్న ఆయన, ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. రాష్ట్ర సాధన కోసం పోరాడిన వేలాది మంది ఉద్యమకారులు ఇప్పటికీ సరైన గుర్తింపు, గౌరవం పొందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో కొద్దిమందికే అవకాశాలు లభించాయని, ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన విద్యార్థి నాయకులు, కార్మికులు, ఉద్యమకారులు తగిన గుర్తింపు పొందలేదన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించే ప్రక్రియ ప్రారంభించడం స్వాగతించదగ్గ విషయమని పేర్కొన్నారు. అయితే పోలీసు కేసులు లేని అనేక మంది నిజమైన ఉద్యమకారులు గుర్తింపుకు దూరమయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్యమ కారులందరూ సంఘటితమై తమ హక్కుల సాధన కోసం పోరాడాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. ప్రధాన డిమాండ్లుతెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలి. ఇల్లు నిర్మించుకునేందుకు ఆర్థిక సహాయం అందించాలి. ఉద్యమ కారులకు అధికారిక గుర్తింపు కార్డులు జారీ చేయాలి. ఉద్యమకారులకు పింఛన్ మంజూరు చేయాలి. ఈ నాలుగు ప్రధాన డిమాండ్ల సాధన కోసం సెప్టెంబర్ 16న జరిగే సమ్మేళనానికి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఉద్యమకారుడు హాజరై విజయవంతం చేయాలని డాక్టర్ పిడమర్తి రవి విజ్ఞప్తి చేశారు. ఓయూ జేఏసీ ప్రెసిడెంట్ రహీం నాచా శ్రీనివాస్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ మైత్రి యాదయ్య రాములు ఉమ్మడి జిల్లా ప్రెసిడెంట్ అన్వార్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మెట్టుకాడి ప్రభాకర్ గోపాల్ మాదిగ గంగాధర్ ముదిరాజు పోలే నరేందర్ ూా= జాక్ వ్యవస్థాపకులు,పాలమూరు యూనివర్సిటీ ఉద్యమకారులు నర్సింహా శివా బోరెల్లి సురేష్ బొర్రా సురేష్ బురం శశి

# కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ ను కలిసిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

ప్రతిపాదనలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నగరంలోని దేవీ రోడ్డు – నాందేవాడ (ఆర్ వోబీ) అదనపు వంతెన మంజూరు చేయాలని కోరడం జరిగిందన్నారు. ప్రధానంగా ఈ రైల్వే లైను దాటడానికి విజయ థియేటర్, అలాగే నాందేవాడ వద్ద రెండు మార్గాలు మాత్రమే ఉన్నాయన్నారు. రద్దీ ఎక్కువగా కావడంతో ట్రాఫిక్ సమస్యలు తప్పడం లేదని, కావున నూతన ఆర్ వోబీ మంజూరు చేయాలన్నారు. అలాగే ఎల్లమ్మగుట్ట వద్ద సోని ఫంక్షన్ హాల్ సమీపంలో మరొక ఆర్ యూబీ అత్యంత ఆవశ్యకమన్నారు. ఇందుకోసం రూ.170 కోట్లు మంజూరుకావాలన్నారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.